కంకి-కొడవలి
గుర్తుకే
మీ వోటు
★
కమ్యూనిస్టు పార్టీ
ఎన్నికల గుర్తు

VISALANADHRA Phone 6336
ఉదయం
Regd No. H. 203

విశాలాంధ్ర

702484

సంపుటి 16, సంచిక 279 | విజయవాడ 1—1—1967 ఆదివారం | 8 పేజీలు 15 పై.

అంబికేశ్వరం ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు :- మారుటేరు. ప. గో. జిల్లా.
సప్తధాతురసాయనం — రక్తవృద్ధికి, బలము చేకూర్చుటకు దివ్యమౌషధము ఫలరసాయనం
కేటలాగునకు నేడే వ్రాయండి!
పరిణామశూలలకు దివ్యౌషధము — పరిణామశూలారి
250 సశాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రదేశమంతటా బ్రాంచీలు, ఏజన్సీలు కలవు

నిషేధాజ్ఞలు ధిక్కరిస్తూ ఉత్తరప్రదేశ్‌లో వందలాది ప్రభుత్వోద్యోగుల అరెస్టు

24 రోజులుగా సాగుతున్న సమ్మెపోరాటంలో కొత్తదశ

లక్నో, డిసెంబరు 30

తమ న్యాయమైన కోర్కెల సాధనకై గత 24-రోజులుగా నిరాఘాటంగా సాగుతున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రోద్యోగుల సమ్మె నేడు ప్రభుత్వం ఉద్యోగులను సామూహికంగా అరెస్టు చేయడంతో నూతన ఘట్టంలో ప్రవేశించింది ఇంతవరకు మొత్తం 1000 మందిని అరెస్టుచేసి 370 మందిని మినహా అందరిని విడుదల చేశారు ఉద్యోగుల సమ్మెపట్ల ప్రజల్లో సర్వత్రా సంఘీభావం వ్యక్తమవుతున్నది.

అయితే ప్రభుత్వం ఇంతవరకు ఎంత మందిని అరెస్టుచేసిందీ అధికారికంగా ప్రకటించడంలేదు. ఒక్క లక్నోలోనే నేటి ఉదయం 3 వందలమంది అరెస్టు అయ్యారని ఇంకా అనేక జట్లు అరెస్టు కావలసి వున్నదని అనధికారవర్గాలవారు చెప్పారు.

నేటి ఉదయం మొత్తం 7 ట్రక్కుల నిండా ఉద్యోగులను జైళ్ళకు తరలించారు. ఒక్క సచివాలయం ప్రాంగణం నుంచి 5 ట్రక్కుల నిండా, కలెక్టరు కార్యాలయం వద్దనుండి రెండు ట్రక్కుల నిండా ఉద్యోగులను జైళ్ళకు తీసుకు పోయారు.

40, 50 మంది ఉద్యోగులు జట్లు జట్లుగా శాసనమండలి భవనంముందుకు వచ్చి కేంద్ర ఉద్యోగులతో సమానంగా వేతనాలు యివ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చి, సామూహికంగా అరెస్టు అయినారు.

ఉద్యోగులుగాక అసంఖ్యాకంగా పట్టణ ప్రజానీకం దారికి ఇరుప్రక్కలా బారులు తీరి ఉద్యోగుల నినాదాలతో శృతికలిపారు.

కలెక్టరు కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిపి అరెస్టయిన 60 మంది ఉద్యోగుల జట్టుకు రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి లక్నోశాఖ కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్.మిశ్రా నాయకత్వంవహించారు.

అంతకు ముందు ఆయన హైకోర్టు ఆవరణలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఉద్యోగులు తమ కోర్కెలు నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగించడానికి దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు.

నూతన ఘట్టం

గత 24 రోజులుగా నిరాఘాటంగా సాగుతున్న రాష్ట్ర ఉద్యోగుల సమ్మె సందర్భంగా నేడు 1000 మంది ఉద్యోగులు సామూహిక అరెస్టు గావడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులసమ్మె నూతన ఘట్టంలో ప్రవేశించింది. మొత్తం అరెస్టయిన వెయ్యి మందిలో 370 మందిని మినహా అందరినీ విడుదల చేశారు.

రాష్ట్రోద్యోగుల సంయుక్తసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. యన్. శుకుల్ సామూహిక అరెస్టులకు పిలుపునిచ్చారు.

రాష్ట్రోద్యోగుల సమ్మెను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని, లేకపోతే, తమ వైఖరిని పునఃపరిశీలించవలసివస్తుందని ఉత్తరప్రదేశ్ సచివాలయ (గుమాస్తా) ఉద్యోగుల అసోసియేషన్ విస్తృత సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ అసోసియేషన్‌లో, డిప్యూటీ సెక్రటరీలు అసిస్టెంటు సెక్రటరీలు, సూపర్నెంటులు, స్టెనో (గ్రాఫర్స్) అసోసియేషన్ కార్యవర్గం వున్నాయి. అయితే వీరుమాత్రం ఇంతవరకు సమ్మెలోపాల్గొనలేదు

స్టెనోగ్రాఫర్ల సంసిద్ధత

ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం తగిన పరిష్కార మార్గం కనుగొనలేకపోతే, జనవరినుంచి తాముగూడా సమ్మెలో పాల్గొంటామని, స్టెనోగ్రాఫర్ల అసోసియేషన్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

గెజిటెడ్ ఆఫీసర్ల విజ్ఞప్తి

తమ అసోసియేషన్ సభ్యులు, యిప్పటికే ప్రేక్షకులుగామాత్రం వుండిపోలేరని, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, సమస్యను పరిష్కరించడానికి ఏమాత్రం కాలాన్ని వృథాచేయవద్దని గెజిటెడ్(గుమాస్తా)ఉద్యోగుల అసోసియేషన్ విస్తృత సమావేశం ఒక ప్రకటన యిచ్చింది

(ప్రభుత్వోద్యోగులను ప్రభుత్వం సామూ

(మిగతా 7 వ పేజీలో)

ముఖ్యమంత్రి బెదిరింపు

లక్నో. డిసెంబరు 30

ఉద్యోగులు బేషరతుగా తాము ఆందోళనను విరమించనిదే ప్రభుత్వం వారి కోర్కెలను పరిశీలించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నేడిక్కడ బెదిరించారు.

రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు అభ్యర్థుల జాబితాను తుదిరూపం ఇవ్వడానికి కేంద్ర ఎన్నికల కమిషన్‌తో సంప్రదింపులు జరిపి, శ్రీమతి కృపలానీ నేటి ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చిన అనంతరం పైవిధంగా ప్రకటన చేశారు.

ఆందోళన కొనసాగినంతకాలమూ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వ వైఖరిలో ఏలాంటి మార్పు ఉండదని ఆమె ప్రకటించారు.

కొత్తగూడెం విద్యుత్ కార్మికుల సమ్మె విరమణ

హైదరాబాద్. డిసెంబరు 31

కార్మికులకు, మేనేజిమెంటుకు మధ్య ఒప్పందం కుదిరిన ఫలితంగా కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలో సాగుతున్న కార్మిక సమ్మె నిన్న విరమించబడినట్లు నేడిక్కడకు అందిన అధికార వర్తమానం ద్వారా తెలియవస్తున్నది.

వేతనాల హెచ్చింపు. మొదలు గాగల కోర్కెల సాధనకై కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలోని కార్మికులు ఈ నెల 26 నుండి సమ్మె కొనసాగిస్తున్నారు.

కార్మికులు నిన్నపనిలోకి చేరారని, అక్కడ పరిస్థితులు ప్రశాంతంగా వున్నవని అధికార వర్తమానం తెలుపుతున్నది. గత గురువారంనాడు అక్కడ విధించబడిన నిషేధాజ్ఞలు జనవరి 11 వరకు అమలులో వుంటాయి

లక్నోలో మరో 300 మంది అరెస్టు

లక్నో, డిసెంబరు 31

నేటి మధ్యాహ్నానికి 300 మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను ప్రభుత్వం లక్నోలో అరెస్టు చేసింది.

రవాణా, వైద్య ఆరోగ్య శాఖోద్యోగులు నేడు హైకోర్టు సమీపంలో బహిరంగసభ జరిపారు. తమ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించేంతవరకు ఆందోళనోద్యమాన్ని విరమించబోమని ఉద్యోగుల సంఘ నాయకులు ఆ సభలో ఉద్ఘాటించారు.



కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నికైనవారిలో చాలామంది అసమర్థులున్నారని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యానించారు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం
టెలిఫోన్ నెం. 5782
విజయవాడ - 4

రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం బెదిరింపు

జనవరి 5న 'పనిబహిష్కరణ' జరిపితే సహించబోమని

హైదరాబాద్, డిసెంబరు 30

శెలవు లేకుండా పనికి గైర్‌హాజరయ్యే ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్ని ఆంధ్రప్రభుత్వం యీ రోజు బెదరించింది.

జనవరి 5న ఉద్యోగులు తలపెట్టిన పని బహిష్కరణ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం యీ హెచ్చరిక చేసింది.

పని బహిష్కరణ ఉద్యమంలాంటి సందర్భాలలో ఉద్యోగాలకు సెలవులు మంజూరు చేయరాదని ఆఫీసర్లను కూడా హెచ్చరించింది.

పని బహిష్కరణలో పాల్గొనే ఉద్యోగులు, జీతాలు నష్టపోవటం, సర్వీసులో బ్రేక్ రావటంలాంటి పరిణామాలు ఎదుర్కోవలసివుంటుందని ప్రభుత్వం నిన్న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

హైదరాబాద్ యన్. జి. వో. ఉద్యోగుల సెంట్రల్ యూనియన్ జనవరి 5 న పని బహిష్కరణ జరపటానికి నిర్ణయించిందని ప్రభుత్వం పేర్కొన్నది.

వ్యవసాయక ఇంజనీరింగ్ కార్మిక సంఘ నిశ్చయం

హైదరాబాద్, సూర్యాపేట, కాగజ్‌నగర్, మహబూబ్‌నగర్, మిర్యాలగూడెం, నిజామాబాద్, వరంగల్లులలో పనిచేస్తున్న వ్యవసాయక ఇంజనీరింగ్ కార్మికులు జనవరి 5 వ తేదీ 'పని నిలుపుదల' ఉద్యమంలో పాల్గొంటారని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధశాఖయైన తెలంగాణా వ్యావసాయిక ఇంజనీరింగ్ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ నేడు ప్రకటించారు

కేరళ ఎన్. జి. ఓ. నాయకుని అరెస్టు

తిరువనంతపురం, డిసెంబరు 31

కేరళ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ల సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ ఇ. పద్మనాభన్‌ను రాత్రి పొద్దు పోయిన తర్వాత ప్రభుత్వం అరెస్టు చేసింది.

ఉద్యోగుల్ని సమ్మెకు పురిగొల్పుతున్నారనే ఆరోపణక్రింద ఈ అరెస్టు జరిగిందని పోలీస్ వర్గాల వారన్నారు.

అంతకు ముందు పోలీసులు యన్. జి. వో. ల యూనియన్ కార్యాలయం మీద దాడి చేసి, కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

నిన్న ఉదయం 10 గంటలనుండి 12 గంటలవరకు తిరువనంతపురంలోని ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు పని నిరాకరణ సమ్మె జరిపారు.

కాంగ్రెసు అభ్యర్థుల్లో స్వార్థపర వర్గాల ప్రాబల్యం:

శ్రీ కామరాజ్ పట్ల తనకు భ్రమలు తొలగిపోయాయని శ్రీ కృష్ణమీనన్ వివరణ: …

తాను ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటన

బొంబాయి, డిసెంబరు 30

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సోషలిస్టు మనస్తత్వం కలిగినవాడని నేను భావించాను కానీ అయన స్వరాష్ట్రంలో సైతం కాంగ్రెస్ ఇంతవరకూ ఎన్నికచేసిన 130 మంది అభ్యర్థులలో వందమంది స్వార్థపరులూ, వడ్డీవ్యాపారులు. ఆ తరహాకు చెందిన ఇతరులే వున్నారు కాంగ్రెస్ అధ్యక్షుని స్వరాష్ట్రంలోని స్వార్థపర వర్గాల బలం ఇలా వుంటే, నేను కాంగ్రెసులో వుంటే జరిగే ప్రయోజన మేమిటి? అయితే నేను కాంగ్రెస్ నుండి వైదొలగినంత మాత్రాన అది మారుతుందన్న నమ్మకం మాత్రం నాకు లేదు"అని శ్రీ వి. కె కృష్ణమీనన్ నేడిక్కడ ఒక బహిరంగసభలో చెప్పారు ఈశాన్య బొంబాయి నియోజకవర్గం ఓటర్ల అభిమతానుసారం తాను ఇండిపెండెంటుగా పోటీచేయ నిశ్చయించినట్లు గూడా అయన ప్రకటించారు.

కాంగ్రెసు గత రెండు మూడేండ్లలో తన ప్రకటిత లక్ష్యాలనుండి వైదొలగిందని. వివిధ నిర్ణయాలు (ప్రస్తుతం దేశంలోనాక దేశం వెలుపల జరుగుతున్నాయనీ, రాగల సంవత్సరాలలో కాంగ్రెస్‌పార్టీ ఎలాంటి అభ్యుదయకర విధానాన్ని అనుసరించడం అనుమానాస్పదమని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి కె. కృష్ణమీనన్ నేడిక్కడ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీలో అధికారం చేబడుతున్నవారి, వచ్చే జనరల్ ఎన్నికల్లో పార్లమెంటు, శాసనసభా స్థానాలకు అభ్యర్థులుగా ఎన్నికైనవారి స్వభావం ఇదేనని ఆయన అన్నారు.

ఉత్తర బొంబాయి ఓటర్లసమితి అధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఉత్తర (ఈశాన్య) బొంబాయి నియోజకవర్గాన్ని శ్రీ మీనన్‌కు కాంగ్రెస్‌పార్టీ నిరాకరించినందుకు నిరసనగా, శ్రీమీనన్ కాంగ్రెస్ నుండిరాజీనామా యిచ్చి ఈ సీటు నుండి పోటీ చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్తరబొంబాయి నియోజకవర్గ ఓటర్ల సమితి ఏర్పాటైన విషయం పాఠకులకు విదితమే.

కేవలం టికెట్టు ఇవ్వనంత మాత్రాన తాను కాంగ్రెసు పార్టీకి రాజీనామా ఇవ్వలేననీ. వాస్తవం చెప్పాలంటే అనేక ప్రాంతాలనుంచి తనను పోటీచేయమని ఆహ్వానాలు వచ్చాయనీ ఆయన అన్నారు. కానీ ఉత్తర బొంబాయి సీటును తనకు నిరాకరించిన పరిస్థితులను బట్టిచూస్తే ప్రగతిపథంవేపు సాగడానికి కాంగ్రెస్ సంస్థకుగల సత్తానుగురించి తనకు అనుమానాలు ఉత్పన్నమైనాయన్నారు.

ప్రస్తుతం వచ్చే జనరల్ ఎన్నికల్లో దేశ వ్యాపితంగా కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకొన్న తీరునుబట్టి చూస్తే స్వార్థపర వర్గాలు కొన్ని కాంగ్రెసుపార్టీ వ్యవహారాలలో ప్రముఖ పాత్రవహిస్తున్నాయని స్పష్టమౌతుందన్నారు.

"పెట్టుబడిదారులకు, వడ్డీ వ్యాపారులకు తాబేదారుగా నేను వుండవలచుకోలేదు" అని ఆయన ప్రకటిస్తూనే అపారమైన జన సందోహం దీర్ఘ హర్షధ్వానాలు చేశారు

"నేను కాంగ్రెస్‌వాదిగా మరొక పార్టీగా (మురారా) పేరామా పనిచేసి వుండలేదు అందువల్ల నేను ఎవరిని కూడా కాంగ్రెసు

(మిగతా 7 వ పేజీలో)

6 లక్షల ఎన్నికల నిధికి ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి

దేశభవిష్యత్తును తేల్చే నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు ఓటమికి తోడ్పడ వలసిందిగా ఆంధ్రప్రజలకు అభ్యర్థన

విజయవాడ డిసెంబరు 31

దేశభవిష్యత్తును నిర్ణయించబోతున్న 4 వ సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సుమారు 80 నియోజకవర్గాలలో పోటీచేస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల విజయానికై రు 6లక్షల ఎన్నికలనిధికి విరివిగా విరాళాలివ్వవలసిందిగా ప్రదేశ్ కమ్యూనిస్టుసమితినేడుప్రజలకువిజ్ఞప్తిచేసింది అందులోఇలావుంది

1½ నెలలలో 4 వ సార్వత్రిక ఎన్నికలు దేశమంతటా జరగనున్నాయి. గత మూడు పర్యాయములు జరిగిన ఎన్నికలకు, ఈ దఫా జరగనున్న ఎన్నికలకు చాల తేడా వుంది. అసాధారణమైన పరిస్థితులలో ఈ దఫా ఎన్నికలు జరుగుతున్నాయి.

కాంగ్రెసుపార్టీ అనుసరిస్తున్న పెట్టుబడిదారీ భూస్వామ్య అనుకూల విధానాల వల్లనూ, ప్రజా [illegible] వసరాలకు దేశీయ వనరులపై ప్రధానంగా ఆధారపడకుండా పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదుల సహాయంపై ఎక్కువగా ఆధారపడుతూ రావడంవల్లనూ దేశ ఆర్థిక విధానం నేడు తీవ్రాతితీవ్రమైన సంక్షోభంలో మునిగివుంది. ఆహార సంక్షోభానికి కరువుకాటకాలకు దేశం అలవాలమయింది. నిరుద్యోగం, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం పరిమితిమించి రాగాన పడ్డాయి. 4 వ ప్రణాళిక స్వరూప స్వభావాలను తీర్చిదిద్దుకోలేని నిస్సహాయ స్థితిలో దేశాన్ని పడవేశారు కాంగ్రెస్ పాలకులు.

మూడు పంచవర్ష ప్రణాళికల ఫలితాలు నేడు ప్రజానీకానికి స్పష్టమయ్యాయి. మాటలలో సోషలిస్టుతరహా సమాజం, ఆచరణలో పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణం, గుత్త పెట్టుబడిదారులు, భూస్వామ్య శక్తులకు, లంచగొండులకు, దొంగ వ్యాపారులకు అంతులేని సదుపాయాలు సమకూర్చి పెట్టడం, పెట్టుబడిదారులపైన పన్నులతగ్గింపు. సామాన్య ప్రజానీకంపై నానాటికి పన్నుభారం, తగ్గుతున్న ఆదాయాలు, నిత్యం పెరుగుతున్న వస్తువుల ధరలు, న్యాయమైన ప్రజాపోరాటాలపై అణచివేయు దమనకాండ. పోలీసు కాల్పులు. ఇదీ కాంగ్రెసు పరిపాలనతీరు.

వివిధ వర్గాల కష్టజీవులు, మేధావులై, మధ్య తరగతివారు నేడు తమ హక్కులకు తెగించి పోరాటాలలోకి వస్తున్నారు. అన్ని రాష్ట్రాలలోనూ బ్రహ్మాండమైన బంద్ వుద్యమాలు జరిగాయి.

గత ఎన్నికల నుండి అదనపుశిస్తు రద్దుకై జరిగిన సత్యాగ్రహఉద్యమంలోనూ, ఆహార ధరల పెరుగుదలకు వ్యతిరేకంగానూ, నిర్బంధ పొదుపు ఉద్యమం రద్దుకై జరిగిన ఆందోళన రూపాయి విలువ తగ్గింపు ఎ జరిగిన ఆందోళన, విశాఖ ఉక్కు ఉద్యమం, ఆంధ్రప్రదేశ్ బంద్ ఉద్యమంలోను కమ్యూనిస్టు పార్టీ ముందు భాగానవుండి తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా వుండి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, దివాళాకోరు విధానాలకు వ్యతిరేకంగానూ, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికోసం ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికోసం నిరంతరం పోరాడుతూవచ్చింది.

ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై కేంద్రప్రభుత్వ విద్రోహం, ఉద్యమాన్ని అణచడానికై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై అనుసరించిన దారుణ నిర్బంధ విధానానికినిరసనగా కమ్యూనిస్టు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు రాజీనామాలు యివ్వడం జరిగింది.

ఈ నాడు కాంగ్రెసును తిరిగి గద్దెక్కనివ్వరాదని ప్రజానీకంగాఢంగా కోరుతోంది కాంగ్రెసును ఓడించి వామ పక్ష ప్రజాతంత్ర పార్టీలను అత్యధికసంఖ్యలో గెల్పించడమే నేటి కర్తవ్యం ఈ లక్ష్యం సాధించే ఉద్దేశ్యంతో కమ్యూనిస్టుపార్టీ మన రాష్ట్రంలోని వివిధ వామపక్ష ప్రజాతంత్ర పార్టీలను శక్తులను వ్యక్తులను కలుపుకొని రావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. కమ్యూనిస్టుపార్టీ తనకు బలమైన 75-80 అసెంబ్లీస్థానాలలోను 14 పార్లమెంటు స్థానాలలోను పోటీచేస్తోంది.

కొత్తగా సంపాదించిన డబ్బుతో కంట్రాక్టర్లు గుత్తపెట్టుబడిదార్లు ఈ దఫా ఎన్నికల రంగంలోకి దిగుతున్నారు. మనదేశాన్ని పూర్తిగా అమెరికన్ శిబిరంలోకి తీసుకుపోవటానికి దేశంలోని అభివృద్ధినిరోధక మత శక్తులను బలపర్చడానికి అమెరికన్ గూఢచారి శాఖ 100 కోట్ల రూపాయలతో మనదేశ ఎన్నికలలో ప్రత్యక్షంగా రంగంలోకి దిగబోతున్నదని వార్తలు వస్తున్నాయి. ఈ ధన ప్రవాహాన్ని ఎదిరించి ఓడించి, ప్రజాస్వామిక అభ్యుదయవాదులను ఓటరు మహాశయులు గెలిపించవలసి వుంది.

ఎంత తక్కువగా, నిరాడంబరంగా ఎన్నికల ప్రచారాన్ని సాగించినా మనరాష్ట్రంలో 6 లక్షలరూపాయలు అవసరం అవుతుందని అంచనా వేస్తున్నాం. కమ్యూనిస్టు పార్టీనిధికి అడిగినదే తడవుగా ఉదారంగా విరాళాలిచ్చే దాతలకు కాంగ్రెసును ఓడించాలనికోరే ప్రజానీకానికి కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలనిధికి విరివిగా విరాళాలిచ్చి తోడ్పడ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ కమిటీలు తమ తమ ఏరియాలలో అత్యధిక మొత్తాలు వసూలు చేయడానికి పూనుకోవాలి. వ్యవధి చాలా తక్కువగా వుంది. వసూలుచేసిన మొత్తాలు వాగ్దానాల వివరాలు ఎప్పటికప్పుడు విశాలాంధ్ర పత్రికకు, రాష్ట్ర ఎన్నికల కార్యాలయానికి వార్తలు పంపాలని కోరుతున్నాం.

రు. 10 లక్షల విలువ గల వజ్రాల పట్టివేత

లెబనాన్ జాతీయుని అరెస్టు

బొంబాయి. డిసెంబరు 31

నేడిక్కడ శాంతాక్రుజ్ విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారులు లెబనాన్ జాతీయుడు లెబనీస్ వైమానిక సంస్థలో నౌకరుగా పనిచేస్తున్న మైకేల్ యఫ్ స్లేమన్ అనే వ్యక్తినుండి 10 లక్షల రూపాయల విలువచేసే వజ్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

లెబనాన్ విమానం నేటి ఉదయం బీరుట్ నుండి శాంతాక్రుజ్ విమానాశ్రయానికి వచ్చింది, ఆ విమానంలో వచ్చిన స్లేమన్ నడవడికలు అనుమానాస్పదంగా వుండటంతో అతనిపై అధికారులు ఒకకన్ను వేసివుంచారు. ఆ తర్వాత అతనిని సోదా చేయగా, అతని దుస్తుల్లో 3 ప్యాకెట్ల వజ్రాలు దొరికాయి.

సోవియట్ సాయంతో ఆర్కోణంవద్ద నిర్మించే ఉప్పు ఫ్యాక్టరీకి శంకుస్థాపన

మద్రాసు ముఖ్యమంత్రి భక్తవత్సలంచే

మద్రాసు డిసెంబరు 31

నాలుగుకోట్ల వ్యయంతో సోవియట్ యూనియన్ సాయంతో ఆర్కోణంవద్ద నిర్మించే ఉప్పు ఫ్యాక్టరీకి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఆర్కోణం, మద్రాసుకు పశ్చిమంగా 40 మైళ్ళ దూరంలో వున్నది.

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోవున్న మద్రాసు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ యీ కర్మాగారాన్ని నిర్మిస్తున్నది.

[illegible] యం చేస్తుంది.

ఆర్కోణం కర్మాగారంలో, ఉప్పు తయారుకు, స్పాంజిలాంటి యిసుకను ముఖ్య పదార్థంగా ఉపయోగిస్తారు. ప్రాథమికంగా [illegible] ఉపయోగపడే 50 వేల టన్నుల శుద్ధ రకం ఉప్పు [illegible] ఉత్పత్తి చేస్తుంది ఐదవ పంచవర్ష ప్రణాళికలో 200000 టన్నుల ఉప్పును అధికంగా ఉత్పత్తి చేయాలన్న నిబంధనకూడా వున్నది

తమ నాల్గవ దశలోనేగా, ప్రత్యేక రకం ఉప్పు, [illegible] ఉప్పు [illegible] ఉపయోగపడే ఉప్పును ఉత్పత్తి చేస్తారు

ఈ కర్మాగారానికి, 25 నుండి 30 టన్నుల [illegible] ఏర్పాటు చేస్తారు.

భారత దేశంలోవున్న [illegible] అన్నింటి కంటె యిది పెద్దదని, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ తెలియచేసింది

చదవండి - చదివించండి
1. భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక (ఇంగ్లీషు) 0—25 (తెలుగు) 0—25
2 ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి ఎన్నికల ప్రణాళిక 0—10
3. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఆరోపణలకు జవాబు — బూపేష్‌గుప్త (తెలుగు) 0—40
4 రూక విలువ తగ్గింపు — వర్తేశాలు (తెలుగు) 0—75
5 రూపాయి విలువ తగ్గింపు — టి. యల్లమందారెడ్డి (తెలుగు) 0—25
6 ఎంపికే విద్యార్థి పోరాటాలు — టి. యల్లమందారెడ్డి (తెలుగు) 0—25
ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 2
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం, విజయవాడ-4



మనరాజకీయాలు

1966 కు వీడ్కోలు - - 1967 కు స్వాగతం

1966 వ సంవత్సరం అంతమైంది. 1967 లో అడుగిడుతున్నాము. భారత ప్రజాతంత్రశక్తుల పురోగతికి నూతన సంవత్సరం ఎట్టి అవకాశాలివ్వనున్నది?

1966 లో అనేక ఘటనలు జరిగాయి. అమెరికా అజ్ఞమేరకు భారతప్రభుత్వం గత జూన్‌లో రూపాయ విలువ తగ్గించటం, అన్నిటికంటే 'ప్రధాన' మైన ఘటన. భారతప్రభుత్వ విధానాలపై అమెరికన్ వర్తక బంధహస్త ప్రాబల్యం ఎక్కువౌతున్న వాస్తవాన్ని నిరూపించే ఉదంతం.

ఈ లొంగుబాటు జరిగి ఆరునెలలైంది. అన్నియిుం ఎన్నోసత్ఫలితాలకు దారితీయగలదంటూ ప్రభుత్వవర్గాలుఆనాడుప్రచారంచేశాయి తీరా ఇప్పుడు ప్రభుత్వం ప్రకటిస్తున్న సమాచారాన్నుసరించే భారత ఆర్థిక వ్యవస్థ, ఈ నిర్ణయం ఫలితంగా మరింత క్షీణదశకు చేరుకున్నదని వెల్లడౌతున్నది.

ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సమీక్ష ననుసరించి. 1966 లో ఆహారోత్పత్తి 7 కోట్ల 30 లక్షల టన్నులు మాత్రమే. అశించిన లక్ష్యం 9 కోట్ల 70 లక్షలు. లక్ష్యాలకు, ఆచరణకు ఇంత వ్యత్యాసం గతంలో ఎన్నడూ లేదని ప్రభుత్వమే అంటున్నది.

పారిశ్రామికోత్పత్తి కూడా పడిపోయింది. జూన్ తర్వాతమరీపడిపోయింది. ప్రైవేటుపరిశ్రమలకుప్రోత్సాహంకోసమంటూప్రభుత్వం కంట్రోళ్ళను రద్దుచేస్తున్నది. లైసెన్సింగ్ పద్ధతిని రద్దుచేస్తున్నది. జౌళి పరిశ్రమలో వారానికి అదనంగా మరొకరోజు సెలవు ఇవ్వవచ్చునని అనుమతించింది. ఈచర్యలవల్ల పారిశ్రామికోత్పత్తి పెరగక పోగా తగ్గుతున్నది. పెట్టుబడిదారుల లాభాల రేటు మాత్రం పెరుగుతున్నది.

సిమెంటు పరిశ్రమపై కంట్రోళ్లు రద్దయినాయి. సిమెంటు పరిశ్రమాధిపతుల లాభాలు హెచ్చాయి. కాని వారు దానితో తృప్తిపడక తమ ధరలనుఇంకా పెంచాలని ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు.

ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి 1965 డిసెంబరులో ధరలసూచి 171.1 కాగా 1966 డిసెంబరులో 190.1 అయింది.

మిగతా అన్నీ ఎలా ఉన్నా రూక విలువ తగ్గింపు ఫలితంగా ఎగుమతులు తప్పక పెరుగుతాయంటూ ప్రభుత్వ బాధ్యులుప్రగల్భాలు పలికారు. ఆ రంగంలోనూ తీసికట్టే గాని అభివృద్ధి లేదు. జూన్‌లో 14 కోట్ల 31 లక్షల మేరకున్న ఎగుమతులు ఆగస్టుకల్లా 14 కోట్ల 20 లక్షలకు పడిపోయాయి.

రూకవిలువ తగ్గింపు ఫలితంగా భారత అర్థిక వ్యవస్థ, అమెరికన్ సామ్రాజ్యవాదుల దోపిడీకి, దేశీయ గుత్తపెట్టుబడిదారుల లాభాల వేటకుమరింతగా ఆటపట్టయింది.ఐతే ఈ వాస్తవాన్ని ప్రభుత్వం నేటికీ అంగీకరించటంలేదు.

ప్రజా పోరాటాలు

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వ్యతిరేకంగా కార్మిక, మధ్య తరగతి ప్రజానీకం చేస్తున్న పోరాటాలన్నీ జూన్ తరువాతమరింత తీవ్రమైనాయి ప్రభుత్వానికి. ప్రజలకుగల వైరుధ్యం తీవ్రరూపం ధరించింది. రూక విలువ తగ్గింపు నిర్ణయమేకాదు ఆ నిర్ణయం తీసుకున్న తీరు అసలు ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని సడలించివేసింది.

ఏది ఏమైనా రూపాయి విలువను తగ్గించేది లేదని, ఒకటికి పదిసార్లు ప్రకటించిన ప్రభుత్వం, పార్లమెంటు వాయిదా పడిన పిమ్మట, అకస్మాత్తుగా అర్ధరాత్రివేళ, ఈ నిర్ణయం ప్రకటించింది. శ్రీ కృష్ణమీనన్ అన్నట్లు, భారత ప్రభుత్వ విధాన నిర్ణయాలు ఢిల్లీలో గాక,అమెరికాలో తీసుకోవటం అనాడే ప్రారంభమైంది.

ప్రభుత్వప్రద్రోహం, ప్రజానీకాన్ని ఆగ్రహపరవశులను చేసింది. సెప్టెంబరులో జరిగిన పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వంపై అనేక రూపాలలో ఈ అసంతృప్తి వ్యక్తమయింది. అవిశ్వాస తీర్మానాలు, వాకౌట్లు, సర్వసామాన్యమయాయి.

పార్లమెంటరీ రంగానికే ఈ అసంతృప్తి పరిమితం కాలేదు. ఈ అసంతృప్తికి సంఘటిత రూపం ఇచ్చి సెప్టెంబరు 1 న ఢిల్లీలో కమ్యూనిస్టుపార్టీ మహా ప్రదర్శన జరిపింది. ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి అనే నినాదంతో ఢిల్లీనగరం మారుమ్రోగింది.

ప్రజాతంత్రశక్తుల సంఘటిత ప్రతిఘటన ఈ ప్రదర్శనలో అత్యున్నతరూపందాల్చింది.

ఈ ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం తన లొంగుబాటు విధానాలనైతే వదులుకోలేదు, కాని కొంచెం తటపటాయించింది. అమెరికాపట్ల మరికొంచెం బింకంగా వుండాలనే వైఖరి తీసుకున్నది.

అక్టోబరులో ఢిల్లీలో జరిగిన అలీన రాజ్యాధిపతుల సమావేశం. ఇందిరాగాంధీ, సోవియట్‌యాత్ర-ఇతర ఘటనలన్నీకూడా ఈ ధోరణిని కొంతబలపరిచాయి.

కాగా ఇది నామమాత్రపు మార్పే. ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ పద్ధతుల అంతర్గత వైరుధ్యాల ఫలితంగా, ప్రభుత్వం అమెరికాకు లొంగుబాటు ప్రదర్శించక తప్పని పరిస్థితి నదే ఏదే వస్తూనే ఉన్నది.

ఇవి [illegible] ప్రతిరోధాలుగా,అమెరికాఅన్నట్లు [illegible] 130 [illegible] ఏకపక్షంగా [illegible] నెల రోజులు నిలుపుచేసారు. ప్రభుత్వం ఒకవైపున ఇతర దేశాలతో [illegible] అమెరికాకు కొన్ని సౌకర్యాలు [illegible] కల్పించింది. ప్రపంచ [illegible] దక్షిణ వియత్నాం వెళ్ళరాదని అంతవరకూ ప్రకటించిన ప్రభుత్వం, అకస్మాత్తుగా ఆ విషయంపై మౌనం వహించింది. అవమానకరమైన ఈ లొంగుబాటుకు ప్రతిఫలంగా, అమెరికా ఇటీవలనే, 2 లక్షల టన్నుల ధాన్యంవిడుదలకు ఉత్తర్వులిచ్చింది.

వివిధ రాష్ట్రాలలో జరిగిన బంద్ ఉద్యమాలు, ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై అక్టోబరు నవంబరు నెలల్లో ఆంధ్ర ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం, 32 మంది తెలుగుబిడ్డలు తమ ప్రాణాలనుబలిపెట్టిన ఉదంతం ఇవన్నీ 1966 లో ప్రజాతంత్రశక్తుల పోరాట పటిమకు చిహ్నాలు.

అభివృద్ధి నిరోధక శక్తుల ఎదురు దాడి

ప్రజాతంత్ర శక్తులఈప్రగతికి గాభరాపడి కాంగ్రెసు లోపల వెలుపల ఉన్న అభివృద్ధి నిరోధక శక్తులు ఎదురు దాడికి సన్నాహాలుచేశాయి. కేంద్రప్రభుత్వవర్గాలలోని కొందరి ప్రోత్సాహంతో నవంబరు 7 న ఢిల్లీలో జరిగిన, గోవధ నిషేధ ప్రదర్శన ఆసందర్భంలో, కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ ఇంటిపై జరిగిన దాడి, తదితర ఘటనలన్నీ ఈ ఎదురు దాడికి చిహ్నాలు.

ఈ ఘటనలకు, ఆనాటి హోంమంత్రి నందాకు కొంతప్రత్యక్ష బాధ్యత ఉంది,గోవధ నిషేధ ప్రదర్శకులపట్ల ఆయన ప్రదర్శిస్తూ వచ్చిన మెతకతనం జగద్విదితం. దానిని అవకాశంగా తీసుకుని, కాంగ్రెసులోని ఒక వర్గం నందాను పదవినుండి తొలగించాలని పట్టుబట్టింది. దాంతో అతడు రాజీనామా చేశాడు,

ఆర్థిక సంక్షోభం తీవ్రమైనకొద్దీ, రాజకీయ సంక్షోభం, పాలకవర్గపార్టీ సంక్షోభం తీవ్రతరంకావటం సహజం. సరిగ్గా అదే నేడు జరుగుతున్నది.

నందానిష్క్రమణ జరిగిననెలరోజులకల్లా శ్రీ కృష్ణమీనన్‌కు బొంబాయి నియోజకవర్గంలో అభ్యర్థిత్వంనిరాకరించబడింది.మీనన్ అభిమానులని చెప్పబడే ఇందిర, కామరాజ్ లాంటివారు నిర్ణయం తీసుకోవలసిన సమయానికి, ఒకరు ముఖం తప్పించి, మరొకరు నిస్సహమలి మీనన్‌కు ద్రోహం చేశారు. ఈ ద్రోహం చేసిన పెద్దమనుష్యులే బైటకు వచ్చి, మీనన్‌కు అన్యాయం జరిగినమాట నిజమేనని అయితే అందుకు బాధ్యులం మేముకాదంటే మేముకాదని హాస్యాస్పదమైన ప్రకటనలు చేస్తున్నారు.

కమిటీలలోపల ఒకమాట, వెలుపల ఒకమాట, పార్లమెంటులో ఒకమాట, బైట ఒక మాట చెప్పటం మొదటినుంచీ కాంగ్రెసు నాయకులకు అలవాటే. ఈ బలహీనత రూక విలువ తగ్గింపు తర్వాత మరీనగ్నంగా వ్యక్తమైంది

కాంగ్రెసు నాయకులంతా కలిసి అప్పుడు దేశాన్ని మోసంచేశారు, శ్రీ మీనన్ ఉదంతం వచ్చేసరికి ఈ రెండునాల్కల ధోరణితో కాంగ్రెసు నాయకులు తమ సహచరులనే మోసంచేశారు. ధర్మాసుర హస్త ప్రభావం ఎవరు మాత్రం ఎలా తప్పించుకోగలరు?

దాంతో మీనన్‌కు కాంగ్రెసుపైగల భ్రమలు క్రమంగా తొలగిపోతున్నాయి,

"కామరాజ్ సోషలిస్టు మనస్తత్వం కలిగినవాడని నేను భావించాను కాని అయన స్వరాష్ట్రంలో సైతం కాంగ్రెసుకు ఇంతవరకు ఎన్నిక చేసిన 130 మంది అభ్యర్థులలో పందమంది స్వార్థపరులు, వడ్డీ వ్యాపారులు ఉన్నారు ఇట్టి కాంగ్రెసులో ఉండి నేను చేయగలిగేదేమిటి?"

ఇవీ శ్రీ మీనన్ అన్నమాటలు.

విచ్ఛిన్నమవుతున్న కాంగ్రెస్ సంస్థ

ఒకవైపున శ్రీ మీనన్ లాంటివారు కాంగ్రెసు నుండి నిష్క్రమిస్తుండగా, ముఠాతగాదాల ప్రాతిపదికపై కాంగ్రెసు ఛిన్నాభిన్నమౌతున్నది.

అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నిక దాదాపు పూర్తయింది. గెలిస్తే రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రి అవుతారు? కేంద్రంలో తిరిగి ఎవరు ప్రధాని అవుతారు ఈ అంచనాలే కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నికలో ప్రధానపాత్ర వహించినట్లు తోస్తున్నది.

ఇందిరాగాంధి, మొరార్జీ, కామరాజులు మున్నగువారు తమ ముఠాల ప్రాబల్యం కాపాడుకునే దృష్టితోనే వ్యవహరిస్తున్నారు. సీటు లభించక అసంతృప్తి చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెసునుండి నిష్క్రమిస్తున్నారు.

మాజీ మంత్రులు కొందరి అధ్వర్యాన రాజస్థాన్‌లో జనతాపార్టీ ఏర్పడ్డది

మధ్యప్రదేశ్‌లో మాజీ మంత్రులు, మాజీ కాంగ్రెసు నాయకులు, జనకాంగ్రెసును ఏర్పరచారు. బీహార్‌లో మాజీ కాంగ్రెసు నాయకులు మహామాయ ప్రసాద్ సిన్హా అధ్వర్యాన, రాంఘర్‌రాజు తోడ్పాటుతో కొత్త పార్టీ ఏర్పడింది.

కాంగ్రెసు సంస్థ విచ్ఛిన్నమౌతున్నదనేందుకు ఇవన్నీ తార్కాణాలు.

రానున్న ఎన్నికల్లో పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు ఓటమి భయం కేంద్రంలో కాంగ్రెసు మెజారిటీ గణనీయంగా తగ్గిపోవటమూ తధ్యం ఈ స్థానాన్ని ఏ శక్తులు ఆక్రమిస్తాయనేదే ప్రశ్న? మతవాదమితవాద శక్తులా? ప్రజాతంత్ర శక్తులా?

నూతన తరం

దేశానికి స్వాతంత్ర్యం లభించి ఇరవయ్యేండ్లయింది. ఈ రెండు దశాబ్దాలలో ఒక కొత్త తరం ఆవిర్భవించింది. కార్మికులుగా, మధ్యతరగతి ఉద్యోగులుగా, విద్యార్థులుగా, ఉపాధ్యాయులుగా, యువకులుగా, ఈ తరం నేడు రాజకీయరంగంలో ప్రవేశిస్తున్నది.

ఈ తరం అనుభవించిందల్లా కాంగ్రెసు ప్రభుత్వ దుష్పరిపాలనమాత్రమే. దేశ స్వాతంత్ర్యంకోసం మేము పోరాడామని కాంగ్రెసు నాయకులు చెప్పుకునేమాటలు. వీరికి గతచరిత్ర మాత్రమే. వాటివిలువ 1947 లోనేతగ్గనారంభించింది. ఈరెండు దశాబ్దాలలో మరీతగ్గింది.

భూస్వాములు, పెట్టుబడిదారులు, స్వార్థపరులు, దొంగవ్యాపారులు,పదవీ వ్యామోహపరులు, కాంగ్రెసులోప్రముఖస్థానం ఆక్రమించి తమ స్వార్థప్రయోజనాలసాధకు కాంగ్రెసుకు ఒక సాధనగా చేసుకుంటున్నారు. ఇట్టి కాంగ్రెసు సంస్థ విచ్ఛిన్నమై, ఓడిపోయి, పతనమై, ఆస్థానే నూతన ప్రజాతంత్ర ఐక్య సంఘటన రూపం ఆవిర్భవించ వలసిఉంది. ఆటి ప్రత్యామ్నాయ సాధనకై ప్రజానీకం నేడు ఎదురు చూస్తున్నది.

రాజకీయంగానూ, సిద్ధాంతరీత్యాను, వామపక్ష శక్తులుదేశంలోపెక్కుప్రాంతాలల్లో ఇంకా బలహీనంగా ఉన్నందున కాంగ్రెసుపట్ల వ్యక్తమౌతున్న ప్రజా అసంతృప్తిలో కొంతభాగం మితవాద, మతవాదశక్తులవైపు మొగ్గేఅవకాశం ఉంది. ఉత్తర రాష్ట్రాలలో ఈ పరిణామం సంభవం.

ఏది ఏమైనా కాంగ్రెసు ఓటమి అనే చారిత్రాత్మక కర్తవ్యం, నూతన సంవత్సరలో జరుగనున్న ఒక శుభపరిణామం.

దేశంలోని ఈ పరిణామాలన్నీ ఒక కొత్త అంతర్జాతీయ పరిస్థితులలో జరుగుతున్నాయి.

ఆగ్నేయాసియాలో అమెరికా యుద్ధోన్మాదం రోజురోజుకు మితిమీరుతున్నది. వియత్నాం యుద్ధం కొన్ని దశాబ్దాలపాటు సాగుతుందని సైగాన్‌లో అమెరికా సేనాని వెస్ట్‌మోర్‌లాండ్ అంటున్నాడు.వియత్నాంలో 2½ లక్షల శిశువులను హత్యచేసి అమెరికా రాక్షసత్వంలో పరాకాష్ఠనందుకున్నది. శాంతి పథకం అంటూ ఒకవైపున కపట నాటకం ఆడుతూనే దీర్ఘకాల యుద్ధానికి సన్నాహాలు అమెరికా చేస్తున్నది.

ఇండొనీషియాలో అభివృద్ధినిరోధకవర్గం చివరకు సుకర్ణోను కూడా లొంగతీసుకో గలిగింది.

సోషలిస్టు శాంతిశక్తుల ప్రగతి

అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించే ఏకైక కర్తవ్యం నేడు ప్రజాతంత్ర సోషలిస్టు శక్తుల నెదుర్కొంటుండగా, ఆ సంఘటనను వెన్నుపోటు పొడుస్తూ చైనా, సోవియటు వ్యతిరేకతనే తన విధానంలో ముఖ్యాంశం చేస్తున్నది. సాంస్కృతిక విప్లవంపేరుతోమావో, లిన్‌పియావోలుపార్టీలో తమ వ్యతిరేకులందరినీ అణచివేసి, దుస్సాహసిక విధానాలను అనుసరించే తమ వర్గం పెత్తనం కోసం, తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

కాగా ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించే శక్తులు వీరు మాత్రమేకాదు. ఇంత కంటే బలీయమైనవి సోషలిస్టు శాంతి శక్తులు గత సంవత్సరంలో ఇవి ఎంతో బలాన్ని పుంజుకొన్నాయి.

అమెరికా యుద్ధోన్మాదం, చైనా విచ్ఛిన్నకర ధోరణి, ఎన్ని అటంకాలు కలిగించినా జగత్పరిణామాన్ని మార్చలేవు. సోవియట్ శాంతి విధానానికి నానాట బలం చేకూరుతున్నది. అమెరికన్‌సామ్రాజ్యవాదం తన మిత్ర దేశాలనుంచి కూడా వేరుపడుతున్నది. చైనా దుస్సాహసిక విధానాలకు మోసపోయిన పార్టీల సంఖ్య నానాట తగ్గుతున్నది.

ఈ ఆశాపూరిత వాతావరణంలో మనం 1967 లో అడుగు పెడుతున్నాం.

భారత దేశంలో ప్రజాతంత్ర శక్తులు 1967 లో గణనీయమైన విజయాన్నిసాధించ గలవనే చెప్పవచ్చు.

— బలరామమూర్తి

హైద్రాబాద్‌లో జాతీయ పార్కును స్థాపించే యత్నం

హైదరాబాద్, డిసెంబరు 30

హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ టాంక్ బండ్ ప్రక్కన 200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని, జాతీయ పార్కును నెలకొల్పాలని ఆదేశిస్తూ కార్పొరేషన్ ఆమోదించిన తీర్మానాన్ని త్వరితంగా అమలుజరపాలని నేడు కార్పొరేషన్ ప్రతిపక్షసభ్యులు, కార్పొరేషన్‌సభ్యులు డిమాండ్ చేశారు.

ఈ పార్కు నెలకొల్పాలనుకొన్న ప్రాంతంలో ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయటానికి కార్పొరేషన్ అధికారులు ఆలోచిస్తున్నారని వారు విమర్శించారు.

సైగాన్ రేవు కార్మికుల విజయం

సైగాన్, డిశంబరు 30

పనినుండి తొలగించిన తమ సోదర కార్మికులకు వేరే ఉపాధి చూపించడానికి అమెరికా అధికార్లు అంగీకరించటంతో గత అయిదు రోజులుగా సమ్మెకట్టి సైగాన్‌రేవులో ఎగుమతి దిగుమతి పనిని స్తంభింపచేసిన 5 వేలమంది రేవుకార్మికులు యీరోజు సమ్మె విరమించారు.

రేవుకార్మికుల సమ్మెకు మద్దతుగా సైగాన్ ప్రాంతంలోని 50 వేలమందిమిగతా పారిశ్రామిక, కార్మికులు నిన్న 12 గంటలపాటు సమ్మె జరిపారు.

రేపుదయం (31 వ తేదీ) నుండి పనిలో చేరటానికి రేవు కార్మికులు అంగీకరించారు.

సైగాన్‌లో కొత్తగా నిర్మిస్తున్న సైనిక రేవులో పని నుండి తొలగించిన 288 మందికి పని కల్పించడానికి అంగీకరిస్తూ రూపొందించబడిన ఒప్పందంపై కార్మిక శాఖ సంతకం చేస్తుంది.

ప్రభుత్వం తన కోర్కెలను ఆమోదించిందని ఫతేసింగ్ పునరుద్ఘాటన

అమృతసర్, డిశంబరు 29

"కేంద్రప్రభుత్వం నా కోర్కెలను ఆమోదించింది. ప్రభుత్వ హామీ నాకు పూర్తి సంతృప్తినిచ్చింది." అని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ ఈరోజు పునరుద్ఘాటించారు.

లోక్‌సభ స్పీకర్ శ్రీ హుకుంసింగ్‌తో సంభాషణలు జరిపిన అనంతరం ఫతేసింగ్ మొన్న సోమవారం తన దీక్షను విరమించారు.

'నా కోర్కెలకు ప్రధాని ఇందిరాగాంధి పూర్తి న్యాయం కల్పించి పంజాబీ ప్రజలకు సంతృప్తి కలిగిస్తారని ఆశిస్తున్నాన'ని ఫతేసింగ్ అన్నారు.

తన కోర్కెల విషయంలో కేంద్ర ప్రభుత్వం యిచ్చిన హామీల విషయమై బయలుదేరిన వాదోపవాదాలగురించి వ్యాఖ్యానించడానికి ఫతేసింగ్ తిరస్కరించారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెసును, ఓడించడానికి తమతో కలిసి రావలసిందిగా మాస్టర్ తారాసింగ్ నాయకత్వాన గల అకాలీలకు ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు,

"ఐక్యతకోసంశక్తివంచన లేకుండాయత్నిస్తున్నాం. ఇంకా సంప్రదింపులు కొనసాగుతున్నవి, పంజాబీలలో పూర్తిఐక్యత వుండాలని కోరుతున్నాను"అని ఫతేసింగ్ అన్నారు.

డిశంబరు 26 న తేదీన దీక్ష విరమణ సందర్భంలో స్వర్ణదేవాలయం ఆవరణ వెలుపల ఉద్రిక్తను సృష్టించింది ప్రభుత్వమేనని ఆయన అన్నారు.

కొంతమంది వ్యక్తులు తన చావు కోరుతున్నారని, వారికి కావలసింది పంజాబీల కోర్కెలు తీరటం కాదనీ ఆయన విమర్శించారు.

"భారత- సోవియట్ చరిత్రలో 1967 చిరస్మరణీయం"

"ఇస్కస్" అధ్యక్షులు శ్రీ మీనన్ సందేశం

ఎర్నాకులం, డిసెంబరు 31

1967 వ సంవత్సరం, భారత - సోవియట్ యూనియన్ దేశాల చరిత్రలో చిరస్మరణీయమైనదిగా వెలుగొందగలదని భారత-సోవియట్ సాంస్కృతిక సంఘాధ్యక్షులు శ్రీ కె పి ఎస్. మీనన్ సంవత్సరాది సందేశంలో పేర్కొన్నారు.

1967 వ సంవత్సరంలో సోవియట్ విప్లవం 50 వ వార్షికోత్సవం, భారత స్వాతంత్ర్య 20 వ వార్షికోత్సవం' ఇస్కస్' 15 వ వార్షికోత్సవం జరుగనున్నవని మాస్కోలో భారత మాజీ రాయబారి శ్రీ కె పి. యస్. మీనన్ వివరించారు.

ఈ వార్షికోత్సవాల సందర్భంలో, 'ఇస్కస్' శాఖలన్నీ దేశవ్యాప్తంగా భారత-సోవియట్ మైత్రీ సందేశాన్ని విరివిగా ప్రచారంచేయాలని ఆయన ఉద్బోధించారు.

గడచిన సంవత్సరం తాష్కెంట్ ఒప్పందంతో ప్రారంభమై, నాల్గవ ప్రణాళికకు సోవియట్ అందజేసే ఆర్థిక సహాయపు ఒప్పందంతో ముగిసిందని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంపట్ల సోవియట్ యూనియన్ స్నేహభావం, భారత ఉపఖండంలో శాంతిపట సోవియట్ ప్రగాఢ అనురక్తి పై రెండు ఘటనలు స్పష్టంగా వ్యక్తీకరిస్తున్నవని ఆయన అన్నాడు.

భారత్ బలసంపన్న దేశంగా వృద్ధిచేసే పద్ధతి, స్వావలంబనకు దోహదకరమైన రీతిలో సోవియట్ యూనియన్ పెద్ద ఎత్తున అర్థిక సహాయం చేస్తున్నదని ఆయన అన్నారు.

1967 ఎన్నికల ఫలితాలు ఏమైనప్పటికీ, రానున్న సంవత్సరంలో భారత - సోవియట్ మైత్రి మరింత ఉన్నత స్థాయికి వృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని శ్రీ కె.పి.ఎస్.మీనన్ వెలిబుచ్చారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైద్య డిప్లొమా పరీక్షలు

వాల్తేర్, డిసెంబరు 31

1966 డిసెంబరులో వైద్యశాస్త్రంలోని ఈ కింది విషయాలలో జరిగిన డిప్లొమా పరీక్షలలో ఉత్తీర్ణులయినవారి నంబర్లు,

అనెస్తీసియా : 21
డెర్మటాలజీ : 24
గైనకాలజీ, అబ్‌స్టెట్రిక్స్ : 12 14 16 17 33 36 37 38
జనరల్‌సర్జరీ : 7 10 28

హైద్రాబాద్ కార్పొరేషన్‌లో గందరగోళం

మేయర్ ఉపయోగించిన మాటలు రికార్డునుంచి తొలగింపు

హైదరాబాద్, డిసెంబరు 30

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం నేటి ఉదయం విపరీతమైన గందరగోళంమధ్య ప్రారంభమైంది అరగంట సేపు ఈ గందరగోళం కొనసాగింది,

సికింద్రాబాద్‌లో నీటి సరఫరా పరిస్థితిని చర్చించడానికి పిలవబడిన ప్రత్యేక సమావేశాన్ని తిరిగి ఎప్పుడు జరిపిస్తారని శ్రీ దేవేంద్ర పురి గోస్వామి అడిగిన ప్రశ్నకు, మేయర్ శ్రీ నసీ సమాధానమిస్తూ, డిసెంబరు 20 వ తేదీన తాను ఆ ప్రత్యేక సమావేశాన్ని తిరిగి పిలిచానని, కాని సికింద్రాబాద్ ప్రజల నీటి సానుభూతి గల సభ్యులు ఆ సమావేశానికి హాజరుకాక పోవటం వల్ల,కోరంలేక ఆ సమావేశం జరగలేదని పేర్కొనడంతో సభలో గలాటా ప్రారంభమైంది,

ప్రతిపక్ష సభ్యులపైన మేయర్ నిందలు మోపుతున్నారని శ్రీ గోస్వామి, శ్రీ ఎమ్. సాంబమూర్తి ఆక్షేపణ తెలిపారు,

డిసెంబరు 20 వ తేదీ సమావేశానికి తాను హాజరైనానని అయితే కాంగ్రెసు టిక్కెట్ల వేటలో ఢిల్లీకి వేంచేసిన మేయరుగారు సమావేశానికి హాజరు కాలేదని శ్రీ గోస్వామి తెలిపారు,

మునిసిపల్ కాంగ్రెసుపార్టీ నాయకులు శ్రీ బి.ఎమ్. వాక్ జోక్యం కల్పించుకొని ప్రతిపక్షసభ్యులను గురించి మేయర్ ఉపయోగించిన మాటలన్నింటిని రికార్డు నుంచి తొలగించాలని సూచించారు, ఆ సూచన మేరకు ఆ మాటలను రికార్డు నుంచి తొలగించాలని మేయర్ ఆదేశించారు,

విలేకరుల పట్ల కార్పొరేషన్ నిర్లక్ష్య వైఖరి

హైద్రాబాద్ కార్పొరేషన్ సమావేశంలో విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 30

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 35 మంది పత్రికా విలేకరులకు ప్రవేశానుమతి పత్రాలు జారీచేసి, ప్రెస్ గ్యాలరీలో కేవలం నాలుగు కుర్చీలను మాత్రమే వేయించిన అంశం నేడు 'కార్పొరేషన్ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

ప్రెస్‌గ్యాలరీని రెండు భాగాలుగాచేసి,పెద్ద భాగాన్ని మేయర్స్ గ్యాలరీగ కేటాయించారు.

శ్రీ శంకరరావు దీనిని గురించి సమావేశంలో ప్రస్తావించారు.

కార్పొరేషన్ సమావేశం ప్రారంభం కాగానే, ప్రెస్ గ్యాలరీలో కూర్చునటానికి కుర్చీలు లేనందున ఒక విలేకరి మేయర్స్ గ్యాలరీలో కూర్చున్నాడు. ఆ విలేకరిని అక్కడ నుంచి లేపివేశారు.

పత్రికావిలేకరు లందరికీ కుర్చీలు వేయించవలసిందని మేయర్ కమిషనర్‌ను ఆదేశించారు.

వియత్నాం సమస్య

అమెరికా విజ్ఞప్తికి ఉథాంట్ తిరస్కృతి

న్యూయార్క్, డిసెంబరు 31

వియత్నాంలో శాంతి సాధనకు కృషి చేయవలసిందంటూ ఐ రా స. కార్యదర్శి ఉథాంట్‌కు అమెరికా చేసిన విజ్ఞప్తిని, ప్రపంచ సంస్థ ప్రధాన కార్యదర్శి తిరస్కరించ వచ్చునని ఐ. రా. స వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

అమెరికా చేసిన విజ్ఞప్తికి ఉథాంట్ యిచ్చే సమాధానాన్ని శనివారం బహిర్గతం చేయవచ్చునని ఐ. రా. స. ప్రతినిధి ఒకరన్నారు.

తాను చేసిన ప్రతిపాదనలోని మూడు షరతులు నెరవేరనిదే, శాంతికోసం చేసే ప్రయత్నాలకు అర్థంలేదని ఉథాంట్ చెబుతారని తెలుస్తున్నది.

ఒకవైపున శాంతికోసం ప్రయత్నించామని తనకు చెప్పి మరోవైపున హానోయ్ పౌర ప్రాంతాలపై విమాన దాడులు జరుపుతున్న అమెరికా వైఖరి ఉథాంట్‌కు విస్మయం కల్గించిందని కొన్ని అమెరికన్ పత్రికలు మొన్న వ్రాశాయి

నిన్న ఉథాంట్ పత్రికల వారితో మాట్లాడుతూ అమెరికా పత్రికల వార్తలు యదార్థం అవునని కాని, కావనికాని చెప్పలేదు.

బ్రిటన్ విజ్ఞప్తి

వియత్నాంలో పోరాట విరమణ గురించి సంప్రదింపులు జరపడానికి అమెరికా, ఉత్తర వియత్నాం, దక్షిణవియత్నాం ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం వెంటనే జరగాలని కోరుతూ బ్రిటన్ ప్రభుత్వం వాషింగ్టన్, హానోయ్ సైగాన్‌లకు సందేశాలు పంపింది.

ఇందుకు అవసరమయిన సన్నాహాలు జరపటానికి బ్రిటన్ తన సంసిద్ధతను వ్యక్తం చేసింది,

బ్రిటన్ ప్రభుత్వం తరఫున విదేశాంగ మంత్రి జార్జిబ్రౌన్, అమెరికా విదేశాంగ శాఖ మంత్రికి, ఉత్తర, దక్షిణవియత్నాం ప్రభుత్వ విదేశాంగ మంత్రులకు సందేశ పంపించారు.

మెక్సికోకు 180 మైళ్ళదూరంలో సెలయా వద్ద రెండు ప్రయాణీకుల రైళ్ళు ఢీకొనడం వల్ల 23 మంది ప్రయాణీకులు మరణించారు 40 మంది గాయపడ్డారు.

ఉథాంట్ నూతన సంవత్సర శాంతి సందేశం

న్యూయార్క్, డిసెంబరు 31

ప్రపంచ శాంతిరక్షణకు సహృదయులయిన వారంతా దీక్షతో కృషిచేయాలని ఐ రా స ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తన నూతన సంవత్సర సందేశంలో అభ్యర్థించారు,

వియత్నాంలో శాంతి సాధరకృషి జరగాలని ప్రత్యేకంగా కోరారు,

యుద్ధంవల్ల దిన దినంఅనేకమంది కష్టాలకు గురవటం అటుంచి, సంఘర్షణల మూలంగా మానవ శ్రేయస్సుకువికాసానికి ఉపయోగపడవలసినశక్తి, వనరులు వృథాగా ఖర్చయిపోతున్నవని విచారం వెలిబుచ్చారు.

దేశాల మధ్య పరస్పర సహకారావసరాన్ని గురించి పేర్కొంటూ, ఎంత శక్తివంతమయిన దేశం అయినా, ఏ దేశమూ ఒంటరిగా మన జాలదని అన్నారు, 1967లో శాంతి, సౌహార్దం, ఐక్యత అభివృద్ధి చెందగలవని ఆశాభావం వెలిబుచ్చారు.

సామ్రాజ్యవాద శిబిరంలో కలతలు

నవచైనా సంస్థ వ్యాఖ్య

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 31

వియత్నాం యుద్ధం అమెరికా బలహీనతలను ప్రస్ఫుటం చేస్తున్నది. ఆ రంగంలో కలుగుతున్న పరాజయాల ఫలితంగా అమెరికాలో ఆంతరంగిక ఛిద్రాలు పెరుగుతున్నవి. అని నవచైనా వార్త సంస్థ నిన్న విడుదల చేసిన 1966 సంవత్సర సమీక్షలో తెలియజేసింది,

అమెరికా పాలకవర్గంలో తగాదాలు పెరుగుతున్నవి, అమెరికా తన సహచర రాజ్యాలుగా భావించే బ్రిటన్, పశ్చిమ యూరప్ దేశాలకు చిక్కులు మిక్కుటమవుతున్నవి వియత్నాం యుద్ధంలో అమెరికా కాగితపు పులి స్వభావం ప్రస్ఫుటంగా వ్యక్తమౌతున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాద వ్యూహంలోని బలహీనతలు - విస్తారమైన యుద్ధరంగం, బలగాలకొరత, సరఫరా స్థావరాలూ నష్ట శ్రేణికి పోరాట రంగందూరమై పోవటం, ఇలాంటివన్నీ బహిర్గతమౌతున్నవి. అమెరికా ప్రపంచ వ్యాపిత వ్యూహం తలక్రిందులైంది. చొరవ వాళ్ళ చేతుల్లో లేకుండాపోయింది. పోరాటరంగంలో పరాజయాలు జాన్సన్ పాలకవర్గానికి స్వంత దేశంలోనే అనేక చిక్కులు కల్పిస్తున్నవి. వియత్నాం సమస్య విషయంలో అతడు దేశ ప్రజల్ని మధ్యపెడుతున్నాడనీ, పన్నులు పెంచుతున్నాడనే విమర్శలు పెరుగుతున్నవి. ఆయన పదవీకాలం మిగిలిన రెండేళ్ళలోనూ యీ యిబ్బందులు, చికాకులు మరింత పెరగడం తప్పదు అని యీ వ్యాఖ్యలో చెప్పారు,

జనవరి 2 నుండి రాష్ట్రంలోని జూనియర్ ఇంజనీర్లందరూ తమ పదవుల్లోకి చేరాలని [illegible] జూనియర్ ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఒరిస్సాలో

జనకాంగ్రెస్ స్వతంత్రపార్టీల మధ్య ఒప్పందం

భువనేశ్వర్, డిసెంబరు 30

గతరెండు మాసాలుగా సాగుతున్న చర్చల ఫలితంగా ఒరిస్సా స్వతంత్రపార్టీకి జనకాంగ్రెస్‌కు మధ్య ఎన్నికల సర్దుబాట్ల విషయంలో చిట్టచివరకు ఒక అంగీకారం కుదిరింది.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి తాము ఒప్పందం కుదుర్చుకున్నామని ఉభయపార్టీల ప్రతినిధులు రాత్రిప్రకటించారు. అయితే ఒప్పందం వివరాలు ఏమిటో తెలపటానికి నిరాకరించారు. రేపు వివరాలను ప్రకటిస్తామని అన్నారు.

రెండు నెలలనుండి ఉభయపక్షాల మధ్య సాగుతున్న చర్చలు ఇటీవల విఫలం అయినట్లు ప్రకటన వెలువడింది.

జనకాంగ్రెస్ నాయకుల చొరవ ఫలితంగా తిరిగి ప్రారంభమయిన చర్చలలో ఈ అంగీకారం కుదిరింది.

మధ్యప్రదేశ్‌లో 60 శాసనసభ స్థానాలకు జనకాంగ్రెస్ పోటీ

భోపాల్, డిసెంబరు 31

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మధ్యప్రదేశ్ శాసనసభలోని మొత్తం 216 స్థానాలలో 60 స్థానాలకు తమపార్టీ పోటీ చేస్తుందని, ఇటీవల మధ్యప్రదేశ్‌లో యేర్పడిన జన కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మూల్‌చంద్‌దేశ్ లెహ్రో నేడిక్కడ ప్రకటించారు.

ఏ నియోజకవర్గంలోనైనా కాంగ్రెస్‌ను ఓడించటానికి ప్రతిపక్ష పార్టీలకు అవకాశం వున్నచోట తమ అభ్యర్థిని ఉపసంహరించుకొనడానికి తమపార్టీ వెనుకాడదని, ఆయన చెప్పారు.

కలకత్తాలో పొగమంచు

కలకత్తా, డిసెంబరు 30

కలకత్తాలోని దండం విమానాశ్రయం ప్రాంతంలోను. పరిసర ప్రాంతాల్లోను పొగమంచు దట్టంగావున్నందువలన నేటిఉదయం కలకత్తానుండి ఢిల్లీ, ఇక్కడనుండి నాగపూర్ మీదుగా బొంబాయి వెళ్ళవలసిన విమాన సర్వీసులు రెండుగంటలు ఆలస్యంగా బయలుదేరినవి.

ఇంటర్నేషనల్ ఎయిర్ లైనర్ ఒకటి ఇక్కడ క్రిందికి దిగుటకు వీలులేక బాంగ్‌కాక్ తిరిగి వెళ్ళినది.

మంచు కొద్దిగా తగ్గిన అనంతరం ఉదయం 8 గంటల తరువాత ఇండియన్‌ఎయిర్ లైన్ కార్పొరేషన్‌కు చెందిన విమానం ఒకటి ప్రథమంగా ఇక్కడ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళినది.

సభలు-సమావేశాలు

పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండ నియోజకవర్గపు కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం గతంలో ప్రకటించినట్లు జనవరి 1 వ తేదీనగాక జనవరి 5 వ తేదీ గురువారం జరుగుతుంది. సభ్యులు, సానుభూతిపరులు ఉదయం 11 గంటలకే సమావేశానికి హాజరుకావలసినదిగా తణుకు తాలూకా సమితి కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

* * *

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం 4.1.67 తేదీ సాయంత్రం 5 గంటలకు తణుకుపార్టీ ఆఫీసులో జరుగుతుంది. సభ్యులెల్లరూ ఈ ప్రకటననే నోటీసుగా భావించి సకాలంలో హాజరు కావలసినదిగా జిల్లాసమితి కార్యదర్శి శ్రీ కవర్ధి ప్రకటన చేస్తున్నారు.

సమావేశ ఎజెండా: (1) వివిధ నియోజక వర్గాల పరిస్థితి, పార్టీ వైఖరి. (2) ఆర్థికం. (3) ఇతర విషయాలు.

రాష్ట్ర ప్రణాళికల ఆమోదం సైతం వాయిదా

అధికారవర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, డిశంబరు 30

చతుర్థ ప్రణాళికా తుది ఆమోదాన్ని ఫిబ్రవరిలో ఎన్నికలు పూర్తయ్యేంతవరకు, 1967-68కి చెందిన రాష్ట్రప్రభుత్వాల కేంద్ర మంత్రిత్వశాఖల వార్షిక ప్రణాళికలు జనవరి చివరకు వాయిదా వేయబడినట్లు నేడిక్కడ అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

రానున్న ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక ప్రణాళికా నిర్ణయం రెండు దృక్పథాలపై ఆధారపడివున్నది. ఒకటి ప్రస్తుతం అందుబాటులోవున్న వనరులపైన, రెండవది ఎన్నికల అనంతరం ఏర్పడిన నూతన రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కలసి సమకూర్చుకొనగలిగిన వనరులపైనా నిర్ణయాలు జరగాలన్న వాదన లున్నవి.

చతుర్థప్రణాళికయొక్క తుది ముసాయిదా జాతీయాభివృద్ధి మండలి ముందుంచడం జరిగిందనీ, వివిధ రాష్ట్రాల ప్రణాళికలకు తుది రూపమిచ్చుటలో కొంత వ్యవధి తీసుకుంటుందని అధికారవర్గాలు తెలియజేస్తున్నవి.

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రణాళికమినహా మిగిలిన రాష్ట్రాల ప్రణాళికలు పూర్తియైనవి. ఇంతవరకు ఈ ముసాయిదా ప్రణాళికలను పరిశీలించటానికి 5 పార్లమెంటు కమిటీలు ఏర్పాటు చేయబడినవనీ అవి వివిధ దృక్పథాలలో పరిశీలించి అనేకసలహాలను యిచ్చినవని ఈ వార్త తెలుపుతున్నది.

ప్రణాళిక యొక్క తుది ముసాయిదాను పార్లమెంటు ముందుంచే ముందుగా దానికి తుది ఆమోదాన్నివ్వటానికి జాతీయాభివృద్ధి మండలి వచ్చేనెల మూడవవారంలో సమావేశం కానున్నది.

రానున్న రెండు మాసాలలో ప్రధాన మంత్రి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎన్నికల కార్యక్రమంలో వుండుటచేత జాతీయాభివృద్ధిమండలివారిని ఎప్పుడు కలుసుకునేది ఇంతవరకు స్పష్టంగా తెలియలేదు.

సైగాన్ రాయబారిని బహిష్కరించాలి

ఆస్ట్రేలియా ఫెడరల్ పార్టీ నాయకుని డిమాండ్

కాన్‌బెర్రా, డిసెంబరు 29

ఆస్ట్రేలియాలోని, దక్షిణ వియత్నాం రాయబారి, డా॥ గియంయే దౌత్యవ్యవహారాలకు భంగకరంగా ప్రవర్తిస్తున్నాడని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పాల్‌హస్లక్‌కు ప్రతిపక్షపార్టీయైన ఫెడరల్‌పార్టీ నాయకుడు, ఆర్థర్ కాల్‌వెల్ తన తీవ్రనిరసనను తెలియజేశారు,

తమ దేశ వ్యవహారాలలో, డాక్టరుగియంయే, ఫిలిప్పైన్స్ రాయబారి బ్లిక్ పెలెజా జోక్యం కల్పించుకొంటున్నారనీ తననిరసనపత్రంలో తెలిపారు.

దక్షిణ వియత్నాం ప్రధాని కాల్‌వెల్ చేసిన విమర్శలను గత సోమవారం డా॥ గియంయే విమర్శించారు.

దక్షిణ వియత్నాం ప్రధాని "చిన్న తరహా బందిపోటు" అని కాల్‌వెల్ విమర్శించారు, ఆస్ట్రేలియాకు కావోకీ పర్యటనకై రానున్నారన్న సందర్భంగా కాల్‌వెల్ ఒక ప్రకటనయిస్తూ, పైవిధంగా విమర్శించారు.

దక్షిణ వియత్నాం రాయబారిని వెంటనే బహిష్కరించాలని ఆయనడిమాండ్ చేశారు.

పోలవరం రేవులో 5 బస్తాల బియ్యం పట్టివేత

పోలవరం, డిసెంబరు 30

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం లాంచీ రేవులో చెక్‌పోస్టువద్ద పోలవరం ఎం. ఆర్. ఓ. శ్రీవి. భానుమూర్తివారి సిబ్బందికలిసి దొంగరవాణా అవుతున్న 5 బస్తాల బియ్యాన్ని పట్టుకొన్నారు. లాంచీని, బియ్యాన్ని స్వాధీనపరుచుకొన్నారు.



వెస్టు ఇండీస్ జట్టుచే టీ సమయానికి 141 పరుగులు

కలకత్తాలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ పోటీలో

కలకత్తా, డిసెంబరు 31

కలకత్తా ఈడెన్‌గార్డెన్స్‌లో వెస్టు ఇండీస్ జట్టుకు, భారత జట్టుకు మధ్య నేడిక్కడ ప్రారంభమయిన రెండవ క్రికెట్ టెస్టు పోటీలో టీ సమయానికి వెస్టు ఇండీస్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 3 వికెట్లునష్టానికి 141 పరుగులు చేశారు.

57 వేలమంది హాజరు

ఈ పోటీని కన్నారాచూసి ఆనందించటానికి ఈడెన్‌గార్డెన్స్‌కు 57 వేల మంది ప్రజలు హాజరయ్యారు.

10 నిముషాల ఆలస్యంగా పోటీ ప్రారంభమయ్యింది. వెస్టుఇండీస్‌టాస్ గెల్చుకొంది.

ఇద్దరు ఒరిస్సా మంత్రులపైహరేకృష్ణ మెహతాబ్ పోటీ

భువనేశ్వర్, డిసెంబరు 30

ఇద్దరు ఒరిస్సా రాష్ట్ర మంత్రులపై పార్లమెంటు సభ్యుడు ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి హరేకృష్ణ మెహతాబ్ రెండు శాసనసభ స్థానాలలో, జన కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

ఈవిషయాన్ని ఒరిస్సా జన కాంగ్రెస్ అధ్యక్షుడు, [illegible] శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్ నేడిక్కడ ప్రకటించారు.

సామ్రాజ్యవాదులకు బడా పెట్టుబడి దారులకు దాసోహమనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికల తీరు

వాగ్దానాలు పారం: చేతలలో వైఫల్యం

నిరుద్యోగం పెరుగుదల, తిండీ బట్టా కొరత, మంచినీటి సౌకర్యం ప్రజారోగ్య వసతులు పూజ్యం

పాలక పార్టీయైన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇలా అంటున్నది. "గత రెండు దశాబ్దాలలోనూ, దేశంలో పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక విప్లవం ప్రారంభమైన సూచనలు నిజంగా ఉన్నాయి." గత 15 ఏండ్లలో భారతదేశంలో ఉక్కు ఉత్పత్తి 25 లక్షల టన్నుల (1950-51) నుండి 109 లక్షలటన్నులకు (1965-66) పెరిగింది సిమెంటు 27 లక్షల 30 వేల టన్నులనుండి 103 లక్షల టన్నులకు పెరిగింది. వస్త్రోత్పత్తి 7,55,300 లక్షలగజాలకు పెరిగింది.

అదే ప్రణాళిక "మన దేశంలో ప్రజలపారంగా ఉన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు తక్కువగా ఉన్నాయి. ఈ స్థితిలో ముఖ్యంగా సంపద, ఆదాయాలలో వ్యత్యాసాలు ఆందోళనకరంగా ఉన్నాయి" అని అంగీకరించక తప్పలేదు.

ప్రజల కంఠాలకు దుమ్ముకొట్టడానికి సోషలిస్టు నిర్మాణం గురించి మాట్లాడే కాంగ్రెసు, సామ్రాజ్యవాదంతో రాజీచేసుకోవడంద్వారా, బడా పెట్టుబడిదారులు,గుత్తవ్యాపారులు,భూస్వాముల ప్రయోజనాలకుదాసోహమనడంద్వారా, వాస్తవంలో పెట్టుబడి దారీ విధానాన్ని నిర్మించుతోంది.

అందుచేతనే 15 ఏండ్ల ప్రణాళికా విధానమూ, పదేండ్ల పారిశ్రామికీకరణ కూడా భారతదేశంలో ప్రణాళికా ప్రధానుద్దేశ్యాలలో ఒకటైన నిరుద్యోగ నిర్మూలనా సమస్యను పరిష్కరించలేక పోయాయి.

నిరుద్యోగం

గత పదిహేనేండ్ల అనుభవం చూస్తే, నిరుద్యోగం ప్రతి ప్రణాళి కాంతంలోనూ పెరుగుతూ వచ్చిందని స్పష్టమౌతుంది.

రెండవ ప్రణాళిక ప్రారంభంనాటికి 53 లక్షల మంది నిరుద్యోగులున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికముగిసేనాటికి, నిరుద్యోగుల సంఖ్య 70 లక్షలకు పెరిగింది.

మూడవ ప్రణాళిక కాలంలో 170 లక్షల కార్మికులను వినియోగించుకోవచ్చు. అదనంగా ఉద్యోగం లభించినవారు 145 లక్షలమందిఅని అంచనా. ఆవిధంగా నాల్గవ ప్రణాళిక ప్రారంభానికి నిరుద్యోగులు కోటిమంది.

దీనికి తోడుగా మరో 160 లక్షల మందికి పాక్షిక ఉద్యోగం మాత్రమే వుంది. ఈ అంకెకు మరో 40 లక్షలు కలపాలి. ఎందుకంటే ఉద్యోగవసతి కల్పించబడిన 145 లక్షలలో పైన చెప్పిన సంఖ్య వ్యవసాయంలో నిమగ్నులైనవారు.

ఇదివరకే సంప్రదాయంగా వ్యవసాయంలో జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉంది. అందుచేత అదనంగా వ్యవసాయంలో వీరికి ఉద్యోగ వసతి కల్పించడం మూలంగా అక్కడవున్న నిరుద్యోగ సంఖ్య మరింత పెరుగుతుంది.

పదిహేనేండ్ల ప్రణాళికా విధానంతర్వాత దేశంలో కోటిమంది నిరుద్యోగులున్నారు. రెండు కోట్లమంది పాక్షిక నిరుద్యోగులున్నారు.

నాల్గవ ప్రణాళిక అనంతరం ఈ పరిస్థితి మరింత అధ్వాన్నమౌతుంది. నాల్గవ ప్రణాళికలో ఉద్యోగం కావలసినవారి సంఖ్యకూ,నాల్గవ ప్రణాళికలో ఉద్యోగావకాశాలు కల్పించవలసిన సంఖ్యకూ తేడా మూడో ప్రణాళికకంటెకూడా చాలా ఎక్కువవుంటుంది.

నాల్గవ ప్రణాళికలో వినియోగించుకో వచ్చుననే శ్రామికులను అదనంగా చేరిన సంఖ్య 2 కోట్ల 30 లక్షలని అంచనా. 185 లక్షలనుండి 190 లక్షలదాకా అదనపు ఉద్యోగాలను కల్పించాలని ప్రణాళిక ఉద్దేశించుతోంది గనుక (వ్యవసాయేతర రంగంలో 140 లక్షలు, వ్యవసాయ రంగంలో 45 నుండి 50 లక్షల వరకూ వ్యవసాయ రంగంలో) నాల్గవ ప్రణాళికలో ఉద్యోగ వసతి కల్పనలో 40 లక్షలు లేదా ఇంకా పైగా అఘాతం ఉంటుంది. అంటే నాల్గవ ప్రణాళిక అంతానికి 140 లక్షల మంది నిరుద్యోగులుంటారు.

అందుచేత రెండు దశాబ్దాల ప్రణాళికల అనంతరం 1971 లో 1½ కోట్లు మంది పూర్తి నిరుద్యోగులు, 2½ కోట్లు పాక్షిక నిరుద్యోగులూ ఉంటారు.

తక్కువ ఆహారం - తక్కువ బట్టలు

సాలీనా తల ఒకటికి లభ్యమయ్యేవస్త్రాలు 11 మీటర్లనుండి 15 మీటర్లకు పెరిగిందనీ, మనిషికి దినానికి ఆహారం 12.8 ఔన్సుల నుండి 15.4 ఔన్సులకు పెరిగిందనీ, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో చెబుతున్నారు. కాని ఇవన్నీ "సగటులు" సామాన్య మానవునికి వాస్తవంగా లభ్యమయ్యేవాటిని ఇవి ప్రతిబింబించవు. అందుచే అవి ప్రజల జీవన ప్రమాణాలలో అభివృద్ధి అని అర్థంకాదు.

మన దేశంలోని సామాన్య ప్రజల జీవన ప్రమాణాల సంబంధించినంత వరకు ప్రణాళికల వలని నికర విజయాలు తీసుకోండి. ప్రభుత్వ ప్రతినిధులు చెప్పుకొనే పెద్దపెద్ద విజయాలను వాటితో పోల్చి చూడండి.

జీవిత అత్యవసర వస్తువులను కొన్నింటిని తీసుకొందాం.

పౌష్టికాహార సలహా కమిటీ అంచనా ప్రకారం యుద్ధానికి పూర్వపు సంవత్సరాలలో దినానికి సమోజనుని 16.3 ఔన్సుల తృణధాన్యాలు ఆహారానికి అందుబాటులో ఉండేవి. డాక్టర్ అక్రాయిడ్ ననుసరించి ప్రతి వ్యక్తికి సగటున, తృణధాన్యాల సంబంధమైనవే ఆహారం తీసుకునే వానికి 16.8 ఔన్సులు అవసరం.

గత ఏడేండ్లలో ప్రతి వ్యక్తికి సగటున లభ్యమయ్యే తృణధాన్యాలను క్రింద ఇస్తున్నాం.

1958	13.8	1962	13.1
1959	13.5	1963	14
1960	14	1964	14.5
1961	14.1		

(ఎకనామిక్ సర్వే, 1965 — ఆర్థిక మంత్రిత్వ శాఖ).

దీనినిబట్టి యుద్ధానికి పూర్వపు ఆహారస్థాయికంటె తక్కువ ఆహారస్థాయిని కల్గియున్నామని తేలుతుంది, యుద్ధానికి పూర్వం కన్నా నేడు మన ప్రజానీకం ఎక్కువ ఆకలికి లోనై వున్నారు.

అలాగే, జీవితావసరాలలో రెండవ ముఖ్యాంశమైన వస్త్రాలను తీసుకోండి. సంవత్సరానికి మనిషికి యుద్ధానికి పూర్వం సగటున 14.4 మీటర్ల బట్ట లభ్యమయ్యేది.

గత పద్నాలుగేండ్ల పరిస్థితి క్రింది పట్టిక తెలియచేస్తుంది.

1951	10.98	1958	14.27
1952	13.45	1959	13.42
1953	14.02	1960	13.80
1954	13.82	1961	14.75
1955	14.34	1962	14.21
1956	14.70	1963	14.63
1957	14.47	1964	15.11

(సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ)

ఈ లెక్కల ప్రకారం గత మూడు ప్రణాళికల కాలంలోనూ సగటున మనిషికి లభ్యమయిన బట్ట 14.14 మీటర్లు. మొత్తంగా ఈ లెక్కంతా చూస్తే చెప్పుకో దగిన అభివృద్ధి ఏమీలేదు.

నానాటికి హెచ్చుతున్న ఆహారపదార్థాల దిగుమతులు

గత 15 ఏండ్లలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 550 లక్షల టన్నుల నుండి 900 లక్షల టన్నులకు పెరిగిందని కాంగ్రెస్ ప్రణాళిక ప్రగల్భాలు పలుకుతోంది. 1970-71నాటికి 1200 లక్షలటన్నులకుఉత్పత్తిని పెంచుదామని వాగ్దానం చేస్తోంది కాని ఆదేకాలంలో విపరీతంగా చేసుకొన్నఆహార ధాన్యాలదిగుమతులను గురించి ఆదేమీ చెప్పడంలేదు. ఈ దిగుమతులవల్ల మన ఖజానా విపరీతంగా విదేశాలకు తరలించబడి ఆర్థిక విధానం దెబ్బతింటోంది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 18 ఏండ్లలోను దిగుమతి చేసుకొన్న ఆహార పదార్థాలు మొత్తం - 69,161,000 టన్నులు, విలువ రు. 2863 కోట్ల 69 లక్షలు. 15 ఏండ్ల ప్రణాళికాకాలంలో (1951 - 1966) మొత్తం-54,471,000 టన్నులు విలువ. రు. 2313 కోట్ల 76 లక్షలు.

నాంఘిక విస్తరణ పథకాలతో వ్యవసాయానికి రు 2700 కోట్లు ఖర్చుపెట్టిన తర్వాతనే యిదంతా.

ప్రతి ప్రణాళికా కాలంలోనూ దిగుమతి అయ్యే ఆహారపదార్థాల విలువ పెరిగింది మూడవ ప్రణాళికా కాలంలో దిగుమతి ఐన ఆహార పదార్థాల ఖరీదు రు 1010 కోట్ల 72 లక్షలు. సాంఘిక విస్తరణ, సహకార పథకాలతో సహా వ్యవసాయానికి అదే కాలంలో పెట్టిన ఖర్చు రు 1103 కోట్లు అని అంచనా.

ఈసంవత్సరం ఆహార దిగుమతులు 120 లక్షల టన్నులుంటుంది.

ప్రణాళికా కాలంలో దిగుమతుల విలువ:

ప్రథమ ప్రణాళిక రు. 621 కోట్ల 45లక్షలు
ద్వితీయ ప్రణాళిక రు 673 కోట్ల 41 లక్షలు
తృతీయ ప్రణాళిక రు 1010 కోట్ల 72లక్షలు

స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి ఆహార పదార్థాల దిగుమతులు :

సంవత్సరం	మొత్తం వేల టన్నులు	విలువ కోట్ల రూపాయలు
1948	2841	129.72
1949	3706	144
1950	2125	80.60
1951	4725	216.79
1952	3864	201.07
1953	2008	85.75
1954	830	84.53
1955	700	33.11
1956	1420	56.34
1957	3518	162.31
1958	3173	120.51
1959	3307	141.41
1960	5056	192.84
1961	3440	127.56
1962	3583	141.07
1963	4560	183.60
1964	6270	266.25
1965	7460	270.32

మంచినీరు

"బావులు, నీటిని నిల్వచేయడం, శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించు కొనడం మొదలైన జాతీయ కార్యక్రమం ద్వారా గ్రామప్రాంతాలన్నిటికీ మంచినీరు సదుపాయం కల్పించాలి." అని,కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక, ప్రతిసారీ ఎన్నికలముందు చేసే వాగ్దానాన్ని తిరిగి వల్లించుతోంది. కాని నేటివరకూ క్రియలో జరిగిందేమిటి?

ఆరోగ్యం, పారిశుధ్యం విషయాల గురించి మూడవ ప్రణాళికలో ప్రధానలక్ష్యం 1965 నాటికి దేశంలోని 5 లక్షలకు పైగా గల గ్రామాలలో ఎక్కువ భాగానికి మంచి నీరు సదుపాయం కల్పించడం. ఈ విషయంలో సాధించిన అభివృద్ధిని నాలవ ప్రణాళిక ముసాయిదాలో సమీక్షించారు. ఈ ముసాయిదాలో క్రింది విషయాలు వెల్లడయ్యాయి.

"17 వేల గ్రామాలకు పంపుల ద్వారా నీరు సప్లయి చేయబడింది. కేంద్ర సమాజ విస్తరణ పథకశాఖ బ్లాకుల ద్వారా త్వరితంగా సాగించిన పరిశీలన వల్ల తేలిందేమంటే. 30 శాతం గ్రామాలకు శివాయ గ్రామాలకు తగు నీటి సప్లయిలేదు. 25 శాతం గ్రామాలకు సంతృప్తికరమైన నీటి సదుపాయాలు లేవు."

ఇక పట్టణాల సంగతి ఏమిటి?

"మూడవ ప్రణాళిక ముగిసిన తర్వాత కూడా, పట్టణ ప్రజలలో 52 శాతానికి తగిన నీటి సప్లయిలేదు. 76 శాతానికి మురుగునీరు పోయే సౌకర్యంలేదు"

(నాల్గవ ప్రణాళిక ముసాయిదా 349 వ పేజీ.)

"కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు. బెంగాల్లాంటి పెద్ద పట్టణాలలో నీటిసరఫరా, మురుగునీటి పారుదల వసతుల పరిస్థితి తీవ్రంగా ఉంది. చాలా ఏండ్ల క్రితం రూపొందించిన పథకాలను ఈ నాటి జనాభా పెరుగుదలకు అనుగుణంగా పెంపొందించలేదు. ఈ పట్టణాలలో ఏవీకూడా సంపూర్ణమైన మురుగునీటిపారుదల వసతులుగాని, అనేకమైన మురుగునీటి పారుదల వసతి పద్ధతుల సమన్వయంగాని లేదు. పట్టణాల్లోని చెత్తా చెదారమంతా విచక్షణారహితంగా నదులలోకి, వాగులలోకి విసర్జించడంవల్ల ప్రజారోగ్యానికి భంగం కలిగే ప్రమాదం ఉంది. ఇతర పట్టణాలలో నానా పరిష్కరించవలసిన సమస్యలు కఠినమైనవి" (నాల్గవ ప్రణాళిక ముసాయిదా, 350 వ పేజీ)

ప్రజారోగ్యం

ఆస్పత్రులలోపడకలు 8 వేలనుండి 14,600కు పెరిగాయనీ, ఆయుఃప్రమాణం 32 నుండి 50 ఏండ్లకు పెరిగిందనీ, కాంగ్రెస్ ప్రణాళిక ప్రజారోగ్యరంగంలో సాధించిన విజయాలగురించి ప్రగల్భాలు పలుకుతోంది సామాన్య మానవునికి ఆచరణలో ఈ విజయాలు ఎంత వరకు వర్తిస్తాయి?

కలరా, రక్తవిరోచనాలు, కామెర్లు, మశూచి లాంటి వ్యాధుల బారినుండి దేశం విముక్తి కాలేదు. అప్పుడప్పుడూ అవి విజృంభించుతూనే ఉన్నాయి

మందుల ధరలు విపరీతంగా హెచ్చుగా ఉన్నాయి మార్కెట్లన్నీ నకిలీ మందులతో నిండి వున్నాయి. వైద్యం చేయించుకోవడం చాలా ఖర్చుతో కూడినది. ఆస్పత్రులన్నీ రోగులతో క్రిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలులేక పరిస్థితి చాలా ఘోరంగా ఉంది.

ప్రజలకూ - డాక్టర్లకూగల నిష్పత్తి 15 ఏండ్ల ప్రణాళికానంతరం కూడా మెరుగుకాలేదు. ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఎక్కడ ఉందో, నేడు కూడా దేశం అక్కడే వుంది. నాల్గవ ప్రణాళిక ముసాయిదా ఈ విషయాన్ని అంగీకరించింది. అందులో ఇలా ఉంది. "ఇంత జరిగినా (వైద్య వసతులు పెంపొందినా) వైద్యుల - ప్రజల నిష్పత్తి దాదాపు అదేవిధంగా ఉంది. అంటే 5800 ప్రజలకు ఒక డాక్టరు చొప్పున ఉన్నారు. జనాభా విపరీతంగా పెరుగుదలవల్ల ఇలా జరుగుతుంది."

వైద్య సౌకర్యాల విషయాలలో రెండవ ప్రణాళిక క్రింద అంశాలను కనీసం సాధించాలని లక్ష్యంగా పెట్టుకొంది.

(1) ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక ఆస్పత్రి, (2) ప్రతి 5 వేల జనాభాకు ఒక నర్సు, ఒక మంత్రసాని (3) ప్రతి 20 వేల జనాభాకు ఒక హెల్తు విజిటర్, ఒక శానిటరీ ఇన్స్పెక్టరు.

మూడవ ప్రణాళిక అనంతరం 1960-61 లో ఉన్న పరిస్థితినీ మూడవ ప్రణాళిక అనంతర పరిస్థితినీ క్రింది పట్టిక తెలియచేస్తుంది

	1960-61 లభ్యమైన సంఖ్య	1965 - 66 లభ్యమయ్యే సంఖ్య (అంచనావేసినది)	నిష్పత్తి
			(జనాభా)
డాక్టర్లు	70,000	86,000	1 : 58,000
నర్సులు	27,000	45 000	1 : 10,000
మంత్రసానులు	19,100	35 000	1 : 13,000
హెల్తు విజిటర్లు	1,500	3,500	1 ; 33,000
ఆస్పత్రి పడకలు	185 600	240,100	47 : 1,000

(నాలవ ప్రణాళిక ముసాయిదానుండి)

పాత అలవాట్లు: పాడు అలవాట్లు

[మారే లోకంలో ప్రతీదీ మారుతూ వుంటుంది అలా మారకపోతే నాయకులు మార్చాలి కనుక-]

కాంగ్రెస్ నాయకుడు :

నా సోదర ప్రజలారా : నా దేశ వెన్నెముకలారా ! నా గుండెకాయలారా ! ఊపిరి తిత్తులారా ! మన కిప్పుడు స్వరాజ్యమే వచ్చింది. ఇది సురాజ్యం కావాలంటే డబ్బు కావాలి మరి అధిక పన్నులు కట్టాలి. ఇప్పటివరకు మీరు తక్కువ పన్నులు కట్టడానికి అలవాటు పడివున్నారు. కాని దేశక్షేమం కోసం ఆ పాత అలవాటును మార్చుకోవాలి

ప్రజలు : అలాగే స్వామీ. దేశ క్షేమం కోసం. మేం కష్టసుఖం అనుభవిస్తాం. అలవాటు మార్చుకుంటాం.

* * *

కాంగ్రెస్ నాయకుడు :

సోదర ప్రజలారా ! స్వరాజ్యం సురాజ్యం కావడంలో. ఖర్చు ఎక్కువా ఆదాయం తక్కువా అయి దివాలా రాజ్యం కాబోతోంది. కనుక మీరంతా పొదుపుచెయ్యాలి. అంటే తిండి బట్ట, నిద్ర వగైరా మీ అవసరాలన్నీ తగ్గించుకోవాలి. దేశ క్షేమంకోసం మీ పాత అలవాట్లు మార్చుకోవాలి.

ప్రజలు : ప్రభువులే చెప్పినప్పుడు అలవాట్లు కూడా వాటంతటవే మారతాయి స్వామీ.

* * *

కాంగ్రెస్ నాయకుడు :

ప్రజలారా ! సురరాజ్యంఅవుతున్న మన స్వరాజ్యం ప్రమాదంలో పడింది. ఆ స్వరాజ్యాన్ని ప్రమాదంలోనుంచి బయటికి తియ్యాలంటే బంగారం కావాలి. కనుక బంగారం వాడకం మానెయ్యండి. మీకు మంగళసూత్రాలకి కూడా బంగారం వాడే అలవాటుంది. దేశక్షేమంకోసం మీరు ఆపాత అలవాటు మార్చుకోవాలి.

ప్రజలు : చిత్తంస్వామీ !

* * *

కాంగ్రెస్ నాయకుడు :

ఏమ్ జనాలూ, మన సుర రాజ్యంలోతిండికి తీవ్రమైన కరువు వచ్చింది, ఇకనుంచీ మీరు అన్నానికిబదులు గడ్డి రొట్టెలు తినాలి. ఉపవాసాలు చెయ్యాలి. మూడ్పూటలా అన్నం తినే పాడు అలవాటును మానుకోవాలి.

ప్రజలు : తప్పకుండా స్వామీ ! మీ ఉపన్యాసాలు వింటూ ఉపవాసాలుంటాం.పాడు అలవాట్లు మానుకుంటాం.

* * *

కాంగ్రెస్ నాయకుడు : ఓ నా ప్రజలారా! నా వెన్నెముకలారా ! నా గుండెకాయలారా ! ఊపిరి తిత్తులారా !

మా సురరాజ్యానికి యిప్పుడు ఎన్నికల ప్రమాదం ముంచుకొచ్చింది. ఈ మూడు సార్లూ ఎన్నికల్లో మీరంతా మాకే ఓట్లిచ్చి మమ్మల్నే గెలిపించి ప్రభుత్వంలోకి పంపించారు. మీకా అలవాటువుంది.

ప్రజలు : ఆ పాడు అలవాటు మానుకున్నామండీ, దేశ క్షేమం కోసం, యీసారి మీకు ఓట్లు యివ్వం మీరు ప్రభుత్వం లోకి వచ్చే ప్రమాదం రానియ్యం.

‘ఆందోళన మా ఊపిరి’

— వి. ఇందిరా ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర

ఇదీ కాంగ్రెస్ రాజ్యం

ఉన్నతోద్యోగులకూ, ఉన్నతవర్గాలకూ దివ్య హర్మ్యాలు

పట్టణాల్లో, పల్లెల్లో సామాన్య ప్రజలకు మురికివాడలూ చీకటి కొంపలూ

ప్రభుత్వ లెక్కల ననుసరించి భారతదేశంలో 9 కోట్ల 60 లక్షలమంది అంటే 20 శాతం జనాభా, పట్టణాలలో మురికి కొంపలలో, శిథిలమైన గృహాలలో, క్రిక్కిరిసిన ఇళ్ళల్లో నివసించుచున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుడిసెల్లో, మట్టి కొంపల్లో నివసించుతున్నారు.

పట్టణ ప్రాంతాల్లో మురికి వాడల్లో నివసించేవారి సంఖ్య 235 లక్షలు అంటే మొత్తం పట్టణ జనాభాలో 27 శాతం అన్నమాట. గ్రామీణ ప్రాంతాలలో 725 లక్షలు అంటే, దేశంలోని గ్రామీణ ప్రజానీకం మొత్తంలో 18 శాతానికి పైగా మురికివాడల్లో నివసించుతున్నారు.

ఈ అంచనాలన్నీ అధికార అంచనాలే స్వాతంత్ర్యం అనంతరం 19 ఏండ్ల తర్వాత కాంగ్రెసుపార్టీ సోషలిస్టు పరిపాలనలో వాస్తవ జీవన పరిస్థితులు మరింత అధ్వాన్నంగా వున్నాయి. కనీసం 1440 లక్షల ప్రజలకు, 30 శాతం జనాభాకు, ఈ కాంగ్రెస్ రాజ్యంలో కనీస పారిశుధ్య నివాస పరిస్థితులు లేవు.

ప్రజలకు ఇండ్ల వసతి అభివృద్ధి విషయంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసింది? ఈ సమస్య తీవ్రతను మనసులో పెట్టుకొన్నట్లయితే అసలేమీ చేయలేదని చెప్పవచ్చు.

కేంద్రంలో [illegible] కల్గినమంత్రి ఉన్నారని చెబుతారు. ఈయనే కేంద్ర పి. డబ్ల్యు. శాఖా మంత్రి కూడా. ఈయన చాలా డబ్బు ఖర్చుపెడుతున్నాడు. కాని సామాన్య ప్రజలకు మాత్రం ఇండ్లు లభించడంలేదు. ఐతే మరో ప్రక్క వాస్తుశిల్పుల ప్రతిభా చాతుర్యాలను ప్రదర్శించే అనేక అంతస్తుల భవనాలు దేశమంతటా ముఖ్యంగా రాజధానిలో ఈయన ఆధ్వర్యాన నిర్మింపబడుతున్నాయి. నిరంతరం పెరిగిపోతున్న మంత్రుల సిబ్బందీ మార్బందీలకు కార్యాలయ భవనాలూ, సమాజంలోని ఉన్నతవర్గాల ఉపయోగపడే బంగళాలూ ఇవి.

విలాస భవనాలు

ఉదాహరణకు న్యూఢిల్లీనే తీసుకొందాం. గత రెండేళ్ళలో కేంద్రసచివాలయానికిఅనేక లక్షలరూపాయలవ్యయంతో అనేక అంతస్తులతో కూడిన భవనాలు ఏడు వెలిశాయి. విదేశాంగ మంత్రిత్వశాఖలోని ఐ. యఫ్.ఎస్. పెద్ద మనుష్యులకు విపరీత వ్యయంతో ఒక హాస్టలు నిర్మింపబడింది. పార్లమెంటుసభ్యుల కోసం ఉద్దేశింపబడిన మరొక హాస్టల్ని కూడా అధికారులే దాదాపు వశపరచుకున్నారు.

• షాజహాన్‌రోడ్డులోఇటాలియన్‌స్టయిల్‌లో కొన్ని భవనాలు ఐ. ఎ. ఎస్. పెద్దల అభీష్టానుసారం నిర్మింపబడ్డాయి. ఈ భవనాల ఖరీదు రెండు లక్షల రూపాయలు, హాస్టళ్ళు ఒక్కొక్కదానికి వ్యయం కోటిరూపాయలు.

రెండవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగులకు ఈ ఉత్సాహవంతుడైన భవనశాఖా మంత్రిగారు కల్పించిన వసతులేమిటి? దాదాపు ఏమీలేవనే చెప్పాలి. ఇదివరలో వాగ్దానం చేసినది కూడా బుట్టదాఖలా అయింది. పనిచేసే మహిళల హాస్టల్ కని ఉద్దేశించి నిర్మింపబడిన ఒక భవనం యాత్రికులకోసం హైక్లాసు హోటల్‌గా మార్చబడింది.

ఇటీవల జరిపిన ఒక పరిశీలననుబట్టి, ఐ.

(మిగతా 5 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

సి. యస్. ఐ యస్. ఆఫీసర్లలో చాక అదెకో ఇంటి వసతిలేనివారు ఒక్కరు కూడా లేరని తేలింది, కాగా మూడవ తరగతి, నాల్గవ తరగతి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 86 వేలమందీ ఒకటి, రెండు గదుల ఇండ్లకు కూడా ఇంకా వెయిటింగ్ లిస్టులోనే ఉన్నారు.

భవన నిర్మాణ పథకాలు

దేశంలో తక్కిన చోట్ల పరిస్థితి కూడా మరోవిధంగా లేదు. పట్టణాలు పెరుగుతున్న కారణంగా పట్టణాలలో పరిమితంగా ఉన్న ఇండ్లపై ఒత్తిడి మరీ ఎక్కువవుతున్నది దీని ఫలితంగా అద్దెలు పెరగడం, పట్టణ స్థలాల ఆస్తులపై లాభాపేక్షతో వ్యాపారం. దానివలన కలిగే దుష్ఫలితాలూ అన్నీ సంభవించుతున్నాయి.

తొమ్మిది రకాల భవన నిర్మాణ పథకాలు చేపడతామని ప్రభుత్వం చెప్పుకొంటోంది మొదటిది ప్రభుత్వం ద్రవ్యసహాయం ఇచ్చిన పారిశ్రామిక గృహపథకం, ఇది 1952 లో ప్రారంభమైంది. ఆఖరు పథకం 1960 లో ప్రారంభమైంది. కాని ఇందులో ఏదీ కూడా పట్టణంలో పేదవాళ్ళ పరిస్థితిని మార్చలేదు.

కష్టాలు, భవన నిర్మాణం, పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖయొక్క 1965-66 అధికార నివేదిక ఈ విషయంలో ఏటి ఆశాభావాన్ని వ్యక్తం చేయలేదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో గృహనిర్మాణానికి కేటాయించిన రు. 122 కోట్ల 56 లక్షలలోనూ రు. 90కోట్లు మాత్రమే అంటే 73 శాతంమాత్రమే ఉపయోగించుకొనబడతాయని ఈ నివేదిక అంచనా వేసింది.

మొదటి రెండవ ప్రణాళికల కాలంలో లక్ష తొంభైఐదువేల ఇండ్లు వివిధ పథకాల క్రింద నిర్మింపబడ్డాయి. వాటికి రు 111½ కోట్లు ఖర్చయింది, ఈ ప్రాతిపదిక పైమూడవ ప్రణాళికలో నిర్మించిన ఇండ్లు లక్షయాభై ఎనిమిదివేలై ఉండాలి.

మొట్టమొదట ప్రారంభించిన ప్రభుత్వ ధనసహాయంతో నిర్మించే గృహ నిర్మాణ పథకం అసలు మరీ అధ్వాన్నంగా ఉంది. లక్షన్నర గృహయూనిట్లు మాత్రమే ఈ పథకం క్రింద నిర్మించబడ్డాయి. అంటే అన్ని పథకాల క్రింద నిర్మించబడిన ఇండ్ల మొత్తంలో ఇది 42 శాతం మాత్రమే.

యజమానుల ప్రతిఘటన

కార్మికులకు ఇండ్లు నిర్మించడానికి యజమానుల ప్రతిఘటనయే ఈ విషయంలో ప్రధాన ప్రతిబంధకం. ప్రభుత్వం పుష్కలంగా ధనసహాయం చేస్తున్నా, లాభాపేక్షపరులైన పెట్టుబడిదారులు కార్మికులకు తగిన జీవన పరిస్థితులను కల్పించడంలేదు.

యజమానులపట్ల ప్రభుత్వం చాలా ఔదార్య వైఖరిని అవలంబించుతోంది. కార్మికులకు తప్పని సరిగా గృహ వసతి కల్పించాలనే శాసనం చేయడానికిబదులుగా యజమాను

(మిగతా 4 వ పేజీలో)



నూతన సంవత్సరము సందర్భంగా

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి మా సరికొత్త కానుక

అదే జపాను తయారు

యాన్‌మార్

రెండు చక్రముల ట్రాక్టరు

47 సంవత్సరముల నుండి ప్రపంచ ప్రఖ్యాతి నొందిన జపాను తయారు "యాన్‌మార్" 10.5 H P. రెండు చక్రముల ట్రాక్టరును మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పరిచయము చేయుచున్నాము. ఈ ట్రాక్టర్లు ప్రస్తుతం పంజాబులో, హిమాచల్ ప్రదేశ్, జమ్ము, కాశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ మరియు బీహారు రాష్ట్రములలో 5 000 కు పైగా పనిచేయుచున్నవి.

ఇవి భారతదేశము యొక్క భూసారమును బట్టి, చిన్నరకము రైతులకు అందుబాటులో యుండునట్లుగా తయారుచేయబడినవి. ఈ "యాన్‌మార్" 10.5 H P. ట్రాక్టరు మెట్ట, మాగాణి, కొండ ప్రాంతములలోను, ద్రాక్ష తోటలకు మరియు పండ్ల తోటలకు చాలా ఉపయోగము. రోటవేటరుతో దున్నుటకు, దమ్ముచేయుటకు, నాగళ్ళతో దున్నుటకు ఒక ఎకరమునకు 2 గంటలు పట్టును. ఒక ఎకరమునకు రు. 2-25 లు డీసెలు నూనె ఖర్చు అగును. ఇంకనూ అన్నిరకముల భూములను రోటవేటరుతో దున్నుటలోను, నాగళ్ళతో దున్నుటలోను, దమ్ము చేయుటలోను, సరుకులు లాగటంలోను, బోదెలు తీయుటలోను, నీళ్ళు తోడుటకోను మరియు యింకనూ చాలారకములుగా ఉపయోగపడును. ఇంజను వాటరు కూల్డ్, హాపర్‌కూల్డ్ కాబట్టి వేసవికాలంలో కూడా 24 గంటలు వేడి ఎక్కకుండా పనిచేయును. మరియు ఇంజనులోకి దుమ్ముపోకుండా కాపాడును.

పెద్ద ట్రాక్టరు మాదిరి, దీనికి సీరింగు అమర్చి వ్యవసాయము చేయుటకు ఈ "యాన్‌మార్" ట్రాక్టరు ప్రత్యేకత. త్వరలో మీకు రడీస్టాకు నుంచి లభించును.

వివరములకు నేడే వ్రాయండి

బీహారు, ఒరిస్సా మరియు దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు

అగ్రో మిషనరి కార్పొరేషను

హెడ్డాఫీసు : P. B. No. 393 * ఆలీబేగ్ స్ట్రీట్ * విజయవాడ - 2
బ్రాంచి ఆఫీసు : P. B. No. 151 * సికింద్రాబాద్ - 3

హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ A-4 బ్లాకులో మా ట్రాక్టరు ఎట్లు పనిచేయుచున్నదో చూడవచ్చును.

PPC/AMC 1/67

'రంగుల రాట్నం'లో రామమోహన్, సుకన్య

చలనచిత్ర సమీక్షలు

అడవి యోధుడు

నీలా ప్రొడక్షన్సువారికి, జంగిల్ పిక్చర్సును తీయడంలో మంచి అనుభవమున్నట్లుంది. పెద్ద అడవుల్లో, కోనల్లో, ప్రవాహ ప్రాంతాలలో, అడవి జంతువులతో తీసే ఇటువంటి చిత్రాలు సర్వసాధారణంగా వినోదవంతంగా వుంటుంటాయి.

ఆ అడవిలో రెండు గూడెము లున్నాయి. మునిపల్లెగూడెం దొర శంభుడు (నటరాజ్) అకిలిపల్లెగూడెందొర సింహాద్రి కూతురు మల్లిక (గీతాంజలి)నిఒకరోజున దౌర్జన్యంగా పట్టబోగా, అకిరిపల్లెకే చెందిన విక్రమ్ (ఆనంద్) రక్షిస్తాడు. సింహాద్రి అనుచరుడైన వీరుడు అధికార లోభంతో రహస్యంగా శంభుని పరంగా మెలగుతుంటాడు. శంభుని మూలంగా విక్రమ్ అపాయంలో చిక్కు-

రచన : అనిశెట్టి; కథ ; నీల ; సంగీతం: ఎం. బి. శ్రీనివాస్; నిర్వహణ ; కె. జె. మోహన్; విడుదల : పూర్ణా.

కొన్న సందర్భంలో బలాత్కారంగా మల్లికను వివాహమాడాలని శంభుడు ఏర్పాట్లు చేశాడు. కాని చివరకు అన్నీ విఫలమై విక్రమ్ చేతిలో శంభుడు మరణిస్తాడు, మల్లికను విక్రమ్ వివాహమాడుతాడు,

కత్తియుద్ధాలకన్నా మల్లయుద్ధాలు వినోదవంతంగా వుంటాయి. అనువాద చిత్రమైనా అనువాదం చక్కగా వుంది. పాటలు బాగున్నాయి. ఛాయాగ్రహకుడు ఎన్ను కొన్న కోణాలలో అడవి దృశ్యాలుబాగా కనిపిస్తాయి.

ఆకాశ్ దీప్

కార్మికుల, మిల్లు యజమానుల సమస్యలను ఇతివృత్తంగా తీసుకొని. తానే రచయితగా. నిర్మాతగా. దర్శకుడుగా శ్రీ ఫణీ మజుందార్ నిర్మించిన 'ఆకాశ్ దీప్' చిత్రాన్ని ఆంధ్రలో భారత్ పిక్చర్సువారు విడుదల చేశారు. కార్మికుల - యజమానుల మధ్యగల పరస్పర ప్రతికూల ప్రయోజనాల పరిష్కారానికి రచయిత "సహకార భావన"ను ప్రతిపాదించారు. అభావనను ఆయన "ఆకాశ్‌దీప్"తో పోల్చినారు. రచయిత అభిప్రాయంతో మనం ఏకీభవించినా, లేకున్నా అయన ఆ భావనను తన కథమూలంగా ఒక కొలికికి తెచ్చిన తీరు, వినోదంకన్నా ఈ అంశాన్ని వివరించటానికే ముఖ్యంగా కథను నడిపిన తీరు బాగుంది.

శంకర్ అనే పేదవాలుడు క్రమక్రమంగా మంచి స్థితిపరుడై, మిల్లుకు మేనేజింగు డైరెక్టరవుతాడు. కార్మికుల, మేనేజిమెంటుల మధ్య వివాదంఏర్పడి. సమ్మెవరకూవచ్చింది. దానికి తరుణ్ అనే కార్మికుడు నాయకుడు. కార్మికులు సమ్మె చేస్తున్నా తమ హక్కుల రక్షణకు ఎంత శ్రద్ధ వహిస్తారో విధ్వంసక చర్యలనుండి మిల్లు రక్షణకు కూడా అంతే శ్రద్ధ వహిస్తారు. శంకర్ మిల్లును కో ఆపరేటివ్ సూత్రం క్రింద పని చేసేట్టు ఏర్పాటు చేస్తాడు అలా సమస్య శుభాంతమైంది.

శంకర్‌గా అశోక్‌కుమార్ ప్రతిభావంతంగా నటించారు, తరుణ్‌గా ధర్మేంద్ర, అతని ప్రియురాలిగా, శంకర్ చెల్లెలు(యమ)గానందా, శంకర్ భార్యగా నిమ్మి, హాస్య జంటగా మెహమూద్, శుభాఖోటే నటించారు,

చిత్రసుప్త సంగీతం బాగుంది.

—యశోధర

న్యూయార్కుకాలింగ్ సూపర్ డ్రాగన్

(పంచరంగులలో)

ఇటీవల వచ్చిన గూఢచారి చిత్రాలలో 'ఆపరేషన్ కౌంటర్ స్పయ్'' వలె ఇది మరొక గూఢచారి చిత్రం. అందులో శారీరక బల ప్రదర్శనం కొంత హెచ్చుగా వుండగా, ఇందులో అత్యంతాధునికమైన పరికరాల నుపయోగించడంద్వారా బుద్ధి బలప్రదర్శనం హెచ్చుగా వుంది. హాలెండు రాజధాని ఆంస్టర్‌డామ్ నగర సౌందర్యం, సముద్ర మధ్యలో వుంటున్న ఆ నగర వీధుల, వరినరాల ప్రకృతిశోభ కథనానికి అందమైన నేపథ్యంగా వుంటుంది.

ముఖ్య పాత్రలలో మార్గెట్‌లీ, కార్లో-డి. ఎన్‌జ్లో, జెస్‌హాన్ ప్రతిభావంతంగా నటించారు.

ఈరో ఇంటర్‌నేషనల్ ఫిలిమ్స్‌వారు నిర్మించి, అపరాజిత ఫిలిమ్సువారు విడుదలచేసిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడ లీలామహల్‌లో ప్రదర్శింపబడుతున్నది.

నాటిక ప్రదర్శన

మంచు తెర

గత డిసెంబరు 17, 18 తేదీలలో 30 వ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ మహాసభ గుంటూరులో జరిగిన సందర్భంగా 18 వతేది రాత్రి 8 గంటలకు హిందూ హైస్కూలు ఆవరణలో 'బహిరంగ సభ యేర్పాటు చేయబడినది. ఈ సభలో పలువురు వక్తలు ప్రసంగించిన తరువాత హైద్రాబాద్ విద్యార్థి యూనియన్ సాంస్కృతిక బృందంవారు కొన్ని పాటలను పాడారు, అనంతరం రాత్రి10-30కి ఒంగోలు కళాశాల విద్యార్థులచే అదివిష్ణు రచన "మంచుతెర" నాటిక ప్రదర్శింపబడినది. ఈప్రదర్శనలోసాంబశివరావుగారంగారావు. చలపతిగా సింగయ్య,వెంకటరత్నంగా కృష్ణారావు, పరంధామయ్యగా వీరస్వామి, గురునాథంగా గంగయ్యలు నటించారు. శ్రీ డి. శంకరయ్య దర్శకత్వం వహించారు.

విశాఖపట్నంలో యం. ఏ. చదువుతున్న విద్యార్థులగదిని ప్రదర్శనా వేదికగా శ్రీ అదివిష్ణు సృష్టించారు, సాంబశివరావు, చలపతి, వెంకటరత్నంలు విద్యార్థు. ఈమూడుపాత్రలు మానసిక సంఘర్షణగలిగిన పాత్రలు, ఈపాత్రలను పోషించిన కళాకారులు పుష్కలు వాటికి జీవంపోశారు. మిగిలిన ఇరువురు కూడా ఫరవాలేదు. ప్రేక్షకుల్ని బాగా ఆకర్షించింది.

ఈ నాటికలో సాంబశివరావు పాత్ర ధరించిన రంగారావు ప్రేక్షకుల మన్ననలు బాగా పొందారు, ఆ పాత్రధారునికి ఆ రంగస్థలంపైనే రెండు బహుమతులివ్వబడినవి.

—యం. సుబ్బారావు

'అపాయంలో ఉపాయం'

"అసుగు జాడలు" నిర్మాతలు నవజ్యోతివారు తమ రెండవ చిత్రాన్ని ప్రారంభించి "అపాయంలో ఉపాయం" అని దానికి పేరు పెట్టారు. ఇందులో గుమ్మడి. చలం. గీతాంజలి మొదలగువారు నటీనటులు. దర్శకుడు మల్లికార్జునరావు. నిర్మాతలు ఎం. సాంబశివరావు, వందనం గార్లు.


కమనీయమైన రంగులలో
PHONE:467
ఆరణి
తంజావూర్
కుంభకోణం
కొల్లేగాల్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు బీసెంటురోడ్డు
మరియు
M/S శిష్టా లక్ష్మీపతి శాస్త్రి కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
శిల్కు శారీసమర్చంట్సు, గవర్నరుపేట విజయవాడ-2

సినిమా

సినిమా పరిశ్రమకు సోవియట్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాముఖ్యం

ఇటీవల సోవియట్ యూనియన్‌లో జరిగిన చలన చిత్రోత్సవాలలో "పదండి ముందుకు" చిత్రం ప్రదర్శింపబడిన సందర్భంగా అక్కడకు వెళ్ళిన శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ మధుసూదనరావు, శ్రీమతి జమునలతో విశాలాంధ్ర విలేకరి గోష్ఠి జరిపారు. గత వారం శ్రీ గుమ్మడితో జరిపిన గోష్ఠి నిచ్చాం. ఈ వారం శ్రీ మధుసూదనరావుతో జరిపిన గోష్ఠిని ప్రచురిస్తున్నాం. —సం.

ప్రశ్న : సోవియట్ సినిమా పరిశ్రమను గురించి మీరేమి చెబుతారు?

జవాబు : సోవియట్ దేశంలో సినిమా పరిశ్రమకు చాలా ప్రాముఖ్యం యివ్వబడింది. దానికి కావలసిన వసతులన్నీ ప్రభుత్వమే కల్పిస్తుంది. ముఖ్యమైన విషయ మేమిటంటే సోవియట్ యూనియన్‌లో ప్రతి ప్రజారిపబ్లిక్‌లోను సినిమా పరిశ్రమ బాధ్యతలు చూడడానికి ఒక ప్రత్యేక కమిటీ వుంటుంది. ఈపరిశ్రమకు సంబంధించిన అవసరాలన్నీ అదే చూస్తుంది. దాదాపు అది ఒక మంత్రివర్గమనే చెప్ప వచ్చు. దీనిలో ప్రభుత్వం నుండి కొంతమంది సినీ పరిశ్రమనుండి కొంతమంది సభ్యు లుంటారు. అధ్యక్షులు ప్రభుత్వం సభ్యులనుండి, సహాధ్యక్షులు సినీ సభ్యులనుండి ఎన్నుకోబడతారు. దీనినిబట్టే సినీరంగాని కెంత ప్రాముఖ్య ముందో మన కర్థమవుతుంది.

ప్రశ్న : సోవియట్ సినిమారంగంలో దర్శకులకున్న ప్రాముఖ్యంఎట్టిది?

జవాబు : సోవియట్ దేశంలో సినీదర్శకులకు అత్యంత ప్రాముఖ్యతవుంది. చిత్ర నిర్మాణంలో ఎక్కువ బాధ్యత దర్శకునికి యివ్వబడుతుంది. అంతే కాకుండా మేము చూసిన ఒక సంఘటనను పేర్కొంటాను. కీవ్‌లో ఒక స్టూడియోకెళ్ళాము. అక్కడ ఒక మూల ప్రత్యేకించబడివున్న గదికి తీసికెళ్ళారు. అది చూడడానికి ఒక చిన్న మ్యూజియంలావుంది. ఆ గదిలో పనిచేస్తుండిన ఒక వృద్ధదర్శకుని జ్ఞాపకార్థం ఆయన వాడిన వస్తువులను; నిర్మించిన చలన చిత్రాలను ఆయన, కళ్ళజోడుతోసహా ఆ చిన్నమ్యూజియంలో భద్రపరచారు.

ప్రశ్న : సోవియట్ చలనచిత్రాలకు కథను ఎవరు ఎన్నిక చేస్తారు?

జవాబు : ప్రతి రిపబ్లిక్‌లోనూ సినిమా పరిశ్రమ నిర్వహణకు ఒక ప్రత్యేక కమిటీ వుందని ఇందాక చెప్పాను. ఏ కథఅయినా ఆ కమిటీతో చర్చించి నిర్ణయించబడుతుంది. రచయితలుగాని, దర్శకులుగాని, మరెవరైనాగాని రచనలను దానికి పంపించవచ్చు. ఆ కమిటీలో చర్చించి, కథను ఎన్నికచేసిన తర్వాత దానిని ఆ కమిటీయే ఒక దర్శకునికి అప్పగిస్తుంది, మిగతా బాధ్యతలన్నీ, నటీనటులను, సాంకేతిక నిపుణులను సమకూర్చుకోవడంలాంటి వన్నిటికీ అతనే బాధ్యత వహించవలసి వుంటుంది.

ప్రశ్న : సోవియట్ స్టూడియోల్లో మీరు గమనించిన విషయాలు ఏమిటి?

జవాబు : సోవియట్ దేశంలో ప్రతి స్టూడియో ఆధునిక పరికరాలతో మంచి వసతులు కల్పించబడి వుంటుంది. వారికి కావలసిన పరికరాలన్నీ వారి దేశంలోనే తయారు చేసుకుంటారు. అక్కడ మేమొక కెమేరానుచూశాము. దానిఎత్తు 12మీటర్లు. అది 360 డిగ్రీల వ్యాసార్థంలో తిరుగుతుంది, కీవ్‌లోని ఒక స్టూడియోలో 300 మీటర్ల పొడవుగల ఒక పెద్ద 'ఫ్లోర్' (పెవిలియన్) వుంది. దీనిలో 20 మీటర్ల పొడవు, 8 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల లోతుగల ఒక స్విమింగ్ పూల్ కూడా వుంది. దీనిపైన చెక్కలతో మూయబడి వుంటుంది అవసరమైనప్పుడు వాటిని తొలగించి, యీ స్విమింగ్‌పూల్‌ను ఉపయోగిస్తారు. మరో ప్రధాన విషయమేమిటంటే, దాదాపు అన్ని స్టూడియోల్లోనూ ఎడిటింగ్, లేబరేటరీలలో ఎక్కువగా స్త్రీలే పనిచేస్తున్నారు.

ప్రశ్న : సోవియట్‌లో కథా చిత్రాలకు, కథావస్తువును దేనినుండి తీసికొంటారు?

జవాబు : సాధారణంగా మహాకవులచే రచింపబడిన అత్యుత్తమ నవలను ఆధారంగా చేసుకొని కథా చిత్రాలను నిర్మిస్తూంటారు? ఏడాదికి సోవియట్‌దేశం మొత్తంమీద 100 నుండి 200 వరకు కథా చిత్రాలను నిర్మిస్తారు. ఇవిగాక, కొల్లలుగా షార్టు ఫిలింలు (చిన్న చిత్రాలు) తీస్తారు, వీటిలో ఎక్కువ సైన్సుకు సంబంధించి వుంటాయి కొన్ని చిన్నపిల్లలకు నిర్మిస్తారు, ఈ సైన్సు చిత్రాలు విద్యాబోధనకు కూడ ఉపయోగిస్తుంటారు. సాధారణంగా యివే అంతర్జాతీయ బహుమతులు సంపాదిస్తాయి.

ప్రశ్న : మన దేశంలోలాగే, సోవియట్ యూనియన్‌లో "హాలీవుడ్" చిత్రాలు ప్రదర్శింపబడతాయా?

జవాబు : ఇంతవరకు సోవియట్ యూనియన్‌లో 'హాలీవుడ్' చిత్రాలు ప్రదర్శింపబడలేదు. రష్యాలో నైట్‌క్లబ్‌లు ఎక్కడా లేవు. 12 గంటలకల్లా అన్ని హోటళ్ళు, షాపులు, అక్కడక్కడా జరిగే బాల్‌రూమ్ డ్యాన్సులు అన్నీ మూయబడతాయి. నైతికంగా యువతీ, యువకులను అభివృద్ధి చేయడమే వారి ధ్యేయం. సోవియట్ చలన చిత్రాలలోకూడా ఇదే ప్రదర్శింపబడుతుంది. ఇంతవరకు సోవియట్ దేశంలో ప్రదర్శింపబడినవీ, వారి ప్రాంతీయ భాషల్లోకి అనువదింపబడినవీ ఎక్కువగా భారతీయ చిత్రాలు, తర్వాత తూర్పు యూరప్‌దేశాల చిత్రాలు మాత్రమే. ఇప్పుడు కొన్ని పశ్చిమరాజ్యాలతో కలసి సమిష్టిగా చిత్రాలను నిర్వహించడానికి పూనుకున్నారు. భారతీయ నటీనటుల్లో రాజకపూర్, నర్గీస్ సోవియట్ ప్రేక్షకులకు బాగా తెలుసు.

ప్రశ్న : యుద్ధమూ - శాంతి" చిత్రం ఎంతవరకు పూర్తయింది?

జవాబు : ఇంతవరకు రెండు భాగాలు పూర్తయ్యాయి, మూడవ భాగం నిర్మాణం జరుగుతూ వుంది. ఇది మొత్తం నాలుగు భాగాలు. రెండవ భాగం మాకు చూపించారు. దీనిలో 'నటాషా' పాత్రను, సోవియట్ నృత్య నాటకంనుండి ఒక నూతన నటిని తీసికొన్నారు.

ప్రశ్న : సోవియట్ నగరాలలో మీరు చూసిన విషయాలను వివరిస్తారా?

జవాబు : సోవియట్ స్త్రీలు తేలిక పనులే గాక, బరువైన పనులు కూడ చేయగలరు. ప్రతి నగరంలో పురాతన వస్తువుల మ్యూజియంలో చర్చల నిర్వహణ చిన్నపిల్లల విషయమై వారు తీసికొంటున్న జాగ్రత్త చెప్పుకోవలసినదే. మన దేశ మ్యూజియాలకన్నా లెనిన్ మ్యూజియం చాలా విస్తృతమైనది, యారవాన్‌లో ప్రాచ ప్రతుల మ్యూజియం కూడ చాలా బావుంది. ఒకచోట భూగర్భ గృహంలో ప్రముఖుల శవాలను ఏ రసాయనిక పదార్థాలులేకుండా అట్టిపెట్టారు. అవి ఏరకమైన వాసన లేకుండా కొన్ని సంవత్సరాలకు వదలిపోతాయట.

ప్రశ్న : యుద్ధకాలంలో యీ పురాతన వస్తువులను సోవియట్ ప్రజలు ఎలా కాపాడారు?

జవాబు : యుద్ధకాలంలో యీ పురాతన వస్తువులను రహస్య స్థలాల్లో భద్రపరిచి, యుద్ధం ముగిసిన తర్వాత మ్యూజియంలో వుంచారు. అంటే సోవియట్ ప్రజలకు వీటిపైవున్న అభిమానం చూడండి! మరో చక్కటి సంఘటను చెబుతాను. లెనిన్‌గ్రాడ్‌ను 900 రోజులు జర్మన్ సైనికులు ముట్టడించినప్పటికీ సోవియట్ ప్రజలు ప్రాణాలొడ్డి ఆనగరాన్ని కాపాడారు. జార్ కుటుంబానికి చెందిన పీఠస్ బర్గ శిలావిగ్రహాన్ని ఇసుకతో పూడ్చి శత్రువుల బారినుండి కాపాడారు.

రష్యా విప్లవానికి వ్యతిరేకులైన జార్ కుటుంబానికి చెందిన పీటర్సుబర్గు విగ్రహాన్ని అంత జాగ్రత్తతో కాపాడటమంటే, సోవియట్ ప్రజల విశాల హృదయాలను మనం అర్థం చేసుకోవడం సులభం!

శ్రీకాంత్ ప్రొడక్షన్స్ 'పిన్ని'లో రేలంగి. దేవిక

నిర్దోషి

ఎన్. టి. రామారావు, సావిత్రి ముఖ్య పాత్రధారులుగా గౌతమ్ పిక్చర్సువారు నిర్మిస్తున్న మొదటి చిత్రానికి 'నిర్దోషి' అని పేరుపెట్టారు. జనవరి ఆఖరున విడుదల కాగలదని తెలుస్తున్నది.

కథానిక

'దయ్యాలమర్రి'

'మాఘమ్'

మర్రి చెట్లుంటాయి చూశారూ. సామాన్యంగా శ్మశానాల్లో - ఆచెట్టమీద దయ్యాలు కూడా ఉంటాయంటారు. మర్రి చెట్లకు శ్మశాన సాంగత్యం వల్ల ఒక అపవాదు వచ్చింది, మర్రిచెట్లు ఎక్కడ వున్నా అక్కడ దెయ్యాలుంటాయీ అని.

మర్రి చెట్టంటే ఊడలుదిగి దెయ్యపుతలకాయలాగ నల్లటిబురఖాల్లాటి ఆకులు కప్పుకుని తీవ్రమనే గాలికి వేళ్ళు కదిలినట్లుగా ఊగుతూ అదే ఒక దెయ్యంలాగా ఉంటుంది.

మర్రిచెట్టు మీద దెయ్యాలుంటాయనేది ఒక నమ్మకమే. గుండె జబ్బున్నవాళ్ళు నమ్మవచ్చు. ఆ జబ్బులేనివాళ్లు నమ్మకనూ పోవచ్చు. అంచేత కొందరి దృష్టిలో మర్రిచెట్టు మీదా ఎర్రగట్టు మీదా కూడా దెయ్యాలుండవు.

కానీ -

పగలూ రాత్రీ, ఎండా వానా, ఎన్ని మారినా మర్రిచెట్టు కుదురు వీడక, పదిగజాల చుట్టూ దిగిన ఊడల మధ్య కదిలే ఊడలా ఆకుల మధ్యన కనబడకుండా ధ్వనులుచేసే పక్షుల గోలకు విసిగిపోయినట్లుగా వెర్రి కేక వేస్తూ, నిశ్శబ్దంగా ఉన్న శ్మశానమూ, శ్మశానంలాగే ఉండే ఊరూ గగుర్పడేట్టు శవంలాంటి స్వరూపంతో ఒక ముసల్ది ఉంటుంది.

ఆశ మనిషిని బతికిస్తుంది. రేపుకోసం యెదురు చూసేలా చేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే చావబోయే వాడికి ఊపిరి పోస్తుంది.

ఆశ మనిషిని చంపేస్తుంది. క్షణంకూడా తీరిక సుఖమూ లేకుండా లోలోపలే కుమిలి పోయేలా చేస్తుంది. బతికుండగానే చచ్చి పోయేలానూ చేస్తుంది.

ఆశను జయిస్తే బతుకులో రుచి చెడుతుంది. ఆశకు లోబడితే మనిషికి ననిపోతుంది. అందుకే మనవాళ్ళు ఆశ అత్యాశ అని రెండు మాటలు చెప్పారు.

అత్యాశ అపూర్వ శోభనాద్రి రూపంలో జన్మనెత్తింది.

శోభనాద్రి కాస్త తొందర మనిషి. తండ్రి మంచానపడి ఓపట్టాన వెళ్లకపోతే అవార్లని తొందర పెట్టి తండ్రిపడే యమయాతన తప్పించాడు. తండ్రిని సుఖపెట్టటమే తనవిధిగా తలచాడు. పదకొండో రోజు శోభనాద్రి పేదవాళ్ళకి చేసిన సంతర్పణ చుట్టుపక్కల వంద వూళ్ళల్లో గత వందేళ్ళగా ఎవరూ చేసినట్లు చరిత్రలో దాఖలా కనబడదు.

సంతర్పణకాని సమారాధనకాని శోభనాద్రి యింట్లో పిల్లి సమారాధనా అవార్లదే పెత్తనం.

ఆ ఊరిని ఊరి ప్రజల్ని రక్షిస్తూ బంగారు హస్తముద్రతో, బంగారు కిరీట వేణుగోపాలస్వామి కొలువై యున్నాడు. ఎప్పటికైనా గుడినంతా బంగారు వికారంచేసి భగవంతుడి కైంకర్యంలో తన జీవితాన్ని అంకితం చేస్తానంటాడు శోభనాద్రి.

శోభనాద్రిగారు ఆ పనిచేస్తే దేశం సుభిక్షమవుతుందనీ, రామ రాజ్యంలోలాగా ప్రజలు సుఖపడతారనీ అంటాడు అచార్లు,

శోభనాద్రి సుఖం ఆచార్లకి తెలుసు. అలాగే శోభనాద్రి దుఃఖమూ తెలుసు. కాని శోభనాద్రికి ఆచార్ల సుఖం మాత్రమే తెలుసు, దుఃఖం గురించి తెలియదు. తెలుసుకోవాలనీ ప్రయత్నించడు.

శోభనాద్రి దక్షిణాన వున్న పొలాల కొలతలకి వెళ్ళాడు, వెంట పాతికమంది పాలేళ్ళు, ఆచార్ల సంగతిసరే, తర్కశాస్త్రం ప్రకారం శోభనాద్రి ఎక్కడవుంటే ఆచార్లక్కడ వుంటాడు.

'పూర్వం ఒక్కో దిక్కుకు ఒక్కో దేవత అధికారిట, శోభనాద్రిగారు నాలుగు దిక్కులకూ అధికారే' అన్నాడు, ఆచార్లు - పాతికమంది పాలేళ్ళు హర్షధ్వానాలు చేశారు ఎందుకుచేస్తున్నదీ తెలియకుండానే. ఆ గుంపులో లేక మందలో నాలుగయిదేళ్ల క్రితం వరకూ, నాలుగయిదు రోజుల క్రితం వరకూ కూడా పాతికా పరకా ఎకరాలు కలిగిన వాళ్ళే - ఇప్పటికీ రెండు మూడెకరాలున్న సన్నకారు రైతులూ వున్నారు, కాని వాళ్ళందరూ శోభనాద్రికి పాలేళ్ళు,

'నేను తప్ప పూళ్లో అందరూ పాలేళ్ళే శోభనాద్రిగారికి' అన్నాడుఆచార్లు.-ఒకోమనిషి ఒక్కొక్కరి సంతోషాన్ని కోరి మాట్లాడుతుంటాడు, ఆ మనిషికి సంతోషంకలిగించాలన్న ప్రయత్నంలో మరెవరికైనా బాధ కలుగుతుందేమోనన్న విషయం మాత్రం ఆలోచించడు, అన్నిదిక్కులూ ఆక్రమించిన శోభనాద్రి దేవత అందరికంటె గొప్పవాడంటే. పూర్వం ఆదిక్కులకు అధిపతులయినవాళ్ళు కడుపులో దేవినా పైకి నవ్వుతాడు, శోభనాద్రికిమాత్రం నూరు యజ్ఞాలు చేసిన దర్పంవచ్చి దరహాసమే మీసమవుతుంది.

'నే[illegible]ంతే' ఊళ్లో [illegible]రికదా. శోభనా[illegible]

కా[illegible]

ఆ[illegible] శోభనా[illegible]కతాను జాగ్ర[illegible]కుండా ఆ[illegible]స్తున్నా దని తె[illegible]కాస్త దిగు[illegible]

'అ[illegible]ంచడం మొనలె[illegible]గుండె గతు[illegible]స్వామి గుడికి[illegible]ర్మకర్త. ఆచా[illegible]మహా శివుడు[illegible]ది శ్రీ మహా[illegible]శోభనాద్రి[illegible]రెండు వేలయ[illegible]రెండు వేలూ[illegible]రెండ్నె ల్లయి[illegible]తెలియ నిదా[illegible]ంచడం ఒక స[illegible]ప్పను మింగి[illegible]తానే వృట్టి[illegible]దని- కాని,[illegible]ఆలా వుంటు[illegible]

అ[illegible]

శో[illegible]

'అ[illegible]గురించి చెప్పనేలే దేవిటయ్యా. కబుర్లు పెట్టి బొల్లిం చేవావు'

శోభనాద్రి పిడికిలి సడలింది.

ఆచార్లకి ఊపిరి సలిపింది.

'ఆ గరనాతే ముంది-న్యాయం నా పక్షాన వుంది. మా అమ్మగారికి పసుపు కుంకుమలకి రాసిచ్చిన నాలుగెకరాలూ, అనుభవించడానికి ఆ ముసిల్దానికి ఎవ్వరిచ్చారూ అధికారం అడేవన్నా ఆవిడ బాబు సొమ్మా. అమాటకొస్తే ఆవిడ బాబు సొమ్మే ననుకోండి, అసలా సొమ్ము ఎర చూపించేగా మా తాతగారిని యిల్లరికం తెచ్చుకుంది అయితే మాత్రం - అని మా అమ్మగారి పసుపు కుంకుమలకు రాసిచ్చింది మా అమ్మగారు పసుపు కుంకుమలు పెట్టుకోవల్సిన అవసరం లేకపోతేనేమాత్రం - ఆస్తి మా అమ్మగారిది కాదూ చెట్టంత కొడుకు అమ్మవారు పూని పోయాను మనోవర్తి కావాలంటుందా అంటే మనోవర్తికేం లోపం. కొంపంతా వెతికితే ఏబోలోబావ్చో దొరక్కపోతుందా? అసలు మనోవర్తి అంటే ఏమిటయ్యా ఎవరికీ లోబడకుండా మనసు ననుసరించి వర్తించడంఅన్నమాట.ఆ వృత్తిచేసుకుంటే మనోవర్తికేం కొదవ - ఎముకలకి వేళ్ళాడుతున్న చర్మం మధ్య మాంసం ముక్కలేమి లేకపోవడం చూస్తే, ఏ శోభనాద్రిగారి చేతికి ఎముక అడ్డమొస్తుంది, ఉన్న ఒక్క కన్ను పువ్వు కాసిపోయిన ముసిల్దాన్నిచూస్తే ఏ శోభనాద్రిగారి గుండె కరగదు?

అంచాత—

గిపెట్టినానరే మా అమ్మగారి పసుపు కుంకుమలకి, రాసి యిచ్చిన పవిత్రమయిన మట్టిని పరాయివాళ్ళని ముట్టుకోనిస్తానా- తనగడ్డ నెవరో గడ్డపలుగు దించి తననోట గడ్డి కొడుతున్నారన్న దిగులుతో కాదూ- బంగారంలాంటి మా అమ్మగారి మనసు శకలవికలై పూరకంట తిరుగుతోంది,

ఏమైతేనేం—

న్యాయం నా పక్షాన ఉంది. ధర్మం నాతో ఉంది దేవుడు నా మనసులో ఉన్నాడు. తీర్పు నా పక్ష మయ్యింది.

'అంతే-ఆచార్లూ అంతే. న్యాయం నాలుగ్గాళ్ళమీదా వుంటే తుల సరిగ్గానే మొగ్గు చూపుతుంది.'

మందలో మళ్ళా హర్షధ్వనులు.

మర్రిచెట్టున వుంటాయనుకున్న దెయ్యాలు ఊళ్ళోకి వచ్చిన జాడకనబడదు. కాని వూళ్ళోని మనుషులందరికీ ఉత్తర దిక్కునే ఎక్కువ పనిపడేది - మర్రిచెట్టు నీడన సారాబట్టీలు పెట్టుకునేవాళ్ళు, సాధన చేసేవాళ్లు, ప్రయోగాలు చేసేవాళ్లూ రకరకాలుగా ఉంటారు.

మర్రిచెట్టువీళ్ళపాలిటి కల్పతరువు,వాళ్ళని కోసారి మర్రిచెట్టు దగ్గర కోళ్లూ, యాటలు ఎగిరి పోతుంటాయి కొబ్బరికాయలకి లెక్కేలేదు గట్టిగావున్న నేలమీద కొబ్బరికాయలు ఎగరేసి పగలగొట్టే పందాలుకూడా జరుగుతుంటాయి. శివారులో వున్న గంగానమ్మ శోభనాద్రిగారి అయిదేళ్ల పాపకి కలలోకనబడి నరబలి కోరడంకూడా కద్దు.

ఇలా చెబుతూపోతే మర్రిచెట్టు దగ్గరే ఆగిపోవలసి వస్తుందేమో - ఒక్క ముక్క చెప్పేసి మరి ముందుకు సాగుతాను. సురాసురులు ఒకచోట చేరి ఐకమత్యంతో కృషి చేసింది ఒకే ఒకసారి - ఫలితంగా వచ్చిన అమృతమే - మర్రి నీడన దొరుకుతుంది. మరి ఊరూ వాడా అక్కడే కేంద్రమైందంటే ఆశ్చర్య మేముంటుంది.

శోభనాద్రిగారు చాలా కాలం క్రితం ప్రయత్నించారు తన గ్రామంలో వాళ్ళు కల్లూ సారా ముట్టుకోకుండా చెయ్యాలని. ఊళ్ళో సన్న సన్నగా సారావ్యాపారం సాగించే నలుగురిని తిన్నగా జైలుకి పంపించాడు. అయినా ఏమూలో ఎక్కడో బట్టీ వెలుగుతూనే వుండేది రావణాసురుడి కాష్టం లాగా-

పాలేళ్ళందరూ ఎప్పుడో ఒకప్పుడు పుచ్చుకుని గుట్టు చప్పుడు కాకుండా పడుండే వాళ్ళు-పరిస్థితి వశం తప్పుతోందని శోభనాద్రి గ్రహించాడు. చుక్క లేకపోతే ఒక్కడూ తన మాట వినడని గ్రహించాడు. అందుకని-

పాలేళ్ళను పది మందిని ఆ పనిమీదే పెట్టాడు. కల్తీ లేకుండా, శాస్త్రోక్తంగా కాపుంటా పుండేటట్టుగా వ్యాపారం నడిపిస్తున్నాడు. తన కళ్ళు కప్పి మరెవరైనా కుటీర పరిశ్రమ పెట్టాలని చూస్తే పిలిచి తన పర్మిట్ చూపించేవాడు. సారా శాస్త్రీయ పద్ధతిలో తయారు చెయ్యడానికి గవర్నమెంటిచ్చిన 'పర్మిషన్' అనేవాడు. మరోచోట సారా తాగితే జబ్బు చేస్తుందనేవాడు. ఇక్కడ చేసిందయితే ఏ పని చేయుకోవాలికయినా శక్తిని యిస్తుం దనేవాడు. గుళ్ళో జరిగే ఉత్సవాలకి హరికథలు పెట్టించి హరిదాసులతో చెప్పించేవాడు.

"సశాస్త్రీయ సారా సంఘ సంప్రదాయాలూ ప్రయోగాలూను."

ఆచార్లు బట్టనాక బట్టు, నేతాగనంటాడు. పేరు చెబితే బావురుమంటాడు దోష్షంటాడు

అలాటిని పరమ శివుడిలాటి ఆచార్ల మనసు మార్చటానికి ఏమంత్రదేశం కోవడం పనిచేసిందో, ఆ నాడు గుక్కెడంటే గుక్కెడు పుక్కిలించి వుమ్మేసినట్లుగా పుచ్చుకున్నాడు. మరి గ్సరం నిలవలేదు.

ఆచార్లు భార్య గుడ్డిలో మెల్లగా చక్కని చుక్క. ఆపూరంతటికీ తాటకిలాగా, హిడింబిలాగా వుండనిదెవరంటే ఆచార్ల భార్యే.

ఆచార్లు భార్యకి, శోభనాద్రి వంశాంకురమైన అయిదేళ్ల పాపంటే వల్లమాలిన ప్రేమ. అ పాపను చూడందే ఒక్క క్షణం వుండలేదు. తనే నీళ్ళు పొయ్యాలి, బువ్వ తినిపించాలి - కథలు చెప్పాలి, జోకొట్టాలి, నిద్రపుచ్చాలి. ఈ పన్న అలసటలో పొద్దు పోయిందని బడలికంగా ఒక్కోసారి అక్కడే పడుకునేది. పాపను తన యింటికి తీసుకొచ్చి ఉసిరికాయలూ, బరాణీలు పెట్టేదికాని గొప్పింటి పిల్లాయె - పాలరాతిమీద జారిపడే కాళ్ళు గరుకు నేలమీద గీసుకుపోపూ - ఆచార్లు గుడిసెలో ఒక్కక్షణం నిలవగలదా పాప.

అందుకనే ఆచార్లు భార్య ఎప్పుడూ పాప దగ్గరే అక్కడే వుండేది.

'తల్లిలేనిపిల్ల మీ-ఆవిడే లేకపోతేనా పాట్లు ఆ వేణు గోపాలస్వామికే తెలిసేవోయ్ ఆచార్లూ' అంటూంటాడు శోభనాద్రి,

'చెప్పలేం లెండి. ఋణాను బంధం ఏజన్మదో'. అని నీళ్ళు నములుతాడు ఆచార్లు. ఆచార్లు యింట్లోకూడా ఏ భర్తా ఏ భార్యకూ చెయ్యని చాకిరీచేసేవాడు - ఆచార్ల భార్యకి భర్తంటే దైవం - అలాటిది ఒక్కడంటే ఒక్కనాడు ఒక్క గుక్కెడంటే ఒక్క గుక్కెడు పుచ్చుకు వచ్చేసరికి కథ అడ్డం తిరిగింది -

'ఛస్తే యీ యింట్లో వుండను, నాబతుకు తాగుబోతువాడితో అల్లరిపాలు చేసుకోలేను_'

'మరి తాగనే, ఒట్టు'

'ఏమో, అలగా జనంతో స్నేహం. ఏ నిమిషంలోనైనా ప్రమాదమే-నేను శోభనాద్రి గారింటికే పోతాను. శోభనాద్రి గారి పాపేనాకు సర్వస్వమూ - మనసులూ, మమతలూ వున్నచోట కన్నీళ్ళయినా కమ్మగానే వుంటాయి.'

ఆచార్లు వొద్దన్నాడు. బతిమాలాడు,కాళ్లా వేళ్ళా పడ్డాడు, లాభంలేకపోయింది, ఆచార్లు భార్య మాట్లాడే రెండు మాటలకే ఒకసారి శోభనాద్రి పేరు వస్తోంది.

ఆచార్లకి చిర్రెత్తింది -

'ఫో - బాబును చంపినట్టే నీకూ మంచు పెట్టి చంపుతాడు'అంటూ పెడసంచెనకుముకు కట్టి వీధిలోకి తోసేసి తలుపు వేసుకున్నాడు.

ఆచార్లభార్య దుమ్ములోపడి నిర్ఘాంతపడిచూసి నరాసరి శోభనాద్రి యింటికివెళ్ళిపోయింది.

ఆచార్లకి మత్తు దిగికళ్లు తెరిచేసరికి గుమ్మంలో శోభనాద్రి పొన్నుకర్ర పట్టుకు నుంచున్నాడు.

'మీరా! కబురంపితే మీ ముందు వాలేవాణ్నిగా.'

'ఇప్పుడుమాత్రం ఎగిరిపోగలవా యేమిటి పక్షి[illegible] - ఉత్తరం పొలాలు చూస్తామని తోలిగవాని వచ్చాను.'

'ఉత్తరం నిన్నూ నేను రానని మీకు తెలుసుగా.'

'రాజయ్యా [illegible] వెళ్ళటానికి అంత భయపడితే ఎలా - రేపు ఒక్కసారే అర్చన కాపరం చెయ్యాలిబురి.'

ఆచార్లు మరి మాట సాగనవుకున్నాడు.

ఉత్తరీయం ముఖాన వేసుకొని బయలేరాడు.

"ఆచార్లూ నీకతప్పినా మాట తప్పనన్నావు కదూ-"

ఆచార్లు కంగారు పడ్డాడు అనుకోని యీ మాటకు 'మాటతప్పటం జరిగింది-మరి పీక తప్పించమంటావా-'

ఆచార్లు సమాధానం చెప్పేలోగా, మర్రిచెట్టు దగ్గరయ్యింది.

సూర్యుడు అస్తమించబోతూ తన ప్రతాపాన్ని ఒక్కసారి చూపించాడు.

సంధ్యాదేవి పాడుతున్న భయంకర రాగానికి మర్రిచెట్టు దగర వచ్చే వింత ధ్వనులు శ్రుతి కల్పుతున్నాయి. పొలం నించి తిరిగివస్తున్న పశువులగిట్టల్లోంచి లేచిన దుమ్ము తాటాకు మంటలా సాగుతోంది-

జేగురు కిరణాలు శ్మశానానికి అటువైపున చెరువుకోవడి పాకుతూ గట్టెక్కడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఆచార్లు ఆఖరి ప్రయత్నం చేయటానికి గొంతు సవరించుకున్నాడు.

మర్రిచెట్టు ఊడలలో కదిలే పూతలావున్న శవంలాటి ముసల్ది గావుకేక వేసింది.

'ఛస్తావురా, నన్ను రొస్టుపెట్టినందుకు పురుగుపడి ఛస్తావు'.

'చావకపోతే నేనే చంపుతాను'

ఆ కేకకు మర్రిచెట్టుమీదవున్న పక్షులు రొదచేస్తూ ఎగిరిపోయాయి.

ఆ కేక మర్రి దగ్గరున్న పాతికమందీ విన్నారు, 'విన్నావా ఆచార్లూ-ఛస్తావుటనువ్వు' ఆచార్లు ఒకసారి వూరివైపు పరిగెత్తటం మొదలెట్టాడు.

శోభనాద్రి మర్రిచెట్టు దగర మత్తులో పడున్నవాళ్ళక్కూడా వినబడేట్టు కేకపెట్టాడు.

'ఆచారీ, నీప్రాణాని కేం భయం లేదు. నేనుండగా నిన్నెవరూ చంపలేరు. రా- పారి పోవద్దు.'

మర్రిదగ్గరున్న పాతికమందీ పాతిక రకాలుగా గొణుక్కున్నారు.

భయంకరంగా ముగిసిన సంజ భయంకరమైన తొలి ప్రొద్దులోకి ప్రయాణం చేసింది,

మర్రిచెట్టుదగ్గర కొన్నివేల కాకులుగోలగా అరుస్తున్నాయి. ఊరివారందరినిద్రా తూరుపు కొండెక్కింది,

ఒక్కకాకి చచ్చినా చుట్టుపట్ల వున్న మిగతా కాకులన్నీ గోలగోలగా అరుస్తాయి.

శోభనాద్రి పాలేళ్ళు కొందరు పరుగున వచ్చారు మర్రిదగ్గరకు.

మనుషుల అలికిడికి కాకిగోల మరింత ఎక్కువైంది.

చచ్చింది కాకి కాదు — ఆచారి. నెత్తురు కక్కుకుని, మర్రిచెట్టు మొదట్లోపడివున్నాడు. ముసిల్ది చెట్టుమూల నక్కి వుంది.

పాలేళ్ల యీ వార్త శోభనాద్రికి చేరవేశాడు. 'అయ్యో పాపం బలయిపోయాడా. మా నాన్నగారిని పొట్టన పెట్టుకున్నట్టే అచారినీ కొట్టుకుపోయిందా - భయపడవద్దయ్యా అని చెప్పాను. విన్నాడు కాదు. బెదిరిపోయాడు ఆ కేకకి.'

శోభనాద్రి ఊళ్ళోవాళ్ళందరి ముందూ ఆచారి భార్యను ఓదార్చాడు.

'మీ అత్తగారి పసుపు కుంకుమలకు యిచ్చిన పొలం నే చూసిపెడతాలే— మా పంచనే పడుండు - మర్రిచెట్టుకు కాయ బరువా!'

కాంగ్రెస్ రాజ్యం

(3 వ పేజీ తరువాయి)

లను మరింత ప్రోత్సహించే చర్యలను అవలంబించుతోంది.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో - అసలు నాల్గో పంచవర్ష ప్రణాళిక అంటూ ఒకటి ఉంటే పక్షంలో-3 లక్షల 64 వేల ఇండ్లు, బహుశా నిర్మింపబడవచ్చు. నాల్గవ పంచవర్ష ప్రణాళిక ముగిసేసరికి మురికి పేటలలో నివసించే వారి సంఖ్య 17 కోట్లు ఉంటాయి.

తమ్ముడా

శ్రీ సుంకర

ఎంతకాలం బాయె కాంగ్రెసు యేలమొదలిడె అన్నయా – మననేల మొదలిడి అన్నయా
ఇరువదేడులనుండి దేశము నేలుచుండెను తమ్ముడా – మననేలు చుండెర తమ్ముడా
ఏమిమేలొనగూర్చె ప్రజకిది ఇంతవరకో రన్నయా – అది యింతవరకో రన్నయా
పెద్దలను తెగపెంచి పేదల పీకనులిమెర తమ్ముడా – మనపీక నులిమెర తమ్ముడా
ఎన్నిడిగ్రీలున్న నౌకరి యివ్వరెందుకు అన్నయా – మనకివ్వరెందుల కన్నయా
అన్నిడిగ్రీల్ బంధుప్రీతికి అర్పితమురా తమ్ముడా – కృష్ణార్పితమురా తమ్ముడా
వంచకులు చేతులనుచాచుట ప్రబలిపోయిన దన్నయా – యీ పాపమేమిటి రన్నయా
కంచచేనును మేయసాగెను కాపులేమర తమ్ముడా – కాపాడుకెట్లుర తమ్ముడా
శాంతిసత్య మహింసయను సిద్ధాంతమేమిటి రన్నయా – రాద్ధాంతమేమిటి రన్నయా
మాటలకు పేదరికమిట యేమాత్ర ముండదు తమ్ముడా – ఏ మాత్రముండదు తమ్ముడా
గాంధిజీ సిద్ధాంత సారము కాదుకాదిది అన్నయా – ఇది కానేకాదుర అన్నయా
చెట్టుపేరున కాయలమ్ముట చేతకాదుర తమ్ముడా – మనచేతకాదుర తమ్ముడా
ఎద్దు మారుకు ప్రభువులనుగో ఏగుదెంచిరి అన్నయా – ఇపుడేమిచేయా లన్నయా
ఇరువదేడుల ముసలిఎద్దది అర్రుకదుగర తమ్ముడా – దానర్రు కదుగర తమ్ముడా
తారసిలి కాంగ్రెసు ఎద్దును తరుమువారెవ రన్నయా – పదతరుము వారెవ రన్నయా
దానిదాటికి కమ్యూనిస్టులే తాళగలరుర తమ్ముడా – పదతరుమ గలరుర తమ్ముడా
దేశభక్తులే కాని వారలు చీలిపోయా రన్నయా – చెదరిపోయా రన్నయా
చెదరిపోయిన అన్నదమ్ముల కుదరగొట్టర తమ్ముడా – గదిమి నిలుపర తమ్ముడా
చీలిచీలి స్వతంత్రపార్టీ చెంతజేరిరి అన్నయా – యీ వింత ఏమిటీ అన్నయా
వింతగాదా గర్భశతృపు చెంతచేరుట తమ్ముడా – దుశ్చింతగాదా తమ్ముడా
యింతకిప్పుడు చేయవలసిన దేమొతెల్పర అన్నయా – అదియేమొ తెల్పర అన్నయా
ఐక్యమౌదామనెడి వారల నాదరించర తమ్ముడా – వారంద నిలుపర తమ్ముడా

సాహితీస్రవంతి

ఒలెస్యా

సీరియల్

మూలం: అలెగ్జాండర్ కుప్రిన్

అనువాదం: పిల్లలమర్రి వేదవతి

[గత సంచిక తరువాయి]

మొదటినించీ యేంజరిగిందీ, చూసిందీ సిన్నదీ వివరంగా చెప్పమన్నాను. తలా తోకా లేకుండా మాటకూ మాటకూ పొత్తులేకుండా మాటలు మధ్య మధ్య మింగుతూ చెప్పాడు. అర్థంగాక వేసిన ప్రశ్నలే వేయాల్సివచ్చింది. మరీ దగ్గరగా అడిగితే అవిసిపోయినాడు. వాడు చెప్పినదానివల్ల నాకు కొద్దిగా అర్థమైంది. తరవాతెప్పుడో రెండునెలల తరవాత, యెక్కడో ఒక అడమనిషి కనబడి (అది ఆ అడవి కాపలావాని భార్య. అది గూడా ఆనాడు చర్చికి వెళ్ళింది) అంతా వివరంగా చెప్పింది.

నా అనుమానం నిజమైంది. ఒలెస్యా చర్చికివెళ్ళరాదన్న భయాన్నినిగ్రహించుకుని చర్చికి వెళ్ళింది. ఆమెచేరేటప్పటికి ప్రార్థన సగమైంది. హాలులో అందరి వెనుకగా ఒక పక్కగా నిలబడింది. కొంచెంసేపటికే ఆమెనందరూ గమనించారు. ప్రార్థన జరుగుతూనే వున్నది. ఆడవాళ్లు తమలో తాము గుసగుసలాడుతూనే వున్నారు. వెనక్కు తిరిగి ఒలెస్యావంక చూస్తూనేవున్నారు.

ఏమైనా ఒలెస్యా ధైర్యం చిక్కబట్టుకుని చివరివరకు వుండగలిగింది. ఆ చెప్పే బోధ ఆమె కర్థంగాలేకపోతే, ఆహంభావంతో యింతేనాయీపుస్తకంలోవున్నదీలనుకున్నదో తెలియదు. చివరికామె చర్చిబయట కొచ్చేప్పటికి ఓపది పన్నెండుమంది స్త్రీలామెను చుట్టుముట్టారు. మొదట్లో ఒలెస్యాకు దూరదూరంగా నడుస్తూ క్రమంగా దగ్గిరగా వచ్చారు ఒలెస్యా చురుగ్గా చూడసాగింది. అక్కడినుంచి వెక్కిరింతలు, వేళాకోళాలు, తిరస్కారంతో కూడిన మాటలు అన్నారు. అంతకంతకు శృతిమించి చెవులు చిల్లులుపడి వుద్రేకం కలిగే మాటలన్నారు. అయినా ఒలెస్యా వారి నందరినీ తప్పించుకు పోవాలని చాలాప్రయత్నించింది. ఆ స్త్రీలే మాటి మాటికి అడ్డగించి మధ్యకు తోశారు. "దాని మోహాన వాతలు బెట్టండీ" అని ఓ ముసలిది బొంగురు గొంతుకతో కేక బెట్టింది. (యుక్రేన్‌లో అట్లా వాతలు పెట్టించుకున్న స్త్రీ చాలా అవమానించబడ్డదన్నమాట.) ఆ కేక వినబడటమే మిటి చేతులు మారుతూ తాపుడబ్బా మధ్యకు వచ్చేసింది.

ఒలెస్యా విపరీతమైన భయంచేతనూ ప్రాణభయంచేతనూ, తప్పించుకునే మార్గంలేదే అనే నిరాశచేతనూ తెగించి విరుచుకుపడి, పెనుగులాడి ఒక స్త్రీని విదిలించి కిందబడేసింది. ఓ పన్నెండు మంది స్త్రీలతో దొమ్మీ యుద్ధంలాటిది జరిగింది. స్త్రీల అరుపులు తిట్లు నేలమీదబడిపొర్లిగింతలు జరిగినై. తలకు కట్టుకున్న రుమాలా యెగిరిపోయింది. ప్రాణం కడబట్టి ఒలెస్యాయెలాగో వాళ్ళను విదిలించి తప్పించుకుని రోడ్డు వెంట పరుగెత్తింది. గుడ్డలన్నీ చీలికలు వాలికలైనై. వాటిసుద్దనించి శరీరం కనిపిస్తున్నది. వెనకనించి శాపనార్థాలు వినిపిస్తునై. కొద్దిమందిమాత్రం తన్ను వెన్నంటిరావటం ఒలెస్యా గమనించింది. రాళ్ళు రప్పలు విసిరారు, యాభై అడుగుల దూరం పోయి ఒలెస్యా వెనక్కు తిరిగింది. పాలిపోయి గాయాలై నెత్తురు కారుతున్న మొహంతో, అతి మూర్ఖులైన గుంపువంక చూసి దాగా వినబడేటు పెద్దగా అరుస్తూ అన్నది.

"మీ పని బట్టకపోతే చూడండి మీకు తగిన శాస్తి చెయ్యకపోతే చూడండి."

కోపంకోపం, ద్వేషం, అసహ్యం రగిలి పోగా, కళ్ళ నిప్పులు రాలుస్తూ నిజంగానే శపిస్తున్నదా అన్నంత భీకరాలిపాయని ఆమాటలని విన్నామె పరిదీకరించింది ఆజెదిరింపుకందరూ నిశ్చేరపోయి నిలబడ్డారు. మరోక్షణంలో తేరుకుని కొత్త కొత్త తిట్లన్నీ విసిరారు.

ఇవన్నీ తరవాతెప్పుడో విన్నమాటలు. అప్పుడు బెదురుతూ వాడు చెప్పిన మాటలు వినే ఓరిమి లేదు నాకు. యార్మోలా జీనూ అవీ తీసి గుర్రాన్నింకా కట్టేసి వుండకపోవచ్చనుకుంటూ, వినిపించుకోకుండా విసురుగా పోతుంటే, చెప్పేవాడు నిర్ఘాంతపోయి నిలబడ్డాడు. వాటి నట్లాగేవదిలి దూసుకుంటూ ఆరుబయట కొచ్చేప్పటికి తారాంచిక్ యిటూ అటూ నడుస్తూ కనిపించింది. యార్మోలా చేతిలో పన్నే లాక్కుని గబగబ గుర్రానికి కట్టి యెగిరి దానిని అడ్డపోవనబడి కాగుమోతు విధపల కంటబడకుండా దౌడు తీయించాను.

అతివేగంగా పోతున్న గుర్రం మీద కూచున్న నాకు యించుమించు మతి పోయినట్టే వున్నది. ఎటు పోతున్నాను యెందుకు పోతున్నానన్నది గూడా గుర్తు రాలేదు నాకు. జ్వరం మితిమీరి సంధించినట్టు మనసు పరిపరి విధాల పోయింది. జరగరానిది దిద్దుకోలేనిది, విపరీతమేదో జరిగినట్టున్నది. దానికి గోడు గుర్రపు గిట్టలకనుగుణంగా యేవడో గసుమోతు పాడుతున్న పాట చాలా దూరంనించి గాలివాటానికి సన్నగా వినపడుతున్నది.

"చూడు పల్లెనే నరకమునుండి వల్లని యమపట్టు టర్కీష్ మూర్ఖుల మూక వెడలు [illegible]గా వచ్చె."

అంతదూరాన మాన్యులికా పాక కంటబడే నన్నని కాలిబాట రాగానే గుర్రం దిగి కళ్ళెంబట్టి నడిపించుకుంటూ పోయినా [illegible] త్వరగా [illegible], అదుముకువల్ల [illegible] వళ్ళుచెమ్మెక్కింది. గుర్రం [illegible]స్తున్నది.

అలవసగ్గర గుంజకి గుర్రాన్ని కట్టి పాకవైపు నడిచాను. ఒలెస్యా ఇంట్లో లేదేమో. ముసలిదేమన్నా అంటుందేమోనని మొదట [illegible]. [illegible] ఒలెస్యా మంచం మీద పడుకొనటం [illegible]. మొహం గోడవైపు తిప్పి [illegible]. [illegible] వున్నది. తలుపు చప్పుడువిని యిటు తిరిగి చూడలేదు.

మంచం పక్కగా నేలమీద కూచుని వున్న మాన్యులికా, ప్రయత్నించిలేచి నిలబడి వెళ్ళి పొమ్మన్నట్టు చెయ్యి వూపింది.

"ఇక్కడేం దొరకదు. వెళ్ళు వెళ్ళు. ఇదెక్కడిదరిద్రం వచ్చిందిమాకు."అంటూనే దగ్గరగావచ్చి నిర్వికారంగా నావంక చూసింది. ఆ వెంటనే దానికి కోపమొచ్చింది. "నీ స్నేహంవల్ల నీవు మాకు ఒరగబెట్టిందేమిటో తెలిసిందా యిప్పటికైనా" అన్నది చిరచిరలాడుతూ.

"మామ్మా, ఒకళ్ళనొకళ్ళు తప్పుపట్టేందుకూ సాధించుకునేందుకూ యిదా సమయం. ముందు ఒలెస్యా కెట్లావున్న"దని కొంచెం కఠినంగానే అడిగాను.

"సర్లే. దానికేం చెప్తావిను. దానికి ఒంటిమీద స్పృహలేదు. అట్లా పడివున్నది. నీ దోవనువ్వు పోయి మా మానాన మమ్మల్ని వదిలేసినట్లయితే యింతవరకూ వచ్చేదిగాదు. పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టి మొట్టి పుద్దేగాలు దాని బుర్రలోకి బాగా యెక్కించావు. దానికి మతిపోయింది. మునలిదాన్నైనా యుండి. ముందేం జరగబోతున్నదో యేమౌవద రాబోతున్నదో తెలిసి వుండీ దద్దమ్మల్లే చూస్తూ వూరుకున్నాను. బుద్ధి మందగించింది. నువ్వీ గుడిసెలో కరుగు బెటినరోజే నీ మూలకంగా ఏం జరగబోయేదీ నాకు తెలిసివుండాలి. కాని తగినంత జాగర్త తీసుకోలేదు. ఏమంటావు చర్చికి వెళ్ళాలని పురెక్కించింది నువ్వేనా కాదా?" నామీద ద్వేషంచేత మొహం జేవురించి కంఠస్వరం హెచ్చించింది. "సోమరిపోతులాగా రోజూ యిటుకేసి వచ్చింది నీవు కావా? అబద్ధమంటావా. నక్క మోహం నువ్వూను. సిగ్గులేదూ. అతిపల్లని రహస్యంగా కలుసుకుని పిచ్చి వూహలన్నీ కల్గిస్తావా? ధూర్తుడివికావా నువ్వు? మోసకారిని కానని దబాయిస్తావా యిప్పుడు? చర్చికెళ్ళమని యెందుకు బోధించావో చెప్పు."

"నేను వెళ్ళమని చెప్పలేదు మామ్మా నిజం. తనే వెళ్తానన్నది. వెళ్ళింది."

ముసలిది చేతులు నలుపుతుంటూ, నెత్తినోరూ కొట్టుకుంటూ యేడిచింది. "అయ్యో! భగవంతుడా! ఎట్లా చెప్పే. తలకు రుమాలా లేకుండా జాకెట్టంతా పేలికలై మొహమంతా వికృతమైపోగా యింటికి వచ్చింది అక్కడేం జరిగిందో చెప్పదు. ఒకటే నవ్వు. ఒకటే యేడుపు. పిచ్చెత్తిందేమోననుకున్నాను. మంచంమీద బడిపోయి యెంతసేపేడ్చిందో అంతులేదు. వెక్కి వెక్కి యేడ్చి కళ్ళు మూసుకుని పడివుంది. నిద్రబోతున్న దనుకున్నాను. మునలితనిని, మతి పోయింది, ఓనిద్రబోయి లేస్తే అన్నీ మరిచిపోయి సర్దుకుంటుం దనుకున్నాను. చెయ్యి కిందికివేలాడుతుంటే చూసి తిమ్మిరెక్కుతుందేమో మంచంమీ దుంచుదామనిచెయ్యిపట్టుకుంటే సలసలకాగిపోతున్నది. చెక్కలమంట జ్వరమొచ్చింది బిడ్డకి. అంతూ పొంతూ లేకుండా యేదుస్తూ మొత్తుకుంటూ గంటసేపు మాట్లాడుతూనే వున్నది నా తల్లి. ఆపకుండా యేన్నో చెప్పింది. చూడు, చిన్న పిల్లను నీవేం చేశావోచూడు. యేగతికి తెచ్చావోచూడు" మని మరోసారి పట్టలేక యేడ్చింది.

గోధుమరంగు ముఖం వికృతంగా మారింది నోటువిడబడి పెదిమలు వేళ్ళాడగా కనుబొమలు పైకి లేవగా ముఖంమీద ముడుతలు స్పష్టంగా జలజలమని కన్నీటిబొట్లు రాలినై. మోచేతులు బల్లమీద బెట్టి చేతులతో తలపట్టుకుని ముందుకూ వెనక్కూ వూగుతూ "అయ్యో నాతల్లీ, ఈ మునలిదాన్నేమిచేయ దలచుకున్నావు? నాకు దిక్కెవరు?" మళ్లా శోకంపెట్టింది. "ఏమిటా ఏడుపు. కాసేపు నోరుమూసుకోరాదూ. మెలకువ వస్తుందేమోనన్నా తెలియదూ?" విసుక్కున్నాను.

ఏడు పాపిందిగానీ, కన్నీళ్లు టపటపమని బల్లమీదపడుతూనేవున్నై. అట్లాపదినిమిషాలు గడిచింది. నేనుగూడా మునలిదాని పక్కనే మరోకుర్చీలో కూచున్నాను.

నీరసంగా వినబడీవినబడనంతా ఒలెస్యాపిలిచింది. "అమ్మమ్మా యెవరొచ్చారు?"

మాన్యులికా తడబడుతూపోయి మంచం దగ్గర కూలబడి మళ్ళా లబలబ లాడింది.

"అమ్మాయెట్లా వున్నది. ఈ దౌర్భాగ్యురాల్ని చూడు. ఏమన్నా తాగుతావా నాజనరగులబడా?"

"ఊరుకో అమ్మమ్మా! వూరుకోవా? అక్కడున్న దెవరు?" జాలిగానూ బాధతోనూ అడిగింది ఒలెస్యా.

రోగి దగ్గరకెళ్ళేప్పుడు రోగ్యంగావున్న వారికి తనని గురించి రోగియేమనుకుంటాడో అని పీకుతుంది. అందులో నేనామె పరిస్థితికి కొంత కారణం గూడాను. భయపడుతూ మెల్లిగావెళ్లి రహస్యంగా చెప్పాను:

"నేను ఒలెస్యా - వచ్చింది. ఇవాళ్లా పట్నంలోవున్నా. ఇప్పుడే పల్లెనించి గుర్రం మీదివచ్చా.ఎట్లావున్నది నీకు? ఏదీ బాధగా వున్నదా?"

దేనినో పట్టుకోవాలన్నట్టు చెయ్యి గాలిలో కిటూ అటూ తిప్పింది. మొహం మాత్రం దిండులోనించి తీయలేదు. నాకర్థమై, ఆమె చేతిని నా రెండుచేతులతో మృదువుగా పట్టుకున్నా. జ్వరం బాగావున్నది. తెల్లని నాజూకైన చేతిమీద మణికట్టుదగ్గా ఒకటి, మోచేతిపైగా దండమీద ఒకటి బాగా కాలిపొంగివున్న వాతలు కనిపించినై.

"వాన్యా. నన్ను చూడటానికి వచ్చావా?" మాటలు మెల్లిగా తడుముకుంటూ అన్నట్లు వచ్చినై. "మొహమెత్తి మిమ్మల్ని చూడాలని వున్నది. కాని చూడలేను. వాళ్ళు నా మొహమంతాకాల్చి వికృతంచేశారు. మీకు గుర్తున్నదా? ఆ మొహంచూసి చాలా సంతోషించేవారు మీ సంతోషం చూసి నాకెంతో హాయికలిగేది. కానీ ఇప్పుడు. యిప్పుడా మొహంచూస్తే మీకు రోత పుట్టవచ్చు. అందుకని చూడను, మీరు చూడవద్దు."

ఒలెస్యా 'నన్నుక్షమించు' చెవిదగ్గర నోరుబెట్టి రహస్యంగా అన్నాను.

జ్వరంతో కాగుతున్న చేతితో నా చెయ్యి చాలాసేపు గట్టిగా పట్టుకున్నది. వదలలేదు. "ఎందుకట్లా అంటారు. అలామాట్లాడకు. వాన్యా. మీకు అభిమానంగా లేదా అలా అడగటానికి. మీ తప్పేమున్నదిందులో. అంతా నాకై నేనే తెచ్చిపెట్టుకున్నాను. అలా అనకండి.నాకు కష్టంగావుంటుంది. మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు."

"తప్పులేదులే ఒలెస్యా. ముందు నాకో వాగ్దానమివ్వు."

"ఏం కావాలి వాన్యా. ఎందుకివ్వను. మీరేమంటే నేనుకాదన్నాను."

"పట్నంనించి డాక్టర్ని పంపనీ. ఆయన చెప్పినప్రకారం మందు చెయ్యనక్కర్లేదులే నీకిష్టంలేకపోతే నాకోసమైనా ఒప్పుకో ఒలెస్యా." బతిమాలుతూ అడిగాను. "ఓ. వాన్యా ముందుగానే నాకాళ్ళకు బంధాలు వేశావు. నన్ను క్షమించండి. ఏమను కోకండి. మాటతప్పిపోతున్నాను. నిజంగానే జబ్బుపడి చచ్చిపోతున్నా. వైద్యుడి నెవరినీ దగ్గరకు రానీయను. నేను. ఇప్పుడు నాకు ముంచుకొచ్చిందేమీ లేదు. మనసు వికలమైందంతే. ఈ రాత్రితో తగ్గిపోతుంది. పరవా లేదు. అంతగా తగ్గకపోతే అమ్మమ్మ యేదైనా కషాయం కాచిపోస్తుంది. లోయలో మూలికలున్నై గదా. వైద్యులెందుకు? మీరే నాకు నిజంగా నయంచేసే వైద్యులు. ఇందాకటి కంటే యిప్పుడు తగ్గిపోయింది. ఇంకా చెప్పాలంటే మీ రిక్కడికి వచ్చారని తెలిసినప్పుడే తగ్గిపోయింది. ఓ చిన్న కోరిక పీకుతున్నది. ఏంలేదు. మిమ్మల్నొకసారి, ఒక్కసారే చూడాలని, కాని చూడలేను."

అనునయంగా, మృదువుగా తల పట్టి మెత్తినా వైపు తిప్పాను. జ్వర తీవ్రత వల్ల ముఖం జేవురించి వున్నది. నల్లని కళ్లు వింత కాంతితో తళతళ మెరుస్తున్నై. విల్లు లాగా వంపులు తిరిగివున్న పెదవులు బిగించుకున్నది. ఎర్రని పెద్ద వాతలు మొహంమీద, మెడమీద వున్నై. నుదిటిమీద, కళ్ళ కింద నర్మం కమిలిపోయి నీలి రంగులో వున్నది.

"వద్దు వద్దు నావంక చూడకండి. చాలా వికారంగా వున్నాను. దయచేసి చూడవద్దం"టూ తల వంచుకోటానికి ప్రయత్నిస్తూ. అది వీలుగాక తన చేతులతో నా కళ్ళు మూయటానికి ప్రయత్నించింది.

నా హృదయం వక్కలైంది. మనసుకరిగిపోయింది. ఆమె నిస్సహాయంగా పక్కమీద పెట్టుకున్న చేతిని ముద్దు బెట్టుకున్నాను. రెండు చేతులమీద వీలైనన్నిచోట్ల పెట్టుకున్నాను. ఇదివరకెన్నిసార్లట్లా చేయలేదు. అప్పుడు సిగ్గుపడి చేతులు లాగేసుకునేది. ఇప్పుడు మెదలకుండా వూరుకున్నది. చేతిలో నాజూకు మెల్లగా నిమిరింది.

"అంతా విన్నారా వాన్యా?" రహస్యంగా అడిగింది.

విన్నానని తలవూపాను. ఇప్పుడంతా మళ్ళా యేకరవుపెట్టి క్షోభపడుతుందే మోనని భయం వేసింది. మూర్ఖులు, బుద్ధిలేనివారైన ఆస్త్రీలు చేసిన దారుణమైనపని తలపుకివచ్చి రక్తముడికి పోయింది. గుప్పెళ్ళు బిగించి "నేనేమైపోయానప్పుడు యెక్కడున్నాను నేనుంటే ఏం వుండి వుండేవా?" అని అంటుంటే సున్నితంగా మందలించింది.

"ఎందుకలా వుద్రేకపడతారు. ఇప్పుడేం ప్రమాదం జరగలేదు. బాగానేవున్నా. కోపమెందుకు?"

ఇందాకటినుంచీఆపుకుంటున్న కన్నీరాగలేదు. కష్టపుండినై ఒలెస్యాబుజానికి నాతల ఆనించినిశ్శబ్దంగాయేడ్చాను. సుసుపుకి,చిన్నగా వినపడ్డ వెక్కిళ్ళకి ఒలెస్యా కళ్లు తెరిచింది. ఆశ్చర్యంతో అన్నది.

"వాన్యా, యేడుస్తున్నారా? తప్పుగాదా? వను వను ఎందుకు బాధపడతారు మీరు దగ్గర కూచుంటే నాకెంతో సంతోషంగా వున్నది. మనం యేడవనే కూడదు. మీరు వెళ్ళిపోవాలిగదా. ఈ కాసినిరోజులు సంతోషంగా గడుపుదాం. ధైర్యం మొస్తుంది. అప్పుడు మీరు వెళ్ళిపోతుంటే బాధనిపించదు నాకు ఆ లాలింపుమాటలు,మృదువైన చేతలు చాలు నాప్రాణానికి"

తలెత్తిచూశాను. కొంచెం ఆశ్చర్యంతో అడిగాను. "చివరిరోజులు, కాసినిరోజులేమిటి ఒలెస్యా మన మెందుకు విడిపోవాలి?"

ఒలెస్యా కాసేపు కళ్ళుమూసుకుని జవాబివ్వలేదు. "మనం విడిపోవాలి వాన్యా, తప్పదు." స్థిరంగా చెప్పింది. "నాకు కాస్త వళ్ళుబాగైనాక మేమిక్కడి నించి వెళ్ళిపోవాలి. ఇక్కడుండరాదు."

ఇంకో-అపచేమైనా జరుగుతుందా అని భయపడి అడిగాను.

"ఏం? ఎందుకుండరాదు? ఏదన్నా భయమా?"

"భయమేం లేదు. భయమెందుకు? పల్లెలోని జనాన్ని తప్పుపని చేయమని ప్రోత్సహించటమెందుకు? అప్పుడు పెర్రిబ్రోద్‌లో వాళ్ళ మధ్యవున్నప్పుడు నాకు బాగా కోప మొచ్చింది. బట్ట చిరిగిపోవటంవల్ల సిగ్గుగూడా వేసింది. మిమ్మల్నేంచేస్తానో చూడమని బెదిరించాను. ఇప్పుడెవరికేదన్నా అపకారమైతే మేమే చేశామని నిందిస్తారువాళ్ళు. పశువులు చచ్చిపోయినా, యిళ్ళంటుకున్నా మేమే అట్లాచేశామంటారు. నే చెప్పేది నిజంకాదా అమ్మమ్మా." అని కంఠస్వరం కాస్త హెచ్చించింది.

"ఏమంటున్నావు తల్లీ, యేమనుకుంటున్నావమ్మా?" దగ్గరకొచ్చి తన చెవు చేతితో పట్టుకుని మాన్యులి అడిగింది. "నాకు సరిగా వినబడలేదు"

"పెర్రిబ్రోద్‌లో యేదన్నా అపకారమైతే మన మీదే నెపం వేస్తారుగదా అంటున్నా."

"ఎందుకేడుస్తావు ఒలెస్యా- పేదవాళ్ళమీద యే నిందలైనా వేస్తారు. నిశ్చింతగా బతకనివ్వరుగదా. ఏదోఒకఅపవాదంతలవెంతారు బుద్ధిలేనివాడివిదుగారూ వాళ్ళు తప్పకుండాగారు ఇట్లాటి కారణమయ్యేదగా ప్రాణోముంచి తరిమేసిందీ? ఏదో చిన్న విషయం జరిగి దానిమీద కోపమొచ్చి నిన్నేం చేస్తానో చూడటం, ఆ తరువాత దాని పిల్ల చావటం జరిగింది. భగవంతుడికి తెలియాలి దాని పిల్ల చావుకూ నాకూ యేమీ సంబంధంలేదని. ఇంచుమించు నన్ను చంపినంతపని చేశారుగా వాళ్ళు బందుకు. పారిపోతుంటే వెనక రాళ్ళు విసిరారు నామీద పడేటట్టు. నీవప్పుడు చిన్న పిల్లవు. నిన్ను నాముందు దాచుకుని. చంపుకుంటే చంపుకోనీ. నోరులేని పసిబిడ్డ ఏం చేసిందని యేడుస్తూ పరుగెత్తుకొచ్చా. ఒకొక్కళ్ళకిరానీ మొకరు దొరుకుతట్టి ఆరితేసినా పాపం లేదుగదా, ఆకిలి మృగాలల్లే ప్రవర్తించారు. దయాదాక్షిణ్యా లెరుగరురా అంత."

"అవన్నీ ఒదిలెయ్ ఒలెస్యా. ఇప్పుడు పటపడియుంగా యెక్కడికీ పోగలరు. చుట్టాలూ పక్కాలూ లేరే తల దాచుకునేందుకు. కొత్తచోటుకెళ్ళి స్థిరపడాలంటే డబ్బు అవసరం గదా?" అన్నాను.

"ఎట్లాగో నెట్టుకొస్తాలెండి. అమ్మమ్మ ఎక్కడన్నా దాని ఉండకపోతుందా. అది తప్పె త్తేంది," ఒలెస్యా నిర్లక్ష్యంగా జవాబిచ్చింది.

"దానినా నువ్వు నిధిలాగా చెపుతున్నావు. ఏదో ముసలిదాన్ని గనక డబ్బుమీద కాపీనం బోక ఓ కాసీ కన్ను దాచా"నంటూ ముసలిది దూరంగా జరిగింది.

"నానంగతేమిటి ఒలెస్యా నీకు నానంగలే బట్టలేవల్లే వున్నది. నీది రాతిగుండె" నిందా పూర్వకంగానూ చిరుకోపంతోనూ నిష్ఠూర మాడాను.

మాన్యులికా యెదుట వున్నదనే బిడియం లేకుండా లేచి కూచుని ఒలెస్యా తన చేతులతో నా తలపట్టుకుని నుదురుమీద చెంపల మీద చాలాసార్లు ముద్దుబెట్టుకున్నది.

"అన్నిటికన్నా యెప్పుడూ మిమ్మల్ని గురించే ఆలోచిస్తూ వుంటాను వాన్యా. మనం కలిసి వుండాలని మన విధిలో లేదంటే మీకు తెలియకనా. మీరు జోస్యమడిగినప్పుడేం చెప్పానో గుర్తుందా. అంతా నే చెప్పినట్లే జరిగిందా లేదా? అంటే మన కర్మలో మనం సుఖశాంతం గడపాలని లేదుగదా. నా రాతను గురించి తప్పితే మరి దేనికైనా వెరుస్తానని మీ వుద్దేశమా?"

"నువ్వు కర్మ అనీ, విధి అనీ నా రాత అనీ అన్నావంటే నాకు చెడ్డకోపమొస్తుంది నే నటువంటివేవీ నమ్మను, నమ్మబోను." వుద్రేకంతో అన్నాను.

"అలా అయితే మనమీ విషయమే చర్చించవద్దు వాన్యా. వేరే విషయాలు మాట్లాడుకుందాం. నా ఆలోచనెప్పుడూ మీ [illegible]భాన్ని గురించే నేచెప్పేవాటిల్లో మీకు నమ్మకమూ భయమూ లేకపోతేనేం నాకున్నది," కొంతంగా నమ్మకంగా చెప్పింది.

ఎవరూ హానిచేయలేని పరిస్థితుల్లో యెవరూ అడ్డురాలేని సుఖంలో ఒలెస్యా వుండగలదని పదిస్తూ యెంతగానో వాదించి ధైర్యం చెప్పాను. అంతా నిష్ఫలమైంది. అంతా విని నా చేతులు ముద్దుపెట్టుకుని.

"ఇప్పుడట్లాగే కనిపిస్తుంది. ముందు ముందేం జరుగుతుందో నాకుతెలుసు. మీకేం తెలుసు? అంతా దుఃఖమే మరేంలేదు." నిశ్చితాభిప్రాయం వెల్లడించింది.

మా అభిప్రాయాలు కలవలేదు. కలవరపడిపోయాను. ఆమె మూఢనమ్మకం, మొండితనం విసుగు గలిగించినై చివరికి అడిగేశాను. "పోనీమీరెప్పుడు వెళ్ళిపోయేదన్నా చెపుతావా అదీలేదా?"

కాసేపాలోచించి చిరునవ్వు నవ్వింది.

"మీకో కథచెప్పనా వాన్యా. ఒక రోజునో తోడేలు అడివి గుండా పరుగెత్తుతుండగా ఓ కుందేలు కంటబడింది. 'నిన్ను మింగేస్తా' నన్నది. తోడేలు. ఒక్కసారి దయచూడు కొంచెమాగు ఇంటి దగ్గర నా పిల్లలు నా కోసం యెదురు చూస్తున్నారు. నాకు బతకాలని వున్నది. తోడేలు వప్పుకోలేదు. కుందేలుమళ్లీ బతిమాలింది. పోనీ మూడురోజులు గడువివ్వు అప్పటికి నాకు ధైర్యంగూడా వస్తుందన్నది. అప్పటికి తోడేలు పనిలేసిందేనాని, కుందేలు మీద కన్ను వేసే వుంచింది. మూడురోజులు గడిచినై. 'ఇప్పుడు సిద్ధంగా వున్నావా. మూడు రోజులైపోయినై, నిన్ను తినేస్తా'నని తోడేలరిచింది. గుండెలు పగిలేటట్టుగా కుందేలన్నది 'అప్పుడే యెందుకు తినలేదు. యెందుకొదిలేశావు నన్ను. అప్పుడే తినేస్తే సరిపోయేది. ఈ మూడు రోజులు నరకం కంటెనూ భయంకరంగా గడిచినై నాకు' అన్నది. ఏమంటావు వాన్యా ఆ మాటలు నిజం కావా?"

జవాబివ్వలేకపోయాను. త్వరలో రానున్న వంటరితనం నన్నుపీకించసాగింది. ఒలెస్యా మంచంమీదే వున్నది. మొహం మీద ఆదరభావం వెల్లివిరిసింది.

"వాన్యా! నాకో సంగతి చెపుతారా? మనం కలిసి తిరిగిన రోజులలో మీరు సంతోషంగా వున్నారా?"

"ఏమిటా ప్రశ్న ఒలెస్యా. ఎట్లా అడగబుద్ధయింది నీకు?"

"ఉండండి మరి. దీన్నెందుకు కలుసుకున్నానా అనిఎప్పుడైనా బాధపడ్డారా? పోనీ అదీగాకపోతే నాతో వుండగానే వేరే స్త్రీ ఎవరైనా తరుచూ మీకు గుర్తువచ్చేదా?"

"లేదు ఎన్నడూ బాధపడలేదు. నీ మొదకేమిటీ, నీ పరోక్షంలో గూడా నా కెవరు గుర్తు రాలేదు. నేను తలచుకోలేదు."

"నామీద ఎప్పుడైనా అసూయకలిగిందా? ఎప్పుడన్నా అసంతృప్తి గలిగిందా? పోనీ ఎప్పుడైనా విసుగుపుట్టిందానా?"

"లేదు ఒలెస్యా. అవేమీ జరగలేదు."

రెండు చేతులూనా బుజాలమీదుంచి. నిశ్చలంగా నా కళ్ళలోకి చూసింది. నిస్వార్థమై నిర్మలమైన ప్రేమ ఆ కళ్ళలో ప్రతిఫలించింది.

నా భవిష్యత్తంతా చదివినట్టు గ్రహించినట్టు చెప్పింది.

"మనం విడిపోయిన కొత్తలో మీరు చాలా వేదన పొందుతారు. జీవితమ్మీద విరక్తిగూడా పుట్టచ్చు. మనసు వికలమైపోతూంది. క్రమేణా నిగ్రహించుకోగలుగుతారు, దిగులంతా వెనకబట్టుతుంది. మరి కొంతకాలానికి నేను జ్ఞాపకానికొచ్చినప్పుడల్లా సంతోషపడతారేగాని విచారపడరు. నన్ను గురించి, నిర్దయగాగాని నిష్ఠూరంగాగాని మాట్లాడరు. అందుకని నామనస్సెంతో హాయిగా వున్నది. సంతోషంగా వున్నా"నంటు పడుకున్నది.

"ఇక మీరు వెళ్ళండి వాన్యా. నాకు నీరసంగానూ ఆయాసంగానూ వున్నది. ఉండండి. అమ్మమ్మ వున్నదనుకోకనన్ను - అమ్మమ్మా నువ్వేమీ అనుకోవుగదూ?"

"ఏమనుకునేందు కేమున్నది. ఏమనుకుంటాను. నా దగ్గర దాచి లాభమేమిటి? మీ యిద్దరి సంగతి నాకెప్పుడో తెలిసిపోయింది. వెళ్ళిపోతున్నాంగా, మధ్యాహ్నంగానే సెలవు దీసుకో అతని దగ్గర." మాన్యులికా నగమ యిష్టంగానే చెప్పింది.

"ఒలెస్యా: నీ పద్ధతిమాస్తే మనమిక ముందెప్పుడూ కలుసుకోమని చెపుతున్నట్టున్న"దన్నాను, భయంగా చూస్తూ.

"ఏమో చెప్పలేను వాన్యా. కలుసుకోకపోవచ్చు. అదీ మనమంచికే, నా విచారమల్లా మనకో పాపన్నా కలగబోవటంలేదే ననే. అట్లా జరగబోతున్నదని తెలిస్తే ఎంత సంతోషించేదాన్నో మీకు తెలియదు."

చిన్నగా నవ్వుతూ చనువుతో అన్నమాటలు నా చెవులకి చెంపకి గూడా వేడి నిట్టూర్పులాగా తోచినై.

"మరింక నిశ్చింతగా వెళ్ళండి. పొద్దు పోతున్నది" ఆదరం నెరపి సాగనంపింది ఒలెస్యా.

మాన్యులికా వాకిలిదాకా వచ్చింది. బయటి కడుగుబెట్టాను. ఆకాశంలో సగభాగం నల్లనిమబ్బులు కమ్ముకున్నై. అక్కడక్కడ గోధుమరంగు వెలుతురు కొద్దిగాకనిపిస్తున్నది. ముసలిది చేయి అడ్డు పెట్టుకుని ఆకాశం వంక చూసి తలపంకించింది.

"తుఫానుగాని, గాలివానగాని వచ్చేట్టున్నది. పెర్రిబ్రోద్‌లో వడగళ్ళ వాన కురవచ్చు. దేవుడే దయచూడాలి."

14

పెర్రిబ్రోద్ చేరుతుండగానే గాలిసుమారం [illegible]వి. దోవంతా దుమ్ము ధూళి, కన్నుకానరాలేదు. చినుకులారంభమైనై. పెద్దవై[illegible].

మాన్యులికా సరిగానే వూహించిందనుకున్నా. గాలీవానా, వడగళ్ళు, వురుములు మెరుపులు పూసవరగొట్టినై. వడగళ్ళు కిటికీ తలుపుల్నివాని వదిలిపెట్టినై. సాయంకాలానికి తగ్గినట్టే తగ్గి,తిరిగి రెట్టింపువేగంతో మళ్ళా వచ్చింది. కిటికీల దాకా పైకెగసు మాత మోగిపోయినై. చెక్కలు గదియలు పడినై. కిటికీ దగ్గరకుపోయి చూశాను. ఉసిరికాయలంత వడగళ్ళు విసిరేసినట్లుపడి ఎగురుతున్నై. దగ్గర్లోవున్న మల్బరీ చెట్టుచూస్తూ. ఒక్క ఆకులేదు. కింద చీకటిలో యార్మోలా మసగ మసగగా కనుపించాడు. తల, బుజాలు పెద్ద కాలరున్న కోటుతో కప్పుకుని వస్తున్నాడు. వంటింటివైపునుంచి గదిలో అడుగు పెట్టి తలుపువేసేలోపలే దభీ దభీ మని వడగళ్ళుపడి తలుపు అద్దంపగిలి ముక్కలు లోపలపడ్డై.

బాగా అలిసిపోయి బట్టలైనా మార్చుకోకుండా మంచంమీద పడివున్నాను. లోపల వేదనవల్ల కన్ను మూతపడలేదు. తెల్లారేవరకట్లాగే వేసార్చిందేదని. నిద్రరాకపోతే లేచి యిటూ అటూ తిరుగుతూ కాలంగడపాల్సి వస్తుందని తలచాను. క్షణం కన్ను మూసినట్టు తోచింది. కాని చాలాసేపైవుండాలి యెందుకనంటే, కళ్ళు తెరచి చూసేప్పటికి యార్మోలా యెదురుగా నుంచుని, ఆదుర్దాతోనూ, భయంతోనూ యెప్పుడులేస్తానా అన్నట్టు చూస్తున్నాడు. సూర్యకిరణాలు కిటికీలోనించి వచ్చిమీద పడుతున్నై.

వాడి గొంతూ, అందులోని తొందరపాటు భయం కలిగించగా యార్మోలా చెప్పాడు.

"దొరా? వేగం లెగవాలి. ఎల్లిపోవాలి మరి తప్పదు దొరా."

విసురుగా కూచుని, కాళ్ళు కిందికి వేలాడేసి ఆశ్చర్యంతో చూశాను "పోయేదా? ఎక్కడికి పోయేది. నీకేమైనా పిచ్చెత్తిందా?" అని కసిరాను.

"పిచ్చేంలేదు నాకు. లేవాలి దొరా. ఏమైందో యిన్నారా బోగట్టా? సుట్టుపట్ల పూర్లన్నీ పంటలన్నీ నాశనమైనై. వానా, వడగల్లూ, వరదా, గాలీ, అబ్బ! దుమ్ముతో నిండిపోనై, వంటంతా నేలపాలే. ఆదంతా ఆదే చేసింది. ఆ మంత్రగత్తే చేసింది. దాన్ని పాతెయ్యా."

నిన్నంతా యెంత భయంకరంగా గడిచిందీ నాకిప్పుడు స్ఫురించింది. ఆ తరవాత, పూరివాళ్ళను ఒలెస్యా బెదిరించటం గూడా గుర్తు వచ్చింది. ఆమె భయం. ఆమె చెప్పిన మాటలు అన్నీ తలపుకొచ్చినై.

యార్మోలా చెప్పుకుపోతూనే వున్నాడు. "ఊరంతా గడబిడగా వున్నది. అంతా పూటాగా తాగివుండారు, బండబూతులు తిట్టుకుంటుండారు. ఆ వరసలో మీ మీదగూడా గుర్రుగావుండాళ్ళకు. దొరా! నామాటిను. నీకీ పూరి వారెట్టాటివారో తెల్దు. మంత్రగత్తె జోలి కాళ్ళు పోయినారండే అక్కతిక్కనక్కగా ఆదే కుదురుతది, దిమ్మ దిరిగి పోవాల దాంతో. కాని మీరు. మీరు నామాటినండి యెందుకు సెప్తున్నానో. లెగిసి తొరగా పారిపోవాలి, లాభం లేదాళ్ళతో"

చూస్తే ఒలెస్యావూహ నిజమైనట్టు గా తోచింది. నే వెంటనే వెళ్ళి రాబోయే ప్రమాదాన్ని తప్పించుకోమని చెప్పి రావాలిపోయి. గబగబా తయారై యిన్ని నీళ్ళు మొహాన కొట్టుకుని బయలుదేరాను. అరగంటలో రోడ్డు మీద గుర్రం దౌడు తీస్తున్నది.

పాక దగ్గర పడ్డకొద్దీ యేమైనారో అన్న భయం ఆతురత యెక్కువైనై. మరో ఆపద చూడబోవటం లేదుగదా అనుకున్నాను.

కాలిబాట వెంటబడి యించుమించు పరుగెత్తినట్టేవెళ్ళి చూడగా, యింటికిటికీ తలుపులు తెరిచివున్నై. వీధితలుపు బార్లగా తీసివున్నది.

గుండెలు వేగంగా కొట్టుకోగా "ఏమైయ్యుంటా" రనుకుంటూ లోపలి కడుగు బెట్టాను.

ఇల్లంతా ఖాళీ. హడావిడిగా వెళ్ళిపోయిన గుర్తులున్నై. అంతా చిందరవందరగా వున్నది. పేలికలు, పగిలిపోయిన ముక్కలు, మూలగా పెట్టివున్న కొయ్యమంచమూనూ.

ఉబికివస్తున్న కన్నీటి నాపుకుంటూ చేసేది లేక వెళ్ళిపోవటానికి వెనుదిరగగా, కావాలని యితరుల కంటబడాలని వేలాడదీసినట్టు స్పష్టంగా ఓ వస్తువు నాకంటబడింది. పాలెస్యాలో దాన్ని మాయపగడాల దండ అంటారు. సున్నితమైన నిర్మలమైన ప్రేమకు తార్కాణంగా, తన జ్ఞాపకార్థం నాకోసమని ఒలెస్యా దాని నక్కడ వదిలి వెళ్ళింది.

(సమాప్తం)

అనైక్యత - అనర్థకం

తెలుసుగదా యిది తెలుసుగదా?
అలుగుసుదా యని తెలుసుగదా?
అనర్థకము గద అనైక్యత ॥తె॥

కార్మిక కర్షక రాజ్యంకోసం
కదు దీక్షగ చూపిన మన రోసం
అరిమూకలపై దువ్విన మీసం
మరువబోకు మెందుకు సంకోచం ॥తె॥

చీల్చి పాలించు చిట్కాల్పట్టి
కాల్చిపేల్చి ప్రజ జైళ్ళను బెట్టి
యిరువదేండ్లుగా వెలగబెట్టిన
పరువుమాలిన కాంగ్రెసుపాలన ॥తె॥

భూసంస్కరణల బూటకమాడి
బంజరు భూముల పథకాల్మాపి
బ్లాకుమార్కెట్టులకు పురికొల్పి
యేకుమేకైన యేలిక సంగతి ॥తె॥

గాంధి ప్రతిమపై కాకులు గ్రద్దలు
ధర్మ చక్రంపు వక్రగతిని గను
ఖద్దరు తానులో కాలసర్ప మదె!
అద్దిర కోట్లకు పడగలెత్తెనని ॥తె॥

బంగారపు బాతుగుడ్డు కథగా
కంగారై క్రామికుల చీల్చకోయ్!
చేతిక్రింద పూతమ్మని భ్రమసి
గోతుబొత్రవ్వకు భ్రాతలమనుచకు ॥తె॥

పనిలేనివాడు పిల్లి తల గొరిగె
తనవారితోనే తగవు తెగబెరిగె
తరుణంలో ధర్మాన్ని మరువకు
విరిగిన మనసుతో వెర్రివి గాకు ॥తె॥

పిల్లి తీర్చెనట పిట్టల పోరు
అల్లటుమాడు దొంగల జోరు
కోట్లు గడించిన కుబేరు లందగ
ఓటుకోన మొస్తుంది రదుగదుగా! ॥తె॥

కోసూరు పున్నయ్యభాగవతార్

లెండోయీ

శ్రీ కొడాలి ఉమామహేశ్వర భాగవతార్

లెండోయీ, రండోయీ, ఆంధ్రవీరులారా
శ్రామిక యోధులారా ॥లెం॥
పంచిస్తమయమిదేనోయ్ పొంచియుండె మనకొరకై
మనశక్తిని చాటుకొనుచు, ఘనవిజయ మ్మొందగలము
ఒకబాటనే ముందుకేగి, యిక వెనుకకు తిరుగరాదు
విశాఖ ఉక్కుకై, తెలుగోరి హక్కుకై
ఎంతకైన సిద్ధపడుచు, అంతుతేల్చవలెను సుమీ ॥లెం॥
అమరవీర ఆత్మాహుతి, చిందినట్టి ఆరుధిరం
కల్లకపట మెరుగనట్టి, విద్యార్థుల వీరత్వం
మరకనే పోవుసుమీ, పోరక మనముండలేము
ఓటొకటీ వేయకుండ. ఓడింతము కాంగ్రెసునిక
మరల మరల జ్ఞప్తియుండు మంచిసరక వేయవలయు
వరమీయని కాంగ్రెసునిక వదలించగ కదలిరండు,
తరుణమిదే త్వరపడుడోయ్ అరుణోదయం కరుణగాంచ ॥లెం॥

"(విశాఖఉక్కు ఆంధ్రులహక్కు" అను రాజకీయ వీధిభాగవతం నుండి)

స్వీకారం

కేసరి ద్వయము

రచయిత: సాహిత్య భూషణ
శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు
వెల: రు. 2
ప్రచురణ: విజ్ఞానస్రవంతి - ఖమ్మం.

* * *

అంతిమ ఘడియ (నాటిక)

రచయిత: శ్రీ కోంపల్లి బాపయ్య
వెల రు. 2-25
ప్రచురణ: కవితానిలయం (పబ్లికేషన్స్)
నూతక్కి, (వయా) పెదవడ్లపూడి
గుంటూరు జిల్లా.



ఉత్తమ చికిత్స
ఏ కారణముల చేతనయినా దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రతించండి.

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F.U. (Ceylon) R.A.M.
సెక్సు స్పెషలిస్టు.
P.W.D. క్వార్టర్సువద్ద, మ్యూజియం రోడ్

సినిమా సాంకేతిక శిక్షణ

సినిమారంగంలో చేరాలని కోరే యువతీ యువకులకు తెలుగులో - నటన, దర్శకత్వం కెమెరా, ఎడిటింగ్ మున్నగు 15 శాఖలలో 6 నెలల శిక్షణ తరగతులు యీ నెలలోనే ప్రారంభమౌతున్నవి. ప్రాక్టికల్ ట్రైనింగ్ హాస్టల్ సదుపాయం గలదు. ఆసక్తిగలవారు వ్యవధిలేనందున వెంటనే ప్రాస్పెక్టస్‌కై 25 పై. స్టాంపుతో 9" × 4" కవరు పంపండి.

డైరెక్టర్
సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఆర్ట్సు కాలేజి
45-ఎ, షేర్మాన్‌గార్డెన్స్ : : మద్రాసు-24

నారసింహలేహ్యం

బంగారు వంటిది. మేహము, నిర్బలత, నిస్సత్తువను హరించి బలమును, రక్త వృద్ధిని కల్గించును. 20 తు. డబ్బీ రు. 4.50,

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి, చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-75, పోస్టేజి రు. 1-30, మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం.
పి సి.వి. అండ్ కో: ఆయుర్వేదసమాజం. పెరిదేపి, నెల్లూరు జిల్లా.

ప్రధాన మంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి

ఇప్పుడే... మీ సహాయం అవసరం!

"మనమందరమూ ఒకేజాతికి చెందినవారము. మనమంతా ఒకే ప్రజ. బీహారు ఉత్తరప్రదేశ్ ఇతర అనావృష్టి ప్రాంతాలలో వచ్చిన అవద యావద్భారత దేశానికే వచ్చిన అవద. మనమంతా కలిసి అనావృష్టి పరిస్థితుల్ని ఎదుర్కోవాలి. కష్టసుఖాలను మనమంతా కలిసి పంచుకోవాలి. ఉజ్జ్వలభవిష్యత్తుకు మనం ఐక్యంగా కృషిచేయాలి"

ఇందిరాగాంధీ ప్రధానమంత్రి

ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి
ధారాళంగా విరాళమివ్వండి
విరాళాలను నగదురూపంలో కానీ, వస్తురూపంలో కానీ
ప్రధానమంత్రి కరువు సహాయకనిధి, క్యాబినెట్
సెక్రటేరియట్, రాష్ట్రపతిభవన్, న్యూఢిల్లీ - 4 కు పంపండి

DA 65/F3

ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి


Roopkala
ఆంధ్ర ప్రేక్షక మహాజనులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు.
జగపతి పిక్చర్స్
ఆస్తిపరులు
దర్శకత్వం: వి. మధుసూదనరావు ※ నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్. B.Sc.,
రచన: ఆత్రేయ/సంగీతం: కే.వి. మహాదేవన్/కెమెరా: సి. నాగేశ్వరరావు/కూర్పు: సంజీవి/కళ: జి.వి. సుబ్బారావు/నృత్యం: హీరాలాల్/స్టూడియో: శ్రీసారధి
VANIE PUBLICITIES

1967 విశాలాంధ్ర 1967

జనవరి

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	★	★	★	★

ఫిబ్రవరి

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	★	★	★	★

పండుగ సెలవులు

జనవరి	1 ఆదివారం	నూతన సంవత్సరాది
,,	13 శుక్రవారం	భోగి
,,	14 శనివారం	సంక్రాంతి
,,	15 ఆదివారం	కనుమ
,,		రంజాన్
,,	26 గురువారం	రిపబ్లిక్ దినోత్సవం
,,	30 సోమవారం	గాంధీ వర్ధంతి
ఫిబ్రవరి	16 గురువారం	రథసప్తమి
,,	20 సోమవారం	భీష్మ ఏకాదశి
మార్చి	9 గురువారం	మహాశివరాత్రి
,,	22 బుధవారం	బక్రీద్
,,	25 శనివారం	హోళీ
ఏప్రిల్	10 సోమవారం	తెలుగు సంవత్సరాది
,,	18 మంగళవారం	శ్రీరామనవమి
,,	21 శుక్రవారం	మొహరం
మే	1 సోమవారం	మే దినోత్సవం
,,	27 శనివారం	నెహ్రూ వర్ధంతి
జూన్	21 బుధవారం	మిలాద్ ఉన్ నబిది
ఆగస్టు	15 మంగళవారం	స్వాతంత్ర్యదినోత్సవం
,,	20 ఆదివారం	శ్రావణ పౌర్ణమి
,,	28 సోమవారం	కృష్ణ జయంతి
సెప్టెంబరు	7 గురువారం	వినాయకచవితి
,,	21 గురువారం	ఉండ్రాళ్ళతద్ది
అక్టోబరు	2 సోమవారం	గాంధీ జయంతి
,,	3 మంగళవారం	మహాలయ అమావాస్య
,,	12 గురువారం	మహర్నవమి
,,	,,	విజయదశమి
,,	21 శనివారం	అట్లతద్ది
,,	31 మంగళవారం	నరకచతుర్దశి
నవంబరు	1 బుధవారం	దీపావళి
,,	,,	ఆంధ్రప్రదేశ్ అవతరణ
,,	5 ఆదివారం	నాగ చతుర్థి
,,	14 మంగళవారం	నెహ్రూ జన్మదినం
,,	17 శుక్రవారం	కార్తీక పౌర్ణమి
డిసెంబరు	7 గురువారం	సుబ్రహ్మణ్యషష్ఠి
,,	12 మంగళవారం	వైకుంఠ ఏకాదశి
,,	15 శుక్రవారం	పొట్టి శ్రీరాములు వర్ధంతి
,,	25 సోమవారం	క్రిస్మస్

సెప్టెంబరు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	★	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

అక్టోబరు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	★	★	★	★

మార్చి

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	★

మే

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	★	★	★

జూలై

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
30	31	★	★	★	★	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

నవంబరు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	★	★

ఏప్రిల్

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
30	★	★	★	★	★	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

జూన్

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	★

ఆగస్టు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
★	★	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	★	★

డిసెంబరు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
31	★	★	★	★	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

కొండనాయకులచే ఎన్నికల బహిష్కరణ

ఖాశి, జయంతియా కాంగ్రెసు కమిటీలచే సైతం ఎన్నికల బహిష్కరణకు నిర్ణయం

కలకత్తా, డిసెంబరు 30

అస్సాం అసెంబ్లీకి, అస్సాంలోని కొండ జిల్లాలనుండి పార్లమెంటుకు జరిగే సార్వత్రిక ఎన్నికలను మొత్తంగా బహిష్కరించాలని నేడిక్కడ జరిగిన అఖిలపక్ష కొండ నాయకుల సమావేశం తీర్మానించింది. భారత ప్రభుత్వం గనుక ఎన్నికలను వాయిదా వేయక, ప్రత్యేక కొండ రాష్ట్రం ఏర్పాటును సంసిద్ధంగా వుండనిదయితే పై చర్య తీసుకోవాలని వారు తీర్మానించారు.

గారో, మిజో కొండ ప్రాంతాలనుండి జరిగే రెండు పార్లమెంటు సీట్ల ఎన్నికను సైతం బహిష్కరించాలని వారు తీర్మానించారు.

ప్రత్యేక కొండరాష్ట్రసమస్య ననుసరించి ఖాశి, జయంతియా కొండ ప్రాంతాల జిల్లా కాంగ్రెసు కమిటీలు సైతం అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించటానికి నిర్ణయించినవి.

అస్సాంలోని ఆరు స్వయంప్రతిపత్తి గలిగిన కొండజిల్లాల నుండి 15మంది ప్రతినిధులు అస్సాం అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఈ సంఖ్యను 16కు పెంచింది. ఈ ఆరు జిల్లాలలోని నాలుగు జిల్లాలకు ప్రత్యేకంగా ఒక కొండజాతుల రిజర్వుడు పార్లమెంటు నియోజకవర్గాన్ని కేటాయించారు. మిగిలిన గారో, మిజో కొండజిల్లాలలోని నియోజక వర్గాలను మైదాన్ జిల్లాలోని కచ్చార్, గోయల్ పర పార్లమెంటు నియోజకవర్గాలలో కలిపారు.

గత సార్వత్రిక ఎన్నికలలో కొండ జిల్లాలలోని 15 అసెంబ్లీ స్థానాలకు 11 స్థానాలనూ, రిజర్వుడు పార్లమెంటు స్థానాన్ని ఈ అఖిలపక్ష కొండనాయకుల సంస్థ గెలుచుకున్నది.

రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పాటు జరిగే స్వయం ప్రతిపత్తి జిల్లాల ఎన్నికలలో వీరు పాల్గొంటారు.

వైద్య విద్యార్థులకు ఉపకార వేతనాలు

కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో పాల్గొనే వారికి

న్యూఢిల్లీ, డిసెంబరు 30

కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో డాక్టర్ల కొరతను తగ్గించటానికి సహకరించే వైద్య విద్యార్థులకు ఉపకార వేతనాలను బహూకరించటాన్ని గురించి ఒక పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ పథకం వివిధ రాష్ట్రాలలోని అవసరాలను సాధ్యమైనంత వరకు పరిష్కరించటానికి, డాక్టర్లను ప్రోత్సహించటానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

కొంతమంది పురుష విద్యార్థులకు సైతం ఈ వేతనాన్ని ఇవ్వాలని భావిస్తున్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో వైద్య విద్యార్థినులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మన అవసరాలకు సరిపోవటానికి 225 లక్షల లూప్ విడిభాగాలకై ఒక జపాన్ సంస్థను ప్రభుత్వం కోరింది. ఫిబ్రవరి నెలలో వీటిసరఫరా జరగవచ్చునని అంచనా వేస్తున్నారు.

మద్రాసు ప్రభుత్వ వైద్యశాఖవారు ప్రస్తుతం రోజుకు 40 వేల గర్భనిరోధక నురుగుబిళ్ళలను తయారు చేస్తున్నారు. ప్రస్తుత ఉత్పత్తిని రెట్టింపు చేయటానికవసరమైన చర్యలను తీసుకుంటున్నారు.

ప్రథమ జెట్ విమానఇంజన్ విడుదల

హిందూస్థాన్ ఏయిరో నాటిక్స్ సంస్థలో నిర్మాణం

బెంగుళూరు, డిసెంబరు 30

బెంగుళూరులోని హిందూస్థాన్ ఏయిరోనాటిక్స్ సంస్థచే ప్రథమంగా తయారు చేయబడిన జెట్ ఇంజన్‌ను కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి మంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేటి సాయంత్రం యిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఇంజన్ పూర్తిగా భారతీయ సాంకేతిక నిపుణులచే తయారుచేయబడింది. దీనికి హెచ్. ఇ. ఎఫ్. 2500 అని పేరుపెట్టారు.

ఏయిరోనాటిక్స్ సంస్థ సాధించిన విజయానికి జనరల్ మేనేజర్ ఎ. యం. [illegible], [illegible], జనరల్ మేనేజర్ డాక్టర్ వి. యం. [illegible] ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు శ్రీ థామస్ అభినందనలు తెలియజేశారు.

ఢిల్లీలో విమానసర్వీసు రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 30

ఢిల్లీ పట్టణంపై నేటి ఉదయం పొగ [illegible] దట్టంగా అలుముకొని విమాన ప్రయాణాలకు అంతరాయం కలిగించిన కారణంగా [illegible] నుండి కొన్ని విమాన సర్వీసులను రద్దు చేశారు.

విజయవాడలో పాక్షిక హర్తాళ్

పూరీ శంకరాచార్యుల నిరశన దీక్షకు సానుభూతిగా

విజయవాడ, డిసెంబరు 31

గోవధను నిషేధించాలని నేటికి దాదాపు 40 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న పూరీ శంకరాచార్యులవారికి సానుభూతిని వ్యక్తంచేస్తూ నేడిక్కడ పాక్షిక హర్తాళ్ జరిగింది.

విజయవాడలోని గోసంరక్షణ సమితి యిచ్చిన పిలుపు ననుసరించి, జనసంఘ నాయకులు, కొన్ని వాణిజ్యసంస్థలు హర్తాళ్‌కు పిలుపిచ్చాయి. గత రెండు మూడు రోజులుగా నేటి హర్తాళ్‌ను జయప్రదం చేయాలని గోసంరక్షణ సమితి, జనసంఘ కార్యకర్తలు ప్రయత్నిస్తూ వచ్చారు.

కానిపట్టణంలో మొత్తంగా చూచినట్లయితే పాక్షిక హర్తాళ్‌మాత్రమే జరిగింది. హోటళ్లు, కిళ్లీదుకాణాలు, పుస్తకాల దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, యింకా అనేకచోట్ల వ్యాపార కార్యకలాపాలు సక్రమంగానేసాగుతున్నాయి.

హైదరాబాద్‌లో

గోవధను నిషేధించాలని కోరుతూనూ, పూరీ శంకరాచార్య నిరాహారదీక్షపట్ల సానుభూతిని వ్యక్తంచేస్తూనూ నేడు జంటనగరాలలో పాక్షికంగా హర్తాళ్ జరిగింది.

టోకు ధాన్యపుకొట్లు, షాపులు, వాణిజ్య సంస్థలు మూసివేశారు. కాని హోటళ్ళు యథావిధిగా పనిచేశాయి.

'మమ్మల్ని రక్షించండి' అని వ్రాసిన ప్లేకార్డులను గోవుల మెడలలో తగిలించి ఊరేగించారు.

పంజాబ్, హర్యానాలలో

పంజాబ్, హర్యానాలలోని పెక్కు పట్టణాలలో నేడు హర్తాళ్ జరిగింది.

చండీఘర్, అంబాలా తదితర పట్టణాలలో అధిక సంఖ్యాక దుకాణాలు మూసివేశారు.

భావనగర్‌లో కూడా హర్తాళ్ జరిగినట్లు మరో వార్త తెల్పుతున్నది.

బొంబాయిలో కూడ వ్యాపారమంతా స్తంభించిపోయింది.

ఘనపురంలో ఎన్నికల ప్రారంభ సభ

ఘనపురం, డిసెంబరు 31

వరంగల్‌జిల్లా ఘనపురం నియోజకవర్గ ఎన్నికల ప్రచార ప్రారంభసభ జనవరి 5న రాత్రి 8 గంటలకు ఉప్పుగల్ గ్రామంలో జరుగుతుంది. ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రారంభోత్సవం చేస్తారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణ రావు, శ్రీ పెండ్యాల రాఘవరావు ప్రభృతులు ఉపన్యసిస్తారు.

చలకుర్తి ఎన్నికల ప్రారంభోత్సవ సభ

మిర్యాలగూడెం, డిసెంబరు 31

నల్గొండజిల్లా మిర్యాలగూడెం తాలూకా చలకుర్తి నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం పెదదేవులపల్లి గ్రామంలో 2-1-67 వ తేదీన జరుగుతుంది. సమావేశానికి శ్రీయుతులు అబిట్ల లక్ష్మీనరసింహారెడ్డి, మోటూరు పరంధామయ్య, చింతలపూడి రాములు యాతం పాపిరెడ్డి, డి. సత్యనారాయణ (జిల్లా సమితి కార్యవర్గసభ్యులు) పాల్గొనగలరు. రాత్రికి బహిరంగసభ వుంటుంది.

దివి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

విజయవాడ, డిసెంబరు 31

జనవరి 3 వ తేదీ పగలు 12 గంటలకు దివి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం చల్లపల్లి పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. ఈ సమావేశానికి జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ దాసరి నాగభూషణరావు, కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ చంద్ర రామలింగయ్యలు హాజరవుతారు. సభ్యులంతా తప్పక హాజరు కావాలి.

జనవరిలో కేరళ ప్రైవేటు కళాశాలల అధ్యాపకుల సమ్మె

తిరువనంతపురం, డిసెంబరు 30

ప్రయివేటు కళాశాలలఅధ్యాపకులవేతనాల పునర్వ్యవస్థీకరణ ఫలితాన్ని ప్రొఫెసర్లకు అనువర్తింప చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చినందుకు అసమ్మతిగా జనవరి రెండవవారంలో కేరళలోని ప్రైవేటు కళాశాలల అధ్యాపకులు సమ్మె ప్రారంభిస్తారని యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. ఆర్. సుబ్రహ్మణ్యం ఈరోజు ప్రకటించారు.

రాష్ట్రంలోని 65 ప్రయివేటు కళాశాలల్లో 1700 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు.

చోడవరంలో ప్రభుత్వోద్యోగుల అపూర్వ ప్రదర్శన

చోడవరం, డిసెంబరు 30

తాత్కాలిక భృతి క్రింద వేతనంలో 25 శాతం పెంపుదల కోరుతూ నిన్న ఇక్కడ ఎన్. జి. వో. లు, నాల్గవ తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగులు అపూర్వమైన ప్రదర్శన జరిపారు. ఇంతటి పెద్ద ఊరేగింపు ఇక్కడ ఇంతకు ముందెన్నడూ జరగలేదని ప్రజలు చెప్పుకొంటున్నారు.

ఊరేగింపుఅనంతరంకస్తూరిబాయిపార్కులో బహిరంగసభ జరిగింది. ఈ సభకు స్థానిక ఎన్. జి. ఓ. సంఘాధ్యక్షులు శ్రీ ఎమ్. వి. జగన్నాధరావు అధ్యక్షత వహించారు. ఎన్. జి. ఓ. సంఘ కార్యదర్శి శ్రీ ఎమ్. సాంబశివరావు పట్నాయక్ ప్రభుత్వోద్యోగుల ఆందోళనోద్యమ లక్ష్యాలను వివరిస్తూ ప్రసంగించారు.

విశాఖపట్నం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. సింహాద్రి ప్రసంగిస్తూ, కొఠారి కమిషన్ నివేదికను అమలు జరపాలని డిమాండ్ చేశారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగుల జీవన పరిస్థితి దుర్భరంగా వున్నమాట నిజమేనని, వారి కోర్కెలు న్యాయమైనవని అన్నారు.

శ్రీ తెన్నేటి సూటిప్రశ్న

ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ ప్రభుత్వోద్యోగులకు జీతాలుపెంచడానికి ప్రభుత్వంవద్దడబ్బులేదని చెప్పడం అర్థరహితమని విమర్శించారు.

దేశంలో డబ్బంతా ఏమైంది? విదేశాల నుంచి అప్పుగా తెచ్చిన వందలాదికోట్లు ధనం ఏమైంది? అని ఆయన సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ప్రభుత్వ అవివేక ప్రవర్తన కారణంగా అన్నార్తులైన లక్షలాది ప్రభుత్వోద్యోగులు వీధులలోకి రావలసి వస్తున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధనకు తుదకంటా పోరాడాలని ఆయన ఉద్బోధించారు.

సంయుక్త స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ వి. పారపల్లి ప్రసంగించారు.

అనకాపల్లిలో 1500 మంది ఊరేగింపు

(విశాలాంధ్ర విలేకరి)

అనకాపల్లి, డిసెంబరు 30

అనకాపల్లిలో 1500 మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నిన్న బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. ఇందులో 100 మంది ఉపాధ్యాయినుల పాల్గొనడం విశేషం.

అనంతరం ఎన్. జి. ఓ. హోమ్‌లో శ్రీ కె. వి. గోపాలరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు పి. వి. చలపతిరావు, పి. వెంకటరావు, ఏ. [illegible], పి. ఎస్. ఎన్. మూర్తి, కె. నారాయణమూర్తి ప్రసంగించారు.

ప్రభుత్వోద్యోగుల కోర్కెలను అంగీకరించకపోతే జనవరి 5 న 'పని నిలుపుదల' ఉద్యమంలో ఉద్యోగులంతా పాల్గొనాలని కోరే తీర్మానాన్ని సభలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

తణుకులో 1000 మంది ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆదేశానుసారం తణుకు తాలూకా ఎన్. జి. వో. లు, 4 వ తరగతి పనివారు, ఉపాధ్యాయులు వెయ్యిమంది ఈ నెల 29 వ తేదీ సాయంత్రం తణుకు పురవీధులలో పతాకాలు, బ్యానర్లు, ప్లేకార్డులుధరించి నినాదాలిస్తూ ఊరేగింపు జరిపారు.

తదనంతరం తణుకు టౌను హాలులో ఎన్. జి. వో. సంఘ అధ్యక్షులు శ్రీ యం. సుబ్బారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సంఘ కన్వీనర్ శ్రీ ఎస్. వి. సోమేశ్వరరావు ప్రసంగిస్తూ, ఉపాధ్యాయుల, ఉద్యోగుల ప్రదర్శన ఉద్దేశ్యాలను వివరించి వేతనాల పెంపుదల కొరకు వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఉద్యోగుల పోరాటాలను విశదీకరించారు. న్యాయసమ్మతమైనకోర్కెల సాధనకై ఉద్యోగులంతా జనవరి 5 వ తేదీన జరిగే పని బహిష్కరణ ఉద్యమాన్ని నూటికి నూరుపాళ్ళు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు వంకా సత్యనారాయణ, ఎ. వి. యస్. శర్మ, క్యాటావులపల్లి సుబ్బారావు తదితరులు ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ ఈబహిరంగ సభలో ప్రసంగించారు.

సోవియట్ శాంతి విధానం విజయాలు

ప్రావ్దాలో 1966 సంవత్సరంసమీక్ష, అమెరికా, చైనా విధానాలపైనిశిత విమర్శ

మాస్కో, డిసెంబర్ 31

1966వ సంవత్సరంలో అమెరికాచైనాలు రెండూ తమ విధానాల్లో అనేక పరాజయాలు పొందాయి. సోవియట్ యూనియన్ అనుసరించుతున్న శాంతియుతసహజీవనవిధానంఫలితంగా యూరపుఖండంలో పరిస్థితులలో చాలా మార్పులు వచ్చాయి అని నేటితో ముగుస్తున్న 1966 సంవత్సరం అంతర్జాతీయ పరిణామాల్ని సమీక్షిస్తూ, విటాలీకోరినెవ్ అనే వ్యాఖ్యాత నిన్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దాలో ఒక వ్యాసం రాశారు.

వియత్నాం ప్రజల అంతరంగిక వ్యవహారంలో దుష్కృత్యాన్ని కొనసాగిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాద శక్తులు పూర్తిగా వేర్పాటు పొందుతున్నవి. శాంతికాముకశక్తులకు యిది ప్రముఖ విజయం.

చైనా నాయకత్వం, మావో గ్రూపు, అహంభావపూరితమైన ఉన్మత్త జాతీయవాద విధానాలను చేబట్టి వుండకపోతే, సోషలిస్టు శక్తులకు సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తులకు మరిన్నిఘనవిజయాలు లభించి వుండేవి. పెకింగ్ 'విభజన వామపక్షం'పై క్రియాశీలమైన పోరాటం జరపటం ద్వారా యితర ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలు ప్రయోజనకరమైన ఫలితాల్ని పొందుతున్నాయి. అని ఆ వ్యాఖ్యాత వివరించారు.

యుగోస్లావియా మాజీ ఉపాధ్యక్షుడు జిలాస్ విడుదల

బెల్గ్రేడ్, డిసెంబరు 30

యుగోస్లావియా మాజీ ఉపాధ్యక్షులు మిలాన్ జిలాస్‌ను రేపు జైలునుండి విడుదల చేస్తారని అభిజ్ఞ వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

ప్రభుత్వ రహస్యాలను వెల్లడించారనే కారణంతో ఆయనకు యుగోస్లావియా ప్రభుత్వం 8 సంవత్సరాల 8 మాసాల శిక్ష విధించింది. ఆయన తన శిక్షాకాలంలో సగానికిపైగా పూర్తి చేశారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాశ్మీరు జాతీయ మహాసభ 75 అసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్నది.

సుహార్తోకు సుకర్నో లొంగుబాటు

జకర్తా, డిసెంబరు 30

ప్రస్తుతం ఇండొనేషియాను పరిపాలిస్తున్న సుహార్తో సైనిక ముఠాకు ఇండొనేషియా అధ్యక్షులు సుకర్నో దాసోహం అన్నారు. గత అక్టోబరులో జరిగిన విఫల తిరుగుబాటుకు కమ్యూనిస్టు పార్టీ కారణం అంటూ ఆయన ప్రజలముందు వివరించడానికి అంగీకరించారని ఇండొనేషియా విదేశాంగ మంత్రి ఆడంమాలిక్ నేడిక్కడ ప్రకటించారు.

జనరల్ సుహార్తో నాయకత్వాన ప్రస్తుతం ఇండొనేషియాను పాలిస్తున్న ఐదుగురు అధ్యక్షవర్గ సభ్యులు, ఇండొనేషియా సైనిక బలగాల అధిపతులకు సుకర్నోకు మధ్య నేడు మూడు గంటలపాటు అధ్యక్ష భవనంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుహార్తో ముఠా సుకర్నోను [illegible]. ఈ సమావేశానంతరం ఆడమ్ మాలిక్ మాట్లాడుతూ నూతన సంవత్సరాది అనంతరం ప్రజల కోర్కెలు అంగీకరింప బడతాయని తాను ఆశిస్తున్నానన్నారు. "జనవరికి ఇది పెద్దవార్త" అని ఆయన అన్నారు.

గతవారంలోనే ఈసైనికముఠా రహస్యంగా సుకర్నోతో సమావేశం జరిపి ఆయనను లొంగదీయడానికి ప్రయత్నించడం ఇది [illegible]. సుహార్తో ముఠా అనుకూల విద్యార్థులు సుకర్నోనుపదవినుండితొలగించి విచారణ జరపాలని ఆందోళన ఉద్యమం ఒకవైపున తీవ్రస్థాయిలో కొనసాగిస్తుండగా ఈసమావేశాలు జరిగాయి.

తాను రాజీనామా యివ్వగలనని సైతం సుకర్నో చివరసమావేశంలో చెప్పారు. అయితే ఆయన ఒత్తిడికి చివరకు లొంగిపోకతప్పదని రాయిటర్ విలేకరి రాస్తున్నారు.

సుహార్తో ప్రకటన

ఇండొనేషియా మంత్రి మండలి అధ్యక్షవర్గ చైర్మన్ సుహార్తో నేడు ఒక ప్రకటన చేస్తూ సుకర్నోకు, మంత్రిమండలికి సాయుధ బలగాల అధిపతులకూ మధ్య "నవవగాహన" ఏర్పడిందని పేర్కొన్నట్లు జకర్తా రేడియో నేడు సింగపూర్‌కు ప్రసారం చేసింది.

ఈ నవవగాహన ప్రత్యేకించి దేశ ఆర్థిక రాజకీయ స్థిరత్వానికి మంత్రివర్గంచేసే కృషికి తోడ్పడ గలదని ఆయన అన్నారు.

మైసూరుకు చెందిన 1000 మంది ఇంజనీర్లు తమ రాజీనామాలను ఉపసంహరించుకొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని సంభాషించారు.

బలిమెల డామ్ కార్మికుల సమ్మె

19 రోజులుగా 1500 మందిచే

జయపూర్, డిసెంబరు 30

బలిమెల డామ్ టన్నెల్ కార్మికులు 1500 మంది గత 17 రోజులుగాసమ్మె సాగిస్తున్నారు.

సమ్మెప్రారంభమైన పిమ్మట 13 రోజులకు ప్రభుత్వం ఈ కార్మిక వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించింది. ఇది కార్మికులకు హానికరమైన నిర్ణయం.

స్థానిక అలవెన్సుకోసం కార్మికులు ఆందోళన చేస్తున్నారు. కార్మికుల కోర్కెలను అంగీకరించటానికి మానేజిమెంటు మొండిగా నిరాకరిస్తున్నది.

డిసెంబరు 26 నుంచి కార్మికులను బర్తరఫ్ చేస్తూ మానేజిమెంటు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ కార్మికులు రెచ్చిపోకుండా, శాంతియుతంగా సమ్మె సాగిస్తున్నారు.

కార్మికులను యిళ్ళనుంచి ఖాళీ చేయిస్తామని పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్ బెదిరిస్తున్నాడు.

కార్మికుల సమ్మెను బలపరుస్తూ రాయగడ పేపరుమిల్లు కార్మికసంఘం, బలిమెల ప్రాజెక్టు జయపూర్ విద్యుచ్ఛక్తి కార్మిక సంఘం, ఎరోనాటిక్ ఉద్యోగులసంఘం, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కార్మిక నాయకులు సందేశాలు పంపారు.

సమ్మె నిధికి కార్మికులు తమ వస్తువులలో విలువైనవాటిని విరాళంగా యిస్తున్నారు. చేతి గడియారాలు, చెవులపోగులు, ఇతర ఆభరణాలను వారు విరాళంగా యిస్తున్నారు.

జయపూర్‌లో కార్మికసంఘాలు ఈసమ్మెను బలపరుస్తూ పెద్ద బహిరంగసభ జరిపారు. సమ్మె చేస్తున్న కార్మికులకు ఒకరోజు భోజనం ఏర్పాటుచేయడానికి రు. 300 లు వసూలు చేస్తున్నారు. ఒకరోజు సానుభూతి సమ్మెకు కూడా సన్నాహాలు చేస్తున్నారు.

మార్కాపురం పలకల ఫ్యాక్టరీల్లో కార్మిక సమ్మె

హైదరాబాద్, డిసెంబరు 30

వేతనాలు పెంచాలని కోరుతూ కర్నూలుజిల్లా మార్కాపురంలోని 17 పలకల ఫ్యాక్టరీలలో పనిచేసే 15 వందల మందికి పైగా కార్మికులు నిన్నటినుండి సమ్మె ప్రారంభించారని నేడిక్కడికి వర్తమానం అందింది.

ఉత్తరప్రదేశ్ ఉద్యోగుల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

హికంగా అరెస్టు చేసినందుకు తన విచారాన్ని వ్యక్తంచేస్తూ యీ అరెస్టులు పరిస్థితి తీవ్రతరంచేసి, భరించరాని ఉద్రిక్తతను సృష్టించాయని పై అసోసియేషన్ ఒక తీర్మానం చేసింది.

హమారీ మాంగేం పూరీకరో

రాష్ట్ర సచివాలయం ముందు, శాసన మండలి యెదుట, రాష్ట్రోద్యోగులు, నిషేధాజ్ఞలు ధిక్కరించి, 40-50 మంది ఉద్యోగులు, దళాలవారీగా యేర్పడి "హమారీ మాంగేం పూరీకరో," "[illegible]" అంటూ నినాదాలిచ్చారు.

అరెస్టు చేసినవారిలో అనేక మందిని నగర శివార్లలోనూ, పట్టణానికి 20, 30 మైళ్ళ దూరంలోనూ విడిచిపెట్టి వచ్చారని, ప్రభుత్వోద్యోగుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇదియిలావుండగా, సచివాలయంలోనూ, యితర కార్యాలయాలలోనూ సమ్మె చేస్తున్న ఉద్యోగుల అటెండెన్సు రోజు రోజుకు పడిపోతున్నది.

సచివాలయంలోని యెక్కువ శాఖలలో, కొత్తగా నియమితులైనవారు, సూపరింటెండెంట్లు మాత్రం వున్నారు. సచివాలయానికి చెందిన నాలుగు, మూడవతరగతి ఉద్యోగులు రోజురోజూ యెక్కువమంది గైరుహాజరౌ తున్నారని, అధికార ప్రకటనలో తెలిపారు.

నల్లజెండాల ప్రదర్శన

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో, కరువు భత్యం యివ్వాలని నినాదాలిస్తూ నగర ముఖ్యవీధులగుండా రాష్ట్రోద్యోగులు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

సమాచారశాఖ గజిటెడ్ ఉద్యోగుల విజ్ఞప్తి

పరిపాలనా వ్యవస్థకు, ఉద్యోగులకుమధ్య స్నేహపూర్వక సంబంధాలు కలిగించవలసిన దృష్టితోనేగాక, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కూడా న్యాయమైనరాష్ట్రోద్యోగులకోర్కెలను అంగీకరించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఉత్తరప్రదేశ్ సమాచారశాఖ గజిటెడ్ ఉద్యోగులు నేడిక్కడ సమావేశమై విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదులచే కోర్టుల బహిష్కరణ

ప్రభుత్వోద్యోగుల సమ్మెను బలపరుస్తూ కోర్టులను నిన్నటినుంచి బహిష్కరించడానికి లక్నో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ నేడిక్కడ జరిగిన అత్యవసర సమావేశంలో నిర్ణయించారు.

కూకట్‌పల్లి ఆర్.టి.సి డిపో మేనేజరు వేధింపు చర్యలు

శ్రీ ఎ. శ్రీరాములు పత్రికా ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 31

ఆంధ్రప్రదేశ్ ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు ఒక పత్రికా ప్రకటన చేస్తూ కూకట్‌పల్లి డిపోలోని ఆర్. టి. సి. ఉద్యోగులపై డిపో మేనేజర్ వేధింపు చర్యలు మితిమీరి పోయాయని తెల్పారు. ఉద్యోగుల సాధక బాధకాల పట్ల ఏమాత్రం సానుభూతిని ప్రదర్శించక పోగా, కుంటిసాకులను, స్వల్పకారణాలనుచూపుతూ కండక్టర్లను ఉద్యోగాలనుండి తొలగించి వేస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు ఏమాత్రం సుముఖత ప్రదర్శించక పోవటంతో మార్గాంతరంలేక ఉద్యోగులు ఈ నెల 22 వ తేదీనుండి పని నిలుపుదల చేయవలసివచ్చింది. ఉద్యోగులపట్ల కక్షసాధించే ధోరణితో వ్యవహరించబోమన్న వాగ్దానాలు అమలులోకి రానేలేదు. పరిస్థితిని మరింత విషమింపజేసే చర్యలకు అధికారులు దిగారు.

ఉద్యోగుల సమస్యలను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించేందుకు, డిపోలో ప్రశాంత పరిస్థితులు నెలకొనేందుకు వీలుగా కార్పొరేషన్ అధికారులు తగుచర్యలు గైకొనాలని శ్రీరాములు తన పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆయన తన పత్రికా ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

"డిపో వ్యవస్థ అమలులోకి వచ్చిన దాదిగా డిపో మేనేజర్ల వేధింపు చర్యలు మితిమీరిపోయాయి. ఈ విషయమై తరచూ ఫిర్యాదులు వచ్చాయి. డిపో వ్యవస్థను రద్దు చేయాలని యూనియన్ డిమాండు చేసింది. ఈ సమస్యపై 66 సెప్టెంబరు మాసంలో రాష్ట్ర మంతటా ఆర్. టి. సి. కార్మికులు 'నిరసనవారాన్ని' జయప్రదంగా నిర్వహించారు."

ప్రణాళికాకర్తలకు చిత్తశుద్ధి వుంటే ఆంధ్రలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలి

బ్రహ్మానందరెడ్డి వ్యాసం

హైదరాబాద్, డిసెంబరు 31

అయిదవ ఉక్కు కర్మాగార నిర్మాణానికి అవసరమైన పెట్టుబడిని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రకు అందించకపోతే, జాతీయ ఆంధ్ర ప్రదేశ్ తలసరి ఆదాయాలమధ్యగల వ్యత్యాసం ఇంకా పెరుగగలదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

భారీ పరిశ్రమల వికేంద్రీకరణ ద్వారా ప్రాంతీయఅసమానతలనుతొలగించాలని మన ప్రణాళిక కర్తలు చేసే ప్రసంగాలు చిత్తశుద్ధితో చేసినవైతే రాష్ట్రానికి రావలసివున్న వాటా త్వరలో వచ్చితీరుతుంది' అని ఆయన వ్రాశారు.

'ఆంధ్రప్రదేశ్' జనవరి సంచికలో 'సమీక్ష- భవిష్యత్తు' అనే శీర్షికతో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక వ్యాసాన్ని వ్రాస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

గత విజయాలను సమీక్షిస్తూ, నూతన సంవత్సరంలో ఉత్తమ భవిష్యత్‌ను రూపొందించుకునేందుకు అపార అవకాశాలు కలవనేఆయన పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన వ్యాసంలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

ముఖ్యంగా ఎగుమతులను అభివృద్ధిపరచాలనే వుద్దేశ్యంతో ప్రభుత్వం ఆర్థికరంగంలో అత్యంత సాహసమైన రూపాయి విలువ తగ్గింపు చర్యను పూనుకున్నది. ఈ చర్యను గైకొనటంలోని ఉచితానుచితాల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. దేశ బృహత్ ప్రయోజనాలదృష్ట్యా ఈ సాహసమైనచర్యకు పూనుకొన్నారనటం వాస్తవం.

"ఆంధ్రప్రదేశ్ అంతరంగిక ఆర్థిక వ్యవస్థను సంపన్నం చేసేందుకు, ముఖ్యంగా విద్యుచ్ఛక్తి ఇరిగేషన్, రవాణా రంగాలలో అనేక చర్యలు గైకొన్నాము.

ఇటీవల కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రథమదశను ప్రారంభించటంతో విద్యుచ్ఛక్తి అభివృద్ధి క్రమంలో నూతన శకం ప్రారంభమైందని చెప్పవచ్చు. నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువ కాల్వలనుండి నీటిని విడుదల చేయటం ఎంతో సంతృప్తిని కలిగించే విషయం. 1966 లో నాగార్జున సాగర్ ప్రథమ దశను పూర్తిచేయటంచరిత్రలో మరపురాని ఘట్టమౌతుంది.

దక్షిణ రైల్వే మండలం విభజనతో నూతన రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయటం మనకెంతో ఉపయోగకారి అయింది. అని ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

వైద్య విద్యార్థుల ఉచిత వేతనాల పథకాన్ని సవరించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జనవరి 13 నుంచి రెండు రోజులపాటు కేరళలో ఎన్నికల ప్రచార నిమిత్తమై పర్యటిస్తారు

కృష్ణమీనన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నుండి వెలుపలికి తీసుకొని రావడానికిగానీ, కాంగ్రెస్‌లోకి ఎవరినైనా ప్రవేశపెట్టడానికి గానీ తగిన శక్తి గలిగినవాణ్ణి కానని నాకు బాగా తెలుసు" అని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌పార్టీలోనే వుండటంద్వారా మంచి చేయగలమని విశ్వసించేవారుఅధికసంఖ్యలో కాంగ్రెస్‌లో ఇంకా వున్నారని ఆయన అన్నారు. వారి చిత్తశుద్ధిని తాను శంకించడం లేదనీ, అయితే కాంగ్రెస్ నుండి వైదొలగరాదని కోరుకొనే వారికి మాత్రం "ఏదో ఒక అభిప్రాయానికి బందీగా నేను ఉండదలచుకోలేదు, ప్రజాభిప్రాయాన్ని ప్రచారం చేయడం మంచిదని నేను భావిస్తాను" అని చెప్పదలచుకొన్నాను, అని శ్రీ మీనన్ ప్రకటించినపుడు తిరిగి సభలో హర్ష ధ్వానాలు మిన్నుముట్టాయి.

స్థానిక వ్యక్తికి సీటివ్వాలని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ [illegible] ఉత్తర బొంబాయి నియోజకవర్గంనుండి తనను వెడలగొట్టాలని కోరినందునే తాను ఆ సీటు కోసం పట్టు పడుతున్నానన్నారు. ఇది కేవలం తన స్వార్థంకోసం మాత్రం కాదనీ, ఈ వైఖరిని అనుమతించిన యెడల దీనిలో ప్రమాదకరమైన అంశాలు గర్భితమై ఉన్నాయనీ ఆయన అన్నారు. భారతదేశంలో స్థానికవ్యక్తిఅంటూ ఎవ్వరూ లేరని, భారతీయుడైన వ్యక్తి దేశంలో ఎక్కడనుండైనా పోటీ చేయవచ్చునని ఆయన అన్నారు. దేశాన్ని ఇంకా అదనంగా విభజించాలన్న అభిప్రాయాలకు తాను ఆస్కారం కలిగించదలచలేదన్నారు.

గత రెండు మూడేండ్లలో కాంగ్రెసు ఆర్థిక విదేశాంగ విధానాలలో మార్పు వచ్చిందనీ, అందువల్ల వారికి విధానాల నిర్ణయాలు దేశంకోసంకాక దేశం వెలుపల జరిగే పరిస్థితి దాపురించిందనీ ఆయన అన్నారు.

అంతరంగిక విషయాలలో ఈ మార్పు కేంద్రంనుండి రాష్ట్రాలకు మారిందనీ, ప్రాంతీయ, రాష్ట్రీయ విధానాలకు త్రోవ తీసిందనే ఆయన అన్నారు. "మనరాజ్యాంగ ప్రకారం కేంద్రం రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. కానీ వివిధ సంఘటనలను బట్టి చూస్తే రాష్ట్రాలే కేంద్రాన్నిఏర్పాటుచేశాయా అనిపిస్తున్నది. ఇది ప్రమాదకరమైన మార్పు" అని ఆయనఅన్నారు.

దేశంలో ఆహార క్లిష్ట పరిస్థితిని గురించి శ్రీ మీనన్ ప్రస్తావించి రాష్ట్రాలు తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా విధానాలను నిర్దేశిస్తున్నాయని అన్నారు, దేశంలోని ఏ భాగమైన కరువుతో అలమటిస్తూవుండే ఇతర ప్రాంతంలోని నిల్వలలో భాగం పెట్టడం లేదన్నారు, ఒక ప్రాంతం కరువుతో అలమటిస్తూవుండే మరొక ప్రాంతం తన నిల్వలను అట్టి పెట్టుకొనే స్థితికి ప్రస్తుతం దేశం చేరుకున్నదన్నారు. అలాంటప్పుడు మనం ఒకే జాతేనా" అని ఆయన ప్రశ్నించారు,

కావలి పార్లమెంటు స్థానానికి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా దివి. కొండయ్య

విజయవాడ, డిసెంబరు 31

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు ఇటీవల విజయవాడలో సమావేశమై, తమపార్టీ అభ్యర్థుల ఎన్నిక విషయంలో ఈక్రింది నిర్ణయాలను చేసింది.

కావలి పార్లమెంటు స్థానానికి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అనారోగ్య కారణాల వలన పోటీచేయలేనని తెల్పినందున ఆ స్థానానికి శాసనమండలి సభ్యులు శ్రీ దివి కొండయ్య చౌదరి పోటీచేయాలని సమావేశం నిర్ణయించినట్లు ప్రకటించారు.

గుంటూరు జిల్లాలోని చిలకలూరి పేట శాసన సభా నియోజక వర్గంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా శ్రీ కందిమళ్ళ బుచ్చయ్య పోటీ చేస్తారు.

శ్రీ వి. వెంకటరమణారావు తణుకు శాసన సభా నియోజక వర్గానికి పోటీ చేస్తారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో నర్సాపూర్ పార్లమెంటు స్థానానికి, అలాగే నర్సాపూర్, పాలకొల్లు, ఉండి, ఉంగుటూరు, గోపాలపురం శాసన సభా నియోజక వర్గాలలో కూడా స్వతంత్ర పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది, దెందులూరు, కొవ్వూరు నియోజక వర్గాలకు ఈ వరకే పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

కాశ్మీరు నేషనల్ కాన్ఫరెన్సు జమ్మూ-కాశ్మీరులోని అన్ని శాసనసభా స్థానాలకు పోటీ చెయ్యడానికి నిర్ణయించింది.

శ్రీ కొల్లి ప్రభృతుల విడుదల

విజయవాడ, డిసెంబరు 31

విశాఖ ఉక్కు ఉద్యమం సందర్భంగా అరెస్టయిన కృష్ణా జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావుకు ఆ సందర్భంగానే అరెస్టయిన శ్రీయుతులు జి. రాధాకృష్ణమూర్తి, వై. మల్లికార్జునరావులకు నేటి ఉదయం 12 గంటలకు సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేటు బెయిలు మంజూరు చేశారు.

వీరిపైన [illegible] తదితర నేరాలను ఆరోపిస్తూ ఒక కేసు, [illegible] ధ్వంసం చేశారని ఆరోపిస్తూ మరొక కేసును పోలీసులు బనాయించారు.

మొదటి కేసుకు సంబంధించి దాదాపు 10 రోజుల క్రితమే బెయిలు మంజూరుచేసిన విషయం పాఠకులకు విదితమే.

వీరు దాదాపు 2 నెలలకు పైనుంచీ విజయవాడ సబ్‌జైలులో వున్నారు. వీరంతా నేటిసాయంత్రం విడుదలయ్యారు.

(వి. వి.)

భారతీయ శాస్త్రజ్ఞుల సదస్సు

హైదరాబాద్‌లో జనవరి 3 నుండి

హైదరాబాద్, డిసెంబరు 31

భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల 54 వ వార్షికసదస్సు 1967 జనవరి 3 సాయంత్రం గం॥ 4-45 నిమిషాలకు ఇక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లాండ్ స్కేప్ గార్డెన్స్‌లో ప్రారంభమౌతుంది.

సదస్సును ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభిస్తారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయాలలోని రసాయన శాస్త్ర ఆచార్యులు శ్రీ టి. ఆర్. శేషాద్రి అధ్యక్షోపన్యాసం చేస్తారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ డి యస్. రెడ్డి స్వాగతోపన్యాసం చేస్తారు.

శాస్త్రజ్ఞుల సమావేశాలు సైన్సు అండ్ ఆర్ట్సు కళాశాలలో జనవరి 4 నుండి 9వ తేదీ వరకు జరుగుతాయి.

ఈ సదస్సు సందర్భంగా గోష్ఠులు నిర్వహింపబడతాయి. ప్రఖ్యాతి వహించిన శాస్త్రవేత్తల పరిశోధనా పత్రాలుకూడా సదస్సులో వినిపిస్తా..

ఈ సదస్సుకు దేశంలోని పలు ప్రాంతాలనుండి దాదాపు 2 వేలమంది ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు.

సదస్సుకు సోవియట్, అమెరికా, బ్రిటన్ హంగరీ, జపాన్, జర్మనీ, ఆఫ్ఘనిస్థాన్, సింహళం తదితర దేశాల నుండికూడా శాస్త్రవేత్తలు హాజరవుతున్నారు.

ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 30

తాలూకా స్థాయిలోనూ అంతకంటె క్రింది స్థాయిలోనూ కొన్ని కార్యాలయాల్లో జరిగే ఉత్తరప్రత్యుత్తరాల్లో విధాయకంగా తెలుగు భాషను మాత్రమే వాడాలని ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఒకఅధికార ప్రకటన విడుదల చేసింది. ఈ ఉత్తరువు కొత్త సంవత్సరం జనవరి 27 వ తేదీనుండి అమలులోకి వస్తుంది.

1967 పంచాయతీరాజ్ డైరీ
కొద్ది ప్రతులు మాత్రమే కలవు
ఖరీదు రు. 3-00
వి. పి. పి. ద్వారా రు. 4-25
రు. 18/- లు పంపినవారికి 6 డైరీలు పోస్టేజి లేకుండా పంపబడును.
25 ప్రతులకు పైన 15% కమిషన్ యివ్వబడును. 100 ప్రతులకు పైన 20% కమిషన్ యివ్వబడును.
బ్యాంకుడ్రాఫ్టులుకాని, యం.వోలుకాని వచ్చినవారి ఆర్డర్లు మాత్రము అంగీకరింపబడును.
వివరములకు :
ఆఫీసు సెక్రటరీ
ఎ.పి.స్టేట్ ఛాంబర్ ఆఫ్ పంచాయతీరాజ్
3-6-160, హైదరగుడ, హైదరాబాద్-1

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా కొలవెన్ను గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెల్పిన వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది 16-1-67 తేదీ సాయంత్రము గం. 2-30 వరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 3 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. నిర్ణీత ధరావతు చెల్లించిన రశీదు జత పరచిన టెండర్లు మాత్రమే స్వీకరింపబడును. ఇతర వివరాలు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

నెం.	పని పేరు	ధరావతు
1.	ఫ్యూకాన్ 40 వాట్సు బల్బులు - 312	రూ. 25/-
2.	నెట్‌వాయిల్ కాస్టు సప్లయి చేయుట (ప్రమిదోసహా)	రూ. 20/-
3.	R. C. C. పైపులు, రింగులు మరియు తాగాసిలు సప్లయి చేయుట ([illegible])	
	ఎస్టిమేటు మొత్తం: రు. 2600/-	రూ. 130/-

(సం) వి. నాగనాంచారిరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
కొలవెన్ను పంచాయతీ.

ఆంధ్ర ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు

ఇంతవరకు మా రిటైల్ మరియు హోల్ సేల్
మా స్వంత తయారీ సేల్సుకు ప్రోత్సాహమిచ్చినట్లుగానే
1967లో కూడా మరింత ప్రోత్సాహం లభించగలదని ఆశిస్తున్నాం

పాపులర్ షూ మార్టు

(H. O.) హనుమాన్‌పేట :: విజయవాడ-3

ఇవే మా నూతన సంవత్సర శుభాకాంక్షలు

త్వరలో
నవయువ్వన ప్రేమపద్మానికి
కనుగొనని కామప్రపంచాన్ని
కనుపింపచేసింది
ఏమిటి? ప్రేమ!
వెండితెరపై ఎన్నడు
కని విని ఎరుగని
ప్రేమసంభాషణలతో
హృదయరంజకమైన
ప్రేమగాథ
ఫిల్మ్‌యుగ్ వారి
Aayedin bahaar ke
EASTMAN COLOR
ఆయే దిన్ బహార్ కే
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం రఘునాథ్ ఝులాని • సంగీతం. లక్ష్మీకాంత్-ప్యారేలాల్

విజయవాడ - శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్ లో
గుంటూరు - కృష్ణా పిక్చర్ ప్యాలెస్ లో

★ ★

విజయవంతముగా నడుస్తూంది

శ్రీ లీలా మహల్ - విజయవాడ

న్యూయార్కు గూఢచారి

(రోజూ 3 ఆటలు)

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22.00	...	రు 25 50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

ఎలక్షన్ పబ్లిసిటీ

1967 జనరల్ ఎలక్షన్స్‌కు మీకు కావలసిన
కలర్ వాల్‌పోస్టర్లు, తోరణములకుపయోగించు
పార్టీ గుర్తుగల కాగితం జండాలు, బేడ్జీలకు

సుధాకర్ లితో ప్రింటర్సు,

గాంధీనగరం : విజయవాడ - 3.

Telegrams : "SUDHA PRINT" Phones : 45 7 - 4698.

NAVIN

త్వరలో
దేవమూవిటోన్ వారి
అఫ్సానా
ఈస్ట్మన్ కలర్
పద్మశ్రీ అశోక్‌కుమార్... పద్మిని
ప్రదీప్‌కుమార్... హెలన్.
నిర్మాత దిలీప్ ముఖర్జీ * దర్శకుడు బ్రిజ్
సంగీతం· చిత్రగుప్త
శ్రీవెంకటరమణా రిలీజ్
SERAO

గంగాధర
సంక్రాంతి కానుక!
ఆంధ్ర ప్రేక్షక మహాశయులకు
మా నూతన సంవత్సర శుభాకాంక్షలు
గౌరి ప్రొడక్షన్స్ వారి
గోపాలుడు భూపాలుడు
నిర్వహణ K.భావనారాయణ దర్శకత్వం G.విశ్వనాథం
మాటలు: పాలగుమ్మి పద్మరాజు సంగీతం: కోదండపాణి
పాటలు: C.నారాయణ రెడ్డి, ఆరుద్ర కెమెరా. వేణు నృత్యం· చోప్రా
పూర్ణా రిలీజ్
NAVRANG


1967వ సంవత్సరానికి
మీకు మా శుభాకాంక్షలు
విశ్వశాంతి వారి
కంచుకోట
దర్శకత్వం
C.S.రావు, B.A. (Litt)
నిర్మాత
U.విశ్వేశ్వరరావు, B.Sc
సంగీతం
K.V.మహాదేవన్
డిస్ట్రిబ్యూటర్స్:—
ఆంధ్ర: జోతీపిక్చర్స్: నైజాం: వాణీ ఫిలిమ్స్: సీడెడ్: జయలక్ష్మిపిక్చర్స్...
B.R.P.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకుడు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.